## 4 పథకాలకు రూ.45 వేల కోట్లకు పైగా ఖర్చు

రైతు భరోసా,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా,ఇందిరమ్మ ఇండ్ల, నూతన రేషన్ కార్డుల జారీ కార్యక్రమాల అమలుపై సమీక్ష చేసిన డిప్యూటీ సి.ఎం., మంత్రులు



వివరాలు మెయిన్ పేజీలో



ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం

# వార్త

మంగళవారం 14, జనవరి 2025 16 పేజీలు




## రూ.1.81లక్షల కోట్లు ఖర్చుచేసి
# చుక్క నీరు ఇవ్వలేదు



ఖమ్మం బ్యూరో, ప్రభాతవార్త: బీఆర్ఎస్ గత పాలకులు పదేండ్లలో భారీ ప్రాజెక్టుల పేరుతో రాష్ట్రంలో 1.81లక్షల కోట్లు అప్పు తెచ్చి ఖర్చు చేసి నామమాత్రపు ఆయకట్టును కూడా సాగులోకి తీసుకురాలేకపోయారని అవినీతి అక్రమాలు అసమర్దతతోటే ఆ పాలన కథ కంటికి చేరిందని రాష్ట్ర నీటిపారుదల పౌరసరఫరాల శాఖ మంత్రి ఎన్.ఉత్తమ్‌కుమార్ రెడ్డి విమర్శించారు. కాళేశ్వరం పేరుతో లక్ష కోట్లు పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు పేరుతో 27వేల కోట్లు, సీతారామ ప్రాజెక్టు పేరుతో 8వేల కోట్లు ఖర్చు చేసినప్పటికి ఆశించిన ఫలితాలు చూపించలేకపోయారని ఆయన తీవ్ర స్థాయిలో దుయ్యపట్టారు. ఖమ్మం జిల్లా మంచుకొండలో జరిగిన బహిరంగ

2వ పేజీలో...



- గత పాలకులు చేయలేని పనులను కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే చేసింది : ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క
- అవినీతి అసమర్థతతో ప్రాజెక్టుల పేరుతో దోచుకున్నారు
- ఖమ్మం జిల్లా నాయకత్వం రాష్ట్రాన్ని శాసిస్తోంది
- నీటి పారుదలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

## ఖమ్మం ఏఎంసి చైర్మన్‌గా ఎలగర్ల హనుమంతరావు

వైస్ చైర్మన్‌గా తల్లాడ రమేష్

తుమ్మల విధేయుడికే దక్కిన మార్కెట్ చైర్మన్ గిరి

ఖమ్మం ప్రభాతవార్త ప్రత్యేక ప్రతినిధి

ఖమ్మం వ్యవసాయ మార్కెట్ పాలకవర్గాన్ని ఖరారు చేస్తూ



ఎలగర్ల హనుమంతరావు

2వ పేజీలో...



తల్లాడ రమేష్

## హడలెత్తిస్తున్న చైనా మాంజా

- వరుస సంఘటనలతో ఆందోళన చెందుతున్న జిల్లా ప్రజలు
- చైనా మాంజా నిషేదం లేనట్లేనా..



9వ పేజీలో...

# సంబురాల.. సంక్రాంతి

- ఇంటి ముంగిళ్లలో డూడూ బసవన్నల కోలహలం
- వాకిళ్లలో రంగవల్లులు, గొబ్బెమ్మలు

తెలుగు లోగిళ్ళలో సంక్రాంతి శోభ ఉట్టి పడుతుంది. ప్రతి ఇళ్లాల్లో ఇంటిముందు రంగురంగుల ముగ్గులతో వాకిలిని అలంకరించి ఇంటికి కొత్తకళను తీసుకొచ్చారు. ప్రతి ఏటా జనవరి రెండో వారంలో వచ్చే సంక్రాంతి పండుగను మంగళవారం జిల్లా ప్రజలు ఘనంగా జరుపుకోనున్నారు.



16 లో..

ఖమ్మంకల్చరల్, జనవరి 13 ప్రభాతవార్త:




## రూ.1.81లక్షల కోట్లు ఖర్చుచేసి చుక్క నీరు ఇవ్వలేకపోయారు

**(మొదటి పేజీ తరువాయి..)**

సభలో ఆయన మాట్లాడుతూ తక్కువ ఖర్చుతో ఎక్కువ ఆయకట్టుకి అవినీతి లేకుండా ప్రాజెక్టులు కట్టి రైతులకు సాగునీరందంచిడమే లక్ష్యంగా పనిచేస్తున్నామన్నారు. సోమవారం సాయంత్రం ఖమ్మం సమీపంలోని రఘునాథపాలెం మండలంలోని మంచుకొండ వద్ద 66.33కోట్ల అంచనా వ్యయంతో నిర్మించనున్న ఎత్తిపోతల పథకానికి ఆయన శంకుస్థాపన చేశారు. నేడు ఖమ్మం జిల్లాలోని నాయకులు కీలక శాఖలైన మంత్రి పదవులు పొంది సమర్థవంతంగా పనిచేస్తూ ఈ రాష్ట్రాన్ని నడిపిస్తున్నారని ఇది ఈ ఖమ్మం జిల్లా ప్రజలు అదృష్టంగా ఆయన పేర్కొన్నారు. ఉమ్మడి జిల్లా అంటే కాంగ్రెస్ జిల్లా అని ఇక్కడ ప్రజల ముందు అబద్దాలు చెప్పి కాలం వెల్లందీసుకుందామంటే ప్రజలు క్షమించబోరని అందుకే ఈ జిల్లాలో బీఆర్ఎస్‌కు ఒక్క స్థానం కూడా గెలవలేకపోయిందని ఆయన ఎద్దేవా చేశారు. గత పాలకులు చేయలేని పనులను ఒక్క ఏడాదిలోనే ఇందిరమ్మ రాజ్యంలో పలు సంక్షేమ పథకాలు అమలు చేసి జనవరి 26 నుంచి రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయభరోసా, ఇందిరమ్మ ఇండ్లు, నూతన రేషన్‌కార్డులు జారీ వంటి మరో నాలుగు కార్యక్రమాలు అమలుచేయబోతున్నామని చెప్పారు.

ఈ సభలో పాల్గొన్న ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మాట్లాడుతూ గత పాలకులు చేయలేని పనులను కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 10లక్షల ఆరోగ్యశ్రీ, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500లకే గ్యాస్ సిలిండర్ సరఫరా, 21కోట్లతో రైతులకు రుణమాఫీలను అమలు చేసి చూపించామన్నారు.

ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా ఇంచార్జి మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రతి జిల్లాలో ప్రతి ఎకరానికి సాగునీరు అందించే లక్ష్యంతో ఇందిరమ్మ రాజ్యం సాగుతోందని పేర్కొన్నారు. గత ఖరీఫ్ సీజన్‌లో ఎన్నడూ లేని విధంగా 66.6లక్షల ఎకరాల్లో రాష్ట్రంలో 153లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం పండిందని సన్నవడ్లకు 500బోనస్ ఇచ్చిన ఘనత తమ ప్రభుత్వానిదేన్నారు.

ఈ సభలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ మంచుకొండ వద్ద 54కోట్లతో నిర్మించనున్న ఎత్తిపోతల పథకం ద్వారా 27 చెరువులను నింపడంతో పాటు వాటి క్రింద సాగయ్యే 2400 ఎకరాల భూములకు నీరందుతాయన్నారు. రాష్ట్రంలోని ప్రాజెక్టులను పూర్తి చేసి కాలువల ద్వారా రైతులను నీరందంచి అధిక స్థాయిలో దిగుబడి వస్తుందని తెలిపారు. రాబోయే ఖరీఫ్ సీజన్ కల్లా సీతారామ ప్రాజెక్టు క్రింద టన్నెల్ పనులు పూర్తి చేసి జిల్లాలోని 10 నియోజకవర్గాలను సస్యశ్యామలం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర రెవిన్యూ,హౌసింగ్ పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ బీఆర్ఎస్ పాలనలో రాష్ట్ర ఆర్థిక పరిస్థితి విచ్ఛిన్నమైందని గత కాలంగా ఆర్థిక పరిస్థితి బాగాలేనప్పటికి సరిచేసుకుంటునే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలో ప్రజల అభీష్టం మేరకు పాలన సాగిస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాంరెడ్డి, మహబూబాబాద్ ఎంపీ బలరాం నాయక్, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు,వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్, భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు, సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి, అశ్వారావుపేట ఎమ్మెల్యే ఆదినారాయణ,పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, ఇల్లందు ఎమ్మెల్యే కొరం కనకయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మం ఏఎంసి ఛైర్మన్‌గా ఎలగర్ల హనుమంతరావు

**(మొదటి పేజీ తరువాయి..)**

సోమవారం సాయంత్రం ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. మార్కెట్ కమిటీ నూతన ఛైర్మన్‌గా వి వెంకటాయపాలెంకి చెందిన వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అనుచరుడు మాజీ ఎంపీటీసీ ఎలగట్ల హనుమంతరావును నియమిస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి. ఖమ్మం వ్యవసాయ మార్కెట్ కమిటీ బీసీకి రిజర్వు కాగా బీసీ సామాజిక వర్గానికి చెందిన యాదవ నాయకుడికి ఛైర్మన్ పదవి దక్కింది. హనుమంతరావు రాజకీయంగా ప్రస్తుత వ్యవసాయ సహకార శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఏ పార్టీలో ఉంటే ఆ పార్టీలోనే ఉంటూ ఆయనకు అనుచరుడుగా ఉన్నారు. మొదట ఆయన తెలుగుదేశం పార్టీలో ఉండగా ఆయన సతీమణి ఎంపీటీసీగా గెలిచి ఎంపీపీ పదవిని చేపట్టారు. ఆ తరువాత తుమ్మల నాగేశ్వరరావు టిఆర్ఎస్‌లో చేరి మంత్రి పదవి చేపట్టిన సందర్భంలో హనుమంతరావు కూడా టిఆర్ఎస్‌లో జాయిన్ అయ్యారు. గత స్థానిక సంస్థల ఎన్నికల్లో హనుమంతరావు ఎంపీటీసీగా స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసి విజయం సాధించారు. ఆ తర్వాత తుమ్మల తో పాటే కాంగ్రెస్ పార్టీలో ఆయన జాయిన్ అయ్యారు. డిగ్రీ వరకు చదువుకున్న హనుమంతరావు నిబద్ధత కలిగిన నాయకుడిగా





పని చేస్తూ వస్తున్నారు. హనుమంతరావుకు మార్కెట్ కమిటీ ఛైర్మన్ పదవి వరించడం పై హర్షం వ్యక్తం అవుతోంది. ఖమ్మం వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గం లేకుండా ఏడాది కాలం పాటు కేవలం అధికారులతోటే నడుస్తోంది కాగా సోమవారం నూతన పాలకవర్గాన్ని నియమిస్తూ ఉత్తర్వులు వెలుపడ్డాయి. మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్‌గా తల్లాడ రమేష్ నియమితులయ్యారు. ఆయన చాంబర్ ఆఫ్ కామర్స్ లో కోశాధికారిగా పని చేస్తున్నారు. మరిపెడ బంగ్లా ప్రాంతం నుంచి ఖమ్మం వచ్చిన రమేష్ కూడా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అనుచరుడిగా ఆయన ఏ పార్టీలో ఉంటే ఆ పార్టీలోనే ఉంటూ ఆయన అభిమానిగానే పని చేస్తూ వస్తున్నారు. కాగా తుమ్మల విధేయులు ఇద్దరికీ సంక్రాంతి కానుకగా ఖమ్మం వ్యవసాయ మార్కెట్ కమిటీ పదవులు వరించాయి. కాగా మార్కెట్ కమిటీ సభ్యులుగా బానోతు రమేష్, రెంటాల ప్రసాద్, వడ్లమూడి శైలజ, వెనిగళ్ళ బాబురావు, షేక్ లతీఫ్, తమ్మినేని నాగేశ్వరరావు, అంగడాల నరసింహారావు, చెరుకూరి సీతారాములు, ఆంగోతు చిట్టిబాబు, బానోతు భీమా నాయక్, మెుర్రి మేకల నాగేశ్వరరావు, బూజడ్ల సత్యనారాయణ, వి వెంకటాయపాలెం పిఏసిఎస్ అధ్యక్షులు, డిస్టిక్ మార్కెటింగ్ ఆఫీసర్ ఖమ్మం, డిస్టిక్ అగ్రికల్చరల్ ఆఫీసర్ ఖమ్మం, ఖమ్మం మున్సిపల్ ఛైర్ పర్సన్ లు నియమితులయ్యారు.

## మేమెంతో మాకంత రాజకీయ రిజర్వేషన్ ఇవ్వాల్సిందే

**బీసీ రిజర్వేషన్ పై రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసిన బీసీ నేత ధనుంజయ నాయుడు**

**అనంతగిరి జనవరి 13 ప్రభాత వార్త:** ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన జన గణన ప్రకారం మేం ఎంతో మాకంత రాజకీయ రిజర్వేషన్ ఇవ్వాల్సిందేనని బీసీ హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనంజయ నాయుడు రాష్ట్ర ముఖ్యమంత్రి కి విజ్ఞప్తి చేశారు. సోమవారం మండల కేంద్రంలో బీసీ నాయకులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత కొంతకాలంగా బీసీ నాయకులుగా చెప్పుకుంటున్న వారు బీసీలకు 42/50 శాతం రిజర్వేషన్ ఇవ్వాలని హైదరాబాదులో కూర్చుని తరచూ పత్రిక ప్రకటనలు గుప్పిస్తున్నారని,కానీ ఎవరి దయాదాక్షిన్యాలు బీసీలకు అవసరం లేదని రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన జన గణనలో ఏ కులం వారికి ఎంత శాతం జనాభా ఉందో అంతే శాతం రిజర్వేషన్ కల్పించాలని,తద్వారా బీసీలకు వారి జనాభా నిష్పత్తి ప్రకారం రాజకీయ రిజర్వేషన్ కోసం చట్టం చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

# 19న ఎస్సీ వర్గీకరణపై మేధావుల సంఘీభావ సదస్సు

ఖమ్మం జనవరి 13, ప్రభాతవార్త

ఎస్సీ వర్గీకరణను తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఈనెల 19న సిపిఎం కార్యాలయంలోని మంచికంటి భవనంలో మేధావుల సంఘీభావ సదస్సు నిర్వహిస్తున్నట్లు జాషువా సాహిత్య వేదిక ,స్పర్శ సామాజిక అధ్యయన వేదిక, బిసి సంఘాల, తెలంగాణ పీపుల్స్ జేఏసీ , తెలంగాణ విద్యావంతుల వేదిక సంయుక్త వేదికల నేతలు పగిడిపల్లి వెంకటేశ్వర్లు, స్పర్శ భాస్కర్, మేకల సుగుణ రావు , దేవి రెడ్డి విజయ్, దురుసోజు రమేష్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎస్సీ వర్గీకరణ మాదిగలకు అవసరమని దశాబ్దాలుగా వెనకబాటుకు గురవుతున్న మాదిగలు ఎస్సీ వర్గీకరణతో కొంత వెసులుబాటు జరిగే అవకాశం ఉందని, అందులో భాగంగా న్యాయమైన ఎస్సీ వర్గీకరణ చేపట్టాలని డిమాండ్ చేస్తూ ఈనెల 19న ఉదయం 10 గంటలకు జరిగే మేధావుల సంఘీభావ సదస్సును విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## కన్నుల పండుగగా గోదా రంగనాథుల కల్యాణ మహోత్సవం

*కోదాడ, జనవరి 13, ప్రభాతవార్త:*

మండల పరిధిలోని తొగర్రాయి గ్రామంలో ప్రాచీన రుక్మిణి సత్యభామ గోదాదేవి సమేత శ్రీ సంతాన వేణుగోపాల స్వామి వారి దేవాలయంలో భోగి పర్వదినం సందర్భంగా గోదారంగనాథుల కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా, కన్నుల పండుగగా నిర్వహించారు. దేవాలయ అర్చకులు ముడుంబ విష్ణువర్ధనాచార్యులు ఆధ్వర్యంలో వేద పండితులు లక్ష్మణా చార్యులు వేద మంత్రాలతో కళ్యాణ క్రతువు శాస్త్రోక్తంగా నిర్వహించారు. స్వామివారిని శ్రీ రంగనాథుడిగా, అమ్మవారిని గోదాదేవిగా కళ్యాణ మూర్తు లుగా అలంకరించి శేష వాహనంపై వేంచింపజేసి ముందుగా విశ్వక్సేన పూజ, పుణ్యాహవాచనం, రక్షాబంధన, మహా సంకల్ప, కన్యాదానం, జీలకర్ర బెల్లం, మాంగల్య ధారణ తలంబ్రాలు సమర్పణ వంటి వైదిక క్రతువులను కనుల పండుగగా నిర్వహించారు. దేవాలయ ఛైర్మన్ అమరా నాయిని వెంకటేశ్వరరావు సంధ్య దంపతులు, మాల్యాద్రి వెంకటనర్సమ్మ, ఉపేందర్ రజిత దంపతులు స్వామివారికి పట్టు వస్త్రాలు ముత్యాల తలంబ్రా లు సమర్పించారు. గుండపనేని వేణుగోపాలరావు దంపతులు స్వామివారికి రెండు లక్షల విలువైన వెండి ఆభరణాలు, గంధం సైదులు సత్యావతి దంపతులు మంగళసూత్ర గొలుసులు సమర్పించారు. కార్యక్రమంలో దేవాలయ ధర్మకర్తలు యాదా శ్రీనివాసరావు, నందుల లక్ష్మీనరసింహ శాస్త్రి, గుండపనేని నరసింహారావు, వేణుగోపాలరావు, సింగరయ్య, ఉపేందర్, సమత ఏడుకొండలు, మాల్యాద్రి, వీరబాబు, వెంకన్న మరియు హరిహర భజన మండలి మహిళా భక్తులు పాల్గొన్నారు. మహిళలు ఆలపించిన అన్నమాచార్య కీర్తనలు, గోదా మంగళహారతులు భక్తులను ఆకట్టుకున్నాయి.

## నారాయణగూడెంలో ముగ్గుల పోటీలు

*మునగాల జనవరి 13 ప్రభాతవార్త*

మండల పరిధిలోని నారాయణగూడెంలో టిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీల కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా కోదాడ మాజీ ఎంపీపీ చింత రాధారెడ్డి హాజరయ్యారు. అనంతరం మాట్లాడుతూ గెలుపు ఓటమిలను మహిళలు సమానంగా స్వీకరించా లన్నారు. తెలంగాణ సాంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీకైనా సంక్రాంతి పండుగలో ముగ్గుల పోటీలు నిర్వహించుకోవడం అభినందనీయం అన్నారు. ఈ ముగ్గుల పోటీల్లో మహిళలు రంగవల్లులు ప్రదర్శించిన తీరు కన్నుల పండుగ గా ఉందన్నారు. అత్యధిక సంఖ్యలో మహిళా హాజరు కావడం హర్షించదగ్గ విషయం అన్నారు.ఈ కార్యక్రమంలో బీసీ యువజన సంఘం నియోజకవర్గ అధ్యక్షుడు గడ్డం లక్ష్మీనారాయణ యాదవ్, ది మునగాల పబ్లిక్ స్కూల్ ఛైర్మన్ గడ్డం లింగయ్య బిఆర్ఎస్ నాయకులు మాజీ సర్పంచ్, గోపిరెడ్డి జమ్మిరెడ్డి, మాజీ ఎంపీటీసీ సోమిరెడ్డి వీరారెడ్డి , నాగిరెడ్డి, అంజిరెడ్డి, చెన్నారెడ్డి, లచ్చిరెడ్డి, రాంబాబు గౌడ్, వెంకన్న, సైదిరెడ్డి, కోటిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బోగి మంటలు, బోగి ముగ్గులు




వైరా, జనవరి13,(ప్రభాతవార్త):
వైరాలో లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో లయన్ నంబూరు రామారావు ఇంటి వద్దద 12, 13 వార్డుల నందు మహిళలు యువత పెద్దలు బోగి పండుగ పురస్కరించుకొని బోగి మంటలను వేశారు. ప్రతి ఇంటి ముందు మహిళలు బోగి ముగ్గులు వేశారు. ఈ బోగి పండుగ నాడు తెల్లవారుజామున మూడు గంటల నుంచి 5గంటల మధ్యన ఇళ్ళ ముందు బోగి మంటలు వేశారు. బోగి మంటల కోసం ముందు రోజు నుంచి అన్ని సిద్ధం చేశారు. బోగి రోజు ప్రొద్దున్నే స్థానమాచరించి కొత్త బట్టలు ధరించి ఎంతో నిష్టగా బోగి మంటలు వేశారు. పిడకల మీద ఆవు నెయ్యి కర్పూరంతో వెలిగించారు. బోగి మంటలు చుట్టూ చేరి ఆడి పాడారు. బోగి మంటల నుంచి వచ్చే సెగతో చలిని కాల్చుకున్నారు. బోగి మంటల వలన



చలి దగ్గరమే కాకుండా ఆరోగ్యంగా ఎన్నో లాభాలు ఉన్నాయని అర్చకులు ప్రసాద్‌శర్మ తెలిపారు. బోగి మంటల విశిష్టతను తెలియజేశారు. బోగి మంటలతో ఆరోగ్య ప్రయోజనాలు కూడా ఉన్నాయని బోగి మంటలు కేవలం చలి నుంచి కాపాడడం మాత్రమే కాకఉండా ఆరోగ్య ప్రయోజనం కూడా ఉన్నాయని తెలిపారు. సంక్రాంతి పండక్కి సరిగ్గా నెల రోజు ముందు ధనుర్మాసం ప్రారంభమవుతుందని ఆ సమయంలో ఇంటి ముందు పెట్టిన గొబ్బెమ్మలు పిడకలుగా చేస్తారని వాటిని ఒగి మంటలు వేస్తారని, వీటిని కాల్చడం వలన గాలి శుద్ధి అవుతుందని తెలిపారు. సూక్ష్మ క్రిములు నశిస్తాయని, ఈ పొగను పీల్చడం వలన శ్వాసకోశ సంబంధించిన అనేక రోగాల నుంచి ఉపశమనం కలుగుతుందని తెలిపారు. పిడకలతో పాటు రావి మామిడి ఔషధ చెట్లు ఆవు నెయ్యి ఆవు పిడకలు మంటలు వేయడం వలన శక్తివంతమైన గాలి విడుదల అవుతుందని ఇది ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుందని తెలిపారు. ఈ బోగి మంటలు కార్యక్రమంలో లయన్ నంబు రామారావు, శ్రీదేవి దంపతులు, మున్సిపాల్ చైర్మనన్ సూతకాని



జైపాల్,వైస్ చైర్మన్ ముళ్ళపాటి సీతారాములు, లయన్స్‌క్లబ్ అధ్యక్షులు చింతలపూడి వెంకటేశ్వరరావు, సెక్రటరీ అబ్బూరి రమేష్, జోన్ చైర్మన్ పెనుగొండ ఉపేందర్‌రావు, మాదినేని దుర్గాప్రసాదరావు, రంగా సత్యనారాయణ, పుప్పాల అనంతరామయ్య, రాయపూడి వెంకటేష్, చింతోజు నాగేశ్వరరావు, లగడపాటి బోస్, రాయల కృష్ణారావు, సాంబశివరావు, మాడపాటి వెంకటి, మట్టా శ్రీహర్ష, మట్టా రాగసృజన, ఏదునూతల బుచ్చిరామారావు, మాదినేని లక్ష్మణరావు, నాగమణి దంపతులు తదితరులు పాల్గొన్నారు.

## మోటార్ సైకిల్ దొంగ అరెస్ట్

గరిడేపల్లి జనవరి 13 (ప్రభాతవార్త
మండల పరిధిలోని కీతవారిగూడెం గ్రామంలో మోటార్ సైకిల్ దొంగతనాలకు పాల్పడుతున్న వ్యక్తిని పోలీసులు పట్టుకున్నారు. కీతవారిగూడెం గ్రామంలో మోటార్ సైకిల్ పై వెళ్తున్న వ్యక్తి అనుమానస్పదంగా ఉండటంతో పోలీసులు పట్టుకొని విచారించగా సదరు వ్యక్తి మోటార్ సైకిల్ దొంగతనాలకు పాల్పడుతున్నట్లుగా గుర్తించారు. కీతవారి గూడెం గ్రామానికి చెందిన దండుగుల జాన్ అనే వ్యక్తి కీతవారిగూడెంలోని మీసేవ వద్ద ఒక మోటార్ సైకిల్, కోదాడ పట్టణంలో మరొక మోటార్ సైకిల్ ను దొంగలించినట్లు పోలీసుల విచారణలో బయటపడ్డట్టు తెలిపారు. ఈనెల ఏడవ తేదీన కీ తావారిగూడెంలోని మీసేవ వద్ద ఉన్న హీరో హోండా ను అదే రోజు కోదాడ పట్టణంలో మరొక మోటార్ సైకిల్ ను జాన్ దొంగిలించినట్లు పోలీస్ విచారణలో వెల్లడైందని గరిడేపల్లి ఎస్సై చలికంటి నరేష్ తెలిపారు.

## ఎమ్మెల్యే కోరం కనకయ్యను సత్కరించిన రాజేష్

కామేపల్లి, జనవరి 13 (ప్రభాతవార్త):



ఎమ్మెల్యే కోరం కనకయ్యను కామేపల్లి మండలం జోగ్గూడెం గ్రామానికి చెందిన యువజన కాంగ్రెస్ నేత జర్పల రాజేష్ మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి సత్కరించారు. పూల బొకే అందించి ఎమ్మెల్యేకు భోగి, సంక్రాంతి, కనుమ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కనకయ్య దృష్టికి పలు ప్రజా సమస్యలను తీసుకువెళ్లారు. వాటిని పరిష్కరించాలని కోరారు. దీంతో ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించినట్లు రాజేష్ తెలిపారు.

## తిరుపతమ్మ దీక్షస్వాములకు అన్నదానం



కామేపల్లి, జనవరి 13 (ప్రభాతవార్త):
కామేపల్లి మండలం తాళ్ళగూడెం గ్రామానికి చెందిన కోళ్ళ రమేష్, ఉమా దంపతుల ఆధ్వర్యంలో భోగి, సంక్రాంతి పండుగ సందర్భంగా గ్రామంలో తిరుపతమ్మ దీక్షా స్వాములకు మహా అన్నదానాన్ని సోమవారం నిర్వహించారు. తిరుపతమ్మ, గోపయ్య స్వాములకు ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తిభావాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో తిరుపతమ్మ దీక్షా స్వాములు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## కామేపల్లిలో వైభవంగా భోగి వేడుకలు



కామేపల్లి, జనవరి 13 (ప్రభాతవార్త):
కామేపల్లి మండలంలో ప్రజలు భోగి వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. సంక్రాంతి పర్వదినంకు ముందు రోజు భోగివేడుకలను సాంప్రదాయ బద్ధంగా, భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. భోగభాగ్యాలు తేవాలని ఆకాంక్షిస్తూ భోగి పండుగను కోలాహలంగా, కన్నుల పండుగగా నిర్వహించారు. వేడుకలను పురస్కరించుకొని ఇంద్రునికి పూజలు నిర్వహించారు. ప్రతి ఇంటి ముంగిట ముగ్గులు వేసి మహిళలు సందడి చేశారు. పిల్లలకు అభ్యంగన స్నానాలు చేయించారు. వాకిళ్లలో వేసిన అందమైన ముగ్గుల మధ్య



గౌరవమ్మలను పెట్టి పసుపు కుంకుమ అద్ది పూలతో పూజలు నిర్వహించారు. నంతోషాల సంక్రాంతి పండుగకు మహిళలు స్వాగతం పలికారు. గోదా కళ్యాణం నిర్వహించారు. సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతీకగా భోగి పండుగను నిర్వహించారు. భోగి మంటలను వేశారు. మండల పరిధిలోని తాళ్లగూడెం, ముచ్చర్ల, పెద్దలచ్చతండా, గరిడేపల్లి, ఊట్కూరు, పండితాపురం తదితర గ్రామాల్లో వైభవంగా భోగి వేడుకలు నిర్వహించడం జరిగింది.

## నేరాలు-దారుణాలు

## రోడ్డు ప్రమాదంలో తమ్ముడు మృతి, అన్నకు తీవ్ర గాయాలు.

మధిర జనవరి 13 (ప్రభాతవార్త



ద్విచక్ర వాహనంపై వెళ్తున్న అన్నదమ్ములను మట్టిలోడుతో వెళ్తున్న లారీ ఢీకొనడంతో ఒకరు అక్కడికక్కడే మృతి చెందగా మరొకరు తీవ్రంగా గాయపడి ఆసుపత్రి పాలైన సంఘటన సోమవారం మండల పరిధిలోని బయ్యారం గ్రామ సమీపంలో జరిగింది. మధిర ఎస్సీ కాలనీకి చెందిన కొమ్ము దుర్గాప్రసాద్(15), అజయ్(17 )ఇద్దరు అన్నదమ్ములు. వీరిరువురు మధిర నుండి బైక్ పై వస్తుండగా బయ్యారం సమీపంలో వీరిని మట్టి లోడుతో వెళ్తున్న టిప్పర్ లారీ ఢీకొట్టింది. తమ్ముడైన దుర్గాప్రసాద్ అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోగా, అన్న అజయ్ కుతీవ్రగాయాలయ్యాయి. ఇతన్ని స్థానికుల సహాయంతో వెంటనే ఆస్పత్రికితరలించారు.. సమాచారం తెలుసుకున్న పోట్టన ఎస్సై ఎన్.సంధ్య సంఘటన స్థలానికి చేరుకొని విచారణ చేపట్టారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు. సంక్రాంతి పండగ పర్వదిన రోజున ఇరువురు యువకులు ప్రమాదంలో ఒక ఒకరు మృతి చెంది మరొకరు తీవ్ర గాయాలతో ఆసుపత్రి పాలవడం తో మధిర ఎస్సీ కాలనీలో విషాదం చోటుచేసుకుంది.

## రైలు ప్రమాదంలో గుర్తు తెలియని వ్యక్తి మృతి

బోనకల్, (ప్రభాతవార్త:



రైలు ప్రమాదంలో గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందిన సంఘటన బోనకల్ రైల్వే స్టేషన్ సమీపంలోనే బిటిసి కాల్వ వద్ద 509/ 16 కిలోమీటర్ దిగు లైనుపై సోమవారం చోటుచేసుకుంది. ఖమ్మం జీఆర్పి ఎస్ఐ భాస్కర్ రావు తెలిపిన వివరాల ప్రకారం.. వ్యక్తుని వయసు 40 సంవత్సరాలు ఉంటుందని తెలిపారు. గుర్తు తెలియని రైలు నుంచి ప్రమాదవశాత్తు కింద పడటం వలన తలకు బలమైన గాయాలు కావడంతో మరణించినట్లు ఆయన తెలిపారు. మృతుని వద్ద ఎలాంటి గుర్తింపు కార్డులు, ఆధారాలు లభించలేదన్నారు. మృతదేహాన్ని గుర్తించేందుకు ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రి మార్చరీ నందు భద్రపరిచినట్లు తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు జి ఆర్ పి ఎస్ ఐ భాస్కర్ రావు తెలిపారు. మృతదేహం సమాచారం కోసం 8712658589 ఫోన్ నెంబర్ ను సంప్రదించాలని ఆయన కోరారు.

## ఘనంగా భోగిపండ్లు వేడుక



కామేపల్లి, జనవరి 13 (ప్రభాతవార్త):
సంక్రాంతి పండుగకు ముందు రోజు భోగి నాడు చిన్న పిల్లలకు 5,6 రకాల పండ్లను చిన్న చిన్న బుట్టలతో పోయడం వలన పిల్లలు సంపూర్ణ ఆరోగ్యంతో ఉంటారని, ఆకస్మికంగా ప్రమాదాలు సంభవించవని విశ్వాసం. ఈ నేపథ్యంలో సోమవారం కామేపల్లి మండలం పండితాపురం గ్రామంలో డీసీసీబీ డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్, అన్నపూర్ణ దంపతులు తమ మనవళ్ళు, మనవరాళ్ళకు బోగిపళ్ళు పోసి ఆశీర్వదించారు.

# శివమెత్తిన మల్లన్న క్షేత్రం పోటెత్తిన భక్తజనం

**జోరందుకున్న ఐలోని జాతర**

**పసుపుమయమైన ఆలయ ప్రాంగణం**

**స్వామివారిని దర్శించుకున్న ప్రముఖులు**

**ఘనంగా భోగి ఉత్సవాలు**

**నేడు మకర సంక్రాంతితో**

**వేలాదిగా తరలిరానున్న భక్తులు**

ఐనవోలు,ప్రభాతవార్త

వందల ఏళ్ల చరిత్ర కలిగి జానపదల జాతరగా పేరుగాంచిన ఐలోని శ్రీ మల్లికార్జున స్వామి జాతర జోరం దుకుంది. భోగి పర్వదినాన్ని పుర స్కరించుకొని సోమవారం ప్రత్యేక పూజలు భక్తిశ్రద్ధలతో జరుపుకోగా రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుంచి వేలాదిగా భక్తులు తరలిరావడంతో ఆలయ ప్రాంగణమంతా భక్తజనం తో కిక్కిరిసింది. ఐలోని మల్లన్న దం డాలో మామ్మేలు మా స్వామి స ల్లంగా చూడు కోరిన కోర్కెలు తీర్చే కోడలు కడతాం గండాలు తీరితే గండ దీపం పెడతాం పంటలు ప డితే పట్నాలు వేస్తాం పిల్లజెల్లా సల్లంగుంటే సేవలు తీస్తామంటూ భక్తకోటి ప్రణమిల్లుతున్నది. ఆలయ పరిసరాలలో శివనామస్మరణతో శివసత్తుల పూనకం భక్తి పారవశ్యం తో భక్తి భావాన్ని



చాటారు. స్వామి వారి దర్శనానికి క్యూలైన్లో భక్తులు బారులు తీరారు. ఆలయ పరిసరా ల్లో ఒగ్గు పూజారులు పెద్ద పట్నం వేసి మల్లన్న కళ్యాణం జరిపి మల్ల న్న కథ చెప్పారు. స్వామి వారి రథా న్ని ఆలయం చుట్టూ లాగుటకు భ క్తులు పోటీపడ్డారు. శివసత్తుల పూ నకాలు.. డోలువాయిద్యాలు.. డమరుక నాదాలతో ఆలయ ప్రాంగణ మంతా మార్మోగింది. శివసత్తుల వి న్యాసాలు నృత్యాలు అలరించా యి. మొక్కులు చెల్లించుకొనుటకు భక్తులు, ఒగ్గు పూజల డమరుకల హోరు, టెంకాయ బంధనాలు, బోనా లు చేసి ఎల్లమ్మ తల్లికి, మల్లికార్జున స్వామి వారికి భక్తిశ్రద్ధలతో నైవేద్యం సమర్పించారు. ఒగ్గు పూజారులు వ ట్నాలు వేసి మల్లన్న స్తుతించారు. బోనాలపై దీపాలు వెలిగించి భక్తి పరవశంతో శివతాండవం చేస్తూ ఆలయం చుట్టూ ప్రదక్షిణ చేశారు. ఆలయ ప్రాంగణం తో పాటు పరిస రాల్లో వ్యవసాయ భూముల్లో భక్తు లు విడిది చేశారు. భక్తులకు ఎక్కడ ఇబ్బంది కలగకుండా పోలీసులు భారీ బందోబస్తు కల్పించారు. భక్తు లకు ఇబ్బందులు తలెత్తకుండా ఆ లయ అధికారులు ఏర్పాట్లు చేశా రు. స్వామివారిని దర్శించుకున్న ప్రముఖులు...

స్వామివారిని వర్ధన్నపేట ఎమ్మెల్యే కె ఆర్ నాగరాజు, భూపాలపల్లి ఎ మ్మెల్యే గండ్ర సత్యనారాయణ, మ ల్కాజిగిరి ఎమ్మెల్యే శేఖర్ రెడ్డి, వ రంగల్ మేయర్ గుండు సుధారాణి, టెస్కాబ్ చైర్మన్ మార్నేని రవీందర్ రావు, కాంగ్రెస్ జిల్లా నాయకులు ఎర్రబెల్లి వరద రాజేశ్వర్ రావు, కాం గ్రెస్ వరంగల్ జిల్లా అధ్యక్షురాలు ఎ ర్రబెల్లి స్వర్ణ దంపతులు దర్శించు కోగా ఆలయ ఈవో అద్దంకి నాగేశ్వ ర్ రావు, అర్చకులు ఆలయ సంప్ర దాయం ప్రకారం స్వాగతం పలికి పూజలు చేయించారు. స్వామివారి ని దర్శించుకున్నాక శేష వస్త్రాల తో సత్కరించి తీర్థప్రసాదాలు అంద జేశారు. ఉత్సవ కమిటీ సభ్యులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు. స్వామివారికి ప్రత్యేక పూజలు.. మల్లికార్జున స్వామి ఆలయంలో భోగి ఉత్సవ పూజలను అర్చకులు ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు అర్చకులు పాతర్లపాటి రవీందర్, శ్రీ నివాస్, మధుకర్ శర్మ, నరేష్ శర్మ ఆ ధ్వర్యంలో విగ్నేశ్వర పూజ, పుణ్య హవాచనం, మహాన్యాస పూర్వక, ఏకాదశ రుద్రాభిషేకం, మహా నివే దన నీరాజన మంత్ర పుష్పం నిర్వ హించారు, స్వామివారికి దేవర్లకు పట్టు వస్త్రాలు ధరింపజేసి ఆభర ణాలతో అలంకరించారు. కాగా నేడు మకర సంక్రాంతి పర్వదినం సంద ర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజ లు నిర్వహించనున్నారు. రాత్రి స్వా మివారి రథోత్సవం జరుగుతుందని ఆలయ ఈవో అద్దంకి నాగేశ్వర్ రా వు, ఉత్సవ కమిటీ సభ్యులు తెలి పారు. అంతేకాకుండా ప్రభ బండ్ల ప్రదక్షణ ఉంటుందని తెలిపారు. సంక్రాంతి పర్వదినంతో వేలా దిగా భక్తులు తరలిరానున్నారు.

## తాడ్వాయి రోడ్డుకు ఇప్పట్లో మోక్షం కలిగేనా?

**ఇసుక లారీలతో పాడైనరోడ్డు**

**డోజర్ తొ చదును చేయించిన కాంట్రాక్టర్**

**మండల ప్రజల్లో కలిగిన ఆశలు**

తాడ్వాయి,ప్రభాతవార్త(13జనవరి)



మండలకేంద్రమైన తాడ్వాయి లోని బీటీ రోడ్డుకు ఇప్పట్లో మోక్షంకలిగేనా? అనేసందేహాలు ప్రజల్లో వ్యక్తంఅవుతున్నాయి. రూ7.50 కోట్లతోబీటిరోడ్ పనులను కాంట్రాక్టర్ చేపట్టాడు. కొద్దో గొప్పో పనులు ఏడాదికాలం పాటుఆలస్యం అయ్యాయి. ఇసుకలారీలు ఓవర్ లోడుతో వెల్లడం మూలంగా తాడ్వాయి లోని బస్టాండ్, వద్దపర్లాంగు, హరితాహోటల్ వద్ద మరోక పర్లాంగు, ఆశ్రమస్కూల్ ఎదురుగా నుంచి మసీదుదాకా రోడ్డంతా బండ్లగాడి వలెనె పాడైపోయింది. ప్రయణికులు ఇబ్బందులు పడేది ప్రమాదాలు అయ్యేది. బైకులు అదుపుతప్పి కిందపడేది. ఈక్రమంలో రోడ్డును బాగు చేద్దామని, కాంట్రాక్టర్ నిశ్చయించాడు. డోజర్ తొ గాడీలుపడినరోడ్డును చదునుచేయించాడు. నాలుగు, అయిదురోజుల్లో బీటీరోడ్డును మరమ్మత్తు పనులు చేయిపిస్తానని అన్నట్లు గ్రామస్తులు తెలిపారు. ఎట్లకేలకు తాడ్వాయి రోడ్డు బాగు కానుందా? అనిప్రయాణికులు గ్రామస్తులు సంతోషంవ్యక్తం చేస్తున్నారు.

## అపజయాలే విజయాలకు మూలం

**ప్రభుత్వ విప్ రాంచంద్రునాయక్**

కేసముద్రం, జనవరి 13, ప్రభాతవార్త

అపజయాలే విజయాలకు మూలమని, విద్యార్థులు గొప్ప వ్యక్తుల జీవితాలను ఆదర్శంగా తీసుకొని ఉన్నత శిఖరాల వైపు అడుగులు వేయాలని ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రాంచంద్రునాయక్ అన్నారు. కేసముద్రంలో మూడు రోజులుగా వేం ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వేం చెన్నకృష్ణారెడ్డి, వేం పురుషోత్తంరెడ్డిల స్మారక మాడ్రన్ కబడ్డీ క్రీడోత్సవాల ముగింపు సందర్భంగా సోమవారం రాత్రి నిర్వహించిన బహుమతుల ప్రధానోత్సవ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా క్రీడోత్సవాల విజేతలకు మరో అతిథి జిల్లా ఎస్పీ రాంనాథ్‌కేకన్‌తో కలిసి ఆయన బహుమతులు అందజేసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి విషయాన్ని పాజిటివ్ దృక్పథంతో చూడాలని, క్రీడల వల్ల సమానత్వం, మానసిక ధృఢత్వం పెరుగుతాయన్నారు. తమ ప్రస్థానంలో పలు ప్రతికూల పరిస్థితులు ఎదుర్కొని ఎన్నో విజయాలను సాధించిన క్రీడాకారుల జీవితాలను ఆదర్శంగా తీసుకొని క్రీడల్లో రాణించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం క్రీడాకారులకు సముచిత స్థానం కల్పిస్తున్నదని, క్రీడల పరంగా విజయాలు సాధించడమే లక్ష్యంగా గచ్చిబౌలిలో ప్రభుత్వం క్రీడా యూనివర్సిటీని ఏర్పాటు చేసిందన్నారు. కాగా రాష్ట్రస్థాయి మాడ్రన్ కబడ్డీ పోటీల్లో 24 జిల్లాల నుండి క్రీడాకారులు పాల్గొనగా అండర్-17 విభాగంలో సూర్యాపేటజిల్లా మొదటిస్థానం, నల్గొండ జిల్లా ద్వితీయస్థానం జగిత్యాల మూడో స్థానం, జనగాం నాల్గవ స్థానం సాధించాయని నిర్వాహకులు తెలిపారు. బాలుర విభాగంలో హైదరాబాద్ మొదటి స్థానం, నల్గొండ రెండవస్థానం, మహబూబాబాద్ మూడవ స్థానం, మెదక్ నాల్గవ స్థానం దక్కించుకున్నాయన్నారు. సీనియర్ మహిళల విభాగంలో హైదరాబాద్ దోమలగూడ జీసీపీఈ ప్రథమ, జనగాం రెండవ, మహబూబాబాద్ మూడవ స్థానం, పురుషుల విభాగంలో నల్గొండ మొదటి స్థానం, జీసిపిఈ రెండవస్థానం, మహబూబాబాద్ మూడవ స్థానం, నిజామాబాద్ నాల్గవ స్థానం సాధించాయని తెలిపారు. మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి, డీఎస్‌పి తిరుపతిరావు, కాంగ్రెస్‌పార్టీ మండల అధ్యక్షుడు అల్లం నాగేశ్వర్‌రావు, డిసిసి ఉపాధ్యక్షుడు అంబటి మహేందర్‌రెడ్డి, దస్రునాయక్, మార్కెట్ వైస్‌చైర్మన్ పెద్దబోయిన ఐలయ్యలతో పాటు రావుల మురళి, బండారు వెంకన్న, దయాకర్, మార్కెట్ డైరెక్టర్లు ఓలం రమేష్, చిదురాల వసంతరావు, అయూబ్‌ఖాన్, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో ఘనంగా భోగి పండుగ వేడుకలు

**- ఉత్సాహంగా పతంగులు ఎగురవేయడంలో యువత**

జనగామ టౌన్, జనవరి 13 ప్రభాతవార్త :

జనగామ జిల్లా వ్యాప్తంగా భోగిపండుగ వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా జిల్లాకేంద్రంతోపాటు అన్నిమండలాలు, గ్రామాల్లో యువత చిన్నాపెద్దా అందరూ వేకువజామున భోగి మంటలు వేసి సాయంత్రం బోగిపండ్లు పోయించుకోవడంతో పిల్లలు, మహిళలు, యువతులు ఇంటిముందు కల్లాపిచల్లి రకరకాల ముగ్గులు వేసి వాటిల్లోరంగులను అద్దడం, పిండివంటలు చేస్తూ ఉత్సాహంగా వేడుకలను జరుపుకున్నారు. ఈసందర్భంగా భోగి పండుగ ప్రత్యేకంగా సోమవారంతోపాటు ఆర్ధనక్షత్రం, పౌర్ణమి, భోగిపండుగ అన్నికూడా కలిసి రావడంతో శివ ముక్కోటిగానే కాకుండా అత్యంత శుభకరమైన నక్షత్రంతో కూడుకుని ఉన్న రోజున శివుడికి ప్రత్యేకంగా పూజలు అభిషేకాలతో వేడుకలను నిర్వహించారు. జనగామ పట్టణంలోని శ్రీరామలింగేశ్వర ఆలయంలో రామలింగేశ్వరస్వామికి ప్రత్యేకంగా భక్తులు ఉదయం నుంచే అభిషేకాలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు. అదేవిధంగా పాలకుర్తిలోని శ్రీసోమేశ్వర ఆలయం, బచ్చన్నపేట మండలంలోని కొడ్వటూరు సిద్దేశ్వరాలయంతోపాటు ఇతర దేవాలయాల్లో భోగి సందర్భంగా వచ్చిన సోమవారం ప్రత్యేక రోజుగా, శుభదినంగా పాటిస్తూ శివుడికి అభిషేకాలు, అర్చనలతో మొక్కులు తీర్చుకున్నారు.

**- భోగి పండుగ విశిష్టత..:**



సంక్రాంతి పండుగ అంటే సంబరాల పండుగ. మన తెలుగువారి పెద్దపండుగ సంక్రాంతి. మూడురోజులు ఎంతో కోలాహలంగా జరిగే ఈపండుగలో మొదటి రోజున వచ్చేది "భోగి" పండుగ. భోగి అంటే "తొలినాడు" అనే అర్థంఉంది. భోగిరోజున ఇంటిముందర మంటవేస్తే ఇంటిలో ఉండేదారిద్ర్య దేవతను తరిమినట్లేనని మన నమ్మకం. ఈ భోగిపండుగనాడు సంబరమంతా పిల్లలదే. తెల్లవారుజామున భోగిమంటలు వేయటం, సాయంత్రం భోగిపండ్లు పోయించుకోవడంతో పిల్లలు హుషారుగా ఉంటారు. "భగ" అనే పదం నుంచి భోగి అన్నమాట పుట్టిందని చెబుతారు." భగ "అంటే 'మంటలు' లేదా 'వేడి'ని పుట్టించడం అనిఅర్థం. ఈ భోగిరోజు సాయంత్రం పిల్లలకు పోసే భోగిపళ్ళు పోస్తూ చిన్న పిల్లలను సాక్షాత్తు శ్రీమన్నారాయణుడినిగా భావిస్తారు. రేగిపళ్ళను సంస్కృతంలో బదరీఫలం అంటారు. భోగిపళ్ళలో చేమంతి, బంతిపూరేకులు అక్షింతలు చిల్లరనాణేలు కలిపి పిల్లల తలపై పోస్తారు. 'భగ్' అనే సంస్కృత పదంనుండి భోగి అనేపదం వచ్చింది. భోగం అంటే సుఖం పూర్వం ఈరోజున శ్రీరంగనాథస్వామిలో గోదాదేవి లీనమై భోగాన్ని పొందిందని దీనికి సంకేతంగా భోగిపండగ ఆచరణలోకి వచ్చిందని పురాణ గాథ. అయితే చాలామంది భావించే విధంగా భోగిమంటలు వెచ్చదనం కోసం మాత్రమే కాదు ఆరోగ్యం కోసం కూడా. ధనుర్మాసంనెలంతా ఇంటిముందు ఆవుపేడతో పెట్టిన గొబ్బెమ్మలను పిడకలుగా చేస్తారు. వాటినే ఈభోగి మంటలలో వాడుతారు. దేశి ఆవుపేడ పిడకలని కాల్చడం వలన గాలిశుద్ధి అవుతుంది. సూక్ష్మక్రిములు నశిస్తాయి. భోగిమంటలు పెద్దవిగా రావడానికి అందులో రావి, మామిడి, మేడి మొదలైన ఔషధచెట్ల బెరళ్లు వేస్తారు. అవి కాలడానికి ఆవు నెయ్యిని జోడిస్తారు. ఈ ఔషధ మూలికలు ఆవునెయ్యి ఆవు పిడకలని కలిపి కాల్చడం వలన విడుదలయ్యే గాలి అతి శక్తివంతమైంది. మన శరీరంలోని 72వేల నాడులలోకి ప్రవేశించి శరీరాన్ని శుభ్ర పరుస్తుంది. దీనితో భోగి మంటల్లో పాల్గొనే సాంప్రదాయంవల్ల వచ్చే గాలి అందరికి ఆరోగ్యాన్ని ఇస్తుంది. ఇక ఆధ్యాత్మిక పరంగా ఈభోగి మంటలను అగ్నిదేవుడికి ఆరాధనగా పరిగణిస్తారు. వాస్తవానికి భోగి మంటల్లో కాల్చాల్సింది పాత వస్తువులని కాదు మనలోని పనికిరాని అలవాట్లు, చెడు లక్షణాలు. అప్పుడే మనకున్న పీడ పోయి మానసిక ఆరోగ్యం, విజయాలువస్తాయి అనేఅర్థం ఈ భోగి మంటల వెనుకఉంది. ఈ భోగి రోజున మొదలయ్యే పెద్దపండుగలో అరిసెలు నువ్వుల లడ్డు జంతికలు చక్కలతోపాటు రకరకాల పిండి వంటలతో మన ఇరు రాష్ట్రాలలోని తెలుగువారు ఎంతో ఆనందంగా చేసుకునే ఈ భోగి పండుగతో మూడు రోజుల పెద్ద పండుగ ప్రారంభం అవుతుంది.

## ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే కూనంనేని

కొత్తగూడెం, జనవరి 13 - ప్రభాతవార్త:



రాష్ట్ర ప్రజలకు అదేవిధంగా నియోజకవర్గ ప్రజలకు కొత్తగూడెం శాసనసభ సభ్యులు, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలందరికి ఆరోగ్యం, ఆనందం, ఐశ్వర్యం నిండిన జీవితం దక్కాలని, పండుగను కుటుంబసభ్యులు, స్నేహితులు, సమానంతో కలిసి హర్షాతిరేకల జరుపుకుంటూ శాంతిశాన్ని పంచుకోవాలని, రైతు, కార్మిక సంక్షేమం, విద్య, వైద్యం, అభివృద్ధి వంటి అంశాల్లో నియోజకవర్గం ముందడుగువేయడంలో నిరంతరం కృషి చేస్తానని తెలిపారు. పండుగ వేల ప్రజలకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ప్రభుత్వ శాఖల అధికారులు ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు.

## ఘనంగా సంక్రాంతి ముగ్గుల పోటీలు





కొత్తగూడెం, జనవరి 13 - ప్రభాతవార్త:

గౌతమ్ పూర్ 8 ఇంక్లైన్ కాలనీలో సంక్రాంతి పండగ సందర్భంగా సొప్పరి క్రాంతి 8 ఇంక్లైన్ కాలనీ యూత్ ఆధ్వర్యంలో ఘనంగా ముగ్గుల పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ ముగ్గుల పోటీలో మహిళలు, చిన్నారులు అధిక సంఖ్యలో ఎంతో ఉత్సాహంగా పాల్గొని తీరొక్క ముగ్గులతో పండగ వాతావరణం ఉట్టిపడేలా బొద్దెమ్మలు చెరుకు గడలు రేగిపళ్ళతో హరిదాసు బొమ్మలతో భారత్ మాతాకీ జై, జై జవాన్ జై కిసాన్ నినాదాలతో ముగ్గులు వేయడం జరిగింది. ఒకరికి ఒకరు పోటీపడుతూ ఈ యొక్క ముగ్గుల పోటీలలో పాల్గొన్నారు, న్యాయ నిర్ణేతలుగా విచ్చేసిన వారు ముగ్గులను క్షుణ్ణంగా పర్యవేక్షించి ఒకటవ, రెండవ, మూడవ, నాల్గవ బహుమతులను న్యాయ నిర్ణేతలు ప్రకటించడం జరిగినది, వీటితోపాటు ముగ్గుల పోటీలో పాల్గొన్న ప్రతి ఒక్క మహిళకు కన్సోలేషన్ బహుమతులు అందజేయడం జరిగింది, ఈ కార్యక్రమంలో న్యాయ నిర్ణేతలుగా సింగరేణి సేవా సమితి సభ్యులు, బీసీ సంఘం జిల్లా సెక్రెటరీ మునీలా, సింగరేణి సేవా సమితి సెక్రటరీ అనిత, ఆదిలక్ష్మీ, చైతన్య భారత్ స్కూల్ ప్రిన్సిపాల్, అదేవిధంగా గౌతమ్ పూర్ మాజీ ఉపసర్పంచ్ స్రవంతి, మాజీ వార్డు నెంబర్ పద్దం విజయ, ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. మెరుగు చలం, బదే రమేష్, పొన్నగంటి రాజు, గూడెల్లి యాకయ్య, బండి భాస్కర్, బల్లా లక్ష్మణ్, శనగరపు శీను, మాచర్ల మహేష్, తాతపూడి అనిల్, కదలి అఖిల్, కోళ్ల హరీష్, రతన్లాల్ పాసి, స్వప్న, సిరివేరి రంజిత్ కుమార్, తంబళ్ల జీవన్, పద్దం శ్రీను, దొంగల వంశీ, దొమ్మేటి లోకేష్, నేమిళ్ల రాకేష్,నవతేజ,ఉప్పలయ్య, పాల్గొన్నారు.

## "ప్రివేబిన్ ఆపరేటర్" గా పదోన్నతులు కల్పించాలి

రుద్రంపూర్, జనవరి 13 - ప్రభాతవార్త:



సింగరేణి సంస్థ నందు "ప్రివేబిన్" లో పనిచేయుచున్న వారికి "ప్రివేబిన్ ఆపరేటర్" గా పదోన్నతులు కల్పించాలని ఐఎన్టియుసి వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్ కోరారు. సింగరేణి సంస్థ యందు గత కొన్ని సంవత్సరాలుగా కొత్తగూడెం ఏరియాలో" ప్రి వే బిన్ ఆపరేటర్" గా పని చేయుచున్న వారికి కన్వేర్ ఆపరేటర్ గా డెసిగ్నేషన్ ఇవ్వడం జరిగిందని, కానీ వారు పని చేయుచున్నది కంప్యూటర్‌ను ఉపయోగించి ట్రక్ లోడింగ్, వ్యాగన్ లోడింగ్, వీరు చేయు పనికి ప్రత్యేక శిక్షణ ఇవ్వాల్సి ఉంటుందన్నారు. వీరికి "ప్రివేబిన్ ఆపరేటర్" పోస్ట్‌కి వి.టి.సికి పంపించి శిక్షణ ఇప్పించగల రని ఏరియా జనరల్ మేనేజర్ శాలెంరాజును కలిసి మెమోరాండం ఇవ్వడం జరిగింది, జి.ఎం సానుకూలంగా స్పందించి ఎస్ ఓ టు జి ఎం, వీటీసీ మేనేజర్‌కు వారికి వి.టి.సి, ఇచ్చేటట్లు ఏర్పాటు చేయాలని ఆదేశించడం జరిగింది.

## ఘనంగా భోగి వేడుకలు




లక్ష్మీదేవిపల్లి, జనవరి 13 - ప్రభాతవార్త:

మండలంలోని శ్రీనగర్ గ్రామపంచాయతీ పరిధిలోని సుబ్రహ్మణ్యస్వామి, అయ్యప్ప స్వామి క్షేత్రం వద్ద భోగి మంటలు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ లయన్ కోనేరు పూర్ణచంద్రరావు, శ్రీనగర్ కాలనీ మాజీ ఉపసర్పంచ్ లయన్స్ క్లబ్ ఆఫ్ కొత్తగూడెం కార్యదర్శి లగడపాటి రమేష్ చంద్ మాట్లాడుతూ... సంక్రాంతి పండుగ సందర్భంగా మూడు రోజులు జరుపుకునే పండుగ అని మొదటిరోజు భోగి మంటలు కార్యక్రమం కాలనీవాసులందరూ ఐకమత్యంతో జరుపుకోవడం శుభ పరిణామం అని, ప్రత్యక్ష దైవమైన సూర్యభగవానుడు ధనురాశి నుండి మకర రాశిలోకి ప్రవేశించే శుభ ఘడియలు మకర సంక్రాంతి అని అన్నారు. ముఖ్యంగా రైతులు రైతు కూలీలు ఎంతో ఉత్సాహంగా జరుపుకునే పండుగ సంక్రాంతి పండగ అని, శ్రీనగర్ కాలనీవాసులందరూ ఇదే ఐకమత్యంతో రానున్న రోజుల్లో అన్ని కార్యక్రమాల్లో పాలుపంచుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కోదూరి రమేష్ , బండారి జగన్మోహన్ బాగా. నారాయణ, మోత్కూరి వీరయ్య, వీరా చారీ , ప్రవీణ్

## శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో ఘనంగా గోదారంగనాధుల కళ్యాణం

పాల్వంచ టౌన్, జనవరి 13 - ప్రభాతవార్త:



ధనుర్మాస పూజల్లో భాగంగా పాత పాల్వంచ లోని అలివేలు మంగ సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో సోమ వారం గోదారంగ నాధుల కల్యాణాన్ని ఘనంగా నిర్వహించారు. దేవాలయం పూజారి కందాల సింహాద్రి ఆనంద్ కుమారాచార్యులు ఆధ్వర్యంలో తెల్లవారుజాము నుంచే దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ ప్రత్యేక పూజల్లో రాష్ట్ర మార్క్ ఫెడ్ డైరెక్టర్, డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాస్‌రావు, సతీమణి విమలాదేవి దంపతులు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమాల్లో పాత పాల్వంచ మాజీ కౌన్సిలర్ కొత్వాల సత్యనారాయణ, దేవాలయం బాధ్యులు కిలారి సుజాత, పుష్పాల వెంకటేశ్వర్లు, పుష్పాల కృష్ణ, లోగాని రాంబాబు, కళావతి, సీతక్క, సత్యవతి, గాంధీ, కాంగ్రెస్ నాయకులు కొండం వెంకన్న, వై వెంకటేశ్వర్లు, ఉండేటి శాంతి వర్ధన్ పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా భోగి సంబరాలు - చిన్నారులకు భోగి పండ్లతో దీవెనలు



జూలూరుపాడు, జనవరి 13 - ప్రభాతవార్త:

మండలంలోని వివిధ గ్రామాలలో సోమవారం భోగి సంబరాలను అంగరంగ వైభవంగా జరుపుకున్నారు. సంక్రాంతి పండుగ సందర్భంగా మూడు రోజులు పండుగను జరుపుకుంటారు. మొదటి రోజు భోగి పండుగ, రెండవ రోజు సంక్రాంతి, మూడవరోజు కనుమ పండుగను జరుపుకోవడం ఆనవాయితీ భోగి సందర్భంగా మహిళలు ముగ్గులు వేసి రంగులతో అలంకరించి భోగి మంటలు వెలిగించి సంబరాలు చేసుకున్నారు. కుల మతాలకు అతీతంగా చిన్న పెద్ద కుటుంబ సభ్యులతో కలిసి ఆటపాటలతో వేడుకలను నిర్వహించారు. చిన్నారులకు భోగి పండ్లు పోసి దీవెనలు అందించారు. అల్లుళ్ల ఆడబిడ్డలు రాకపోకలతో గ్రామాల్లో సందడి నెలకొంది మహిళలు పిండి వంటలు తయారీలో నిమగ్నమయ్యారు. ఎక్కడ చూసిన పండుగ వాతావరణం కనిపించింది.




చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్

## వైభవంగా గోదారంగనాథ స్వామి కళ్యాణం



చుంచుపల్లి, జనవరి 13 - ప్రభాతవార్త:

విద్యానగర్ కాలనీలో ఉన్న శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయ ప్రాంగణంలో ఆలయ అర్చకులు సాయి గోపాలాచార్యులు, క్రాంతి కుమారాచార్యులు ఆధ్వర్యంలో శ్రీ గోదా రంగనాథ స్వామి కళ్యాణం వేదమంత్రాల ఉచ్ఛరణతో వైభవంగా నిర్వహించారు. కళ్యాణ వేడుకలను తిలకించేందుకు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. కళ్యాణాన్ని కన్నులు పండుగగా నిర్వహించారు. కళ్యాణ వేడుక సందర్భంగా ఆలయ ప్రాంగణమంతా గోవింద నామంతో ఆధ్యాత్మికత సందడి నెలకొంది. మేళ తాళాల మధ్య జరిగిన తంతును చూసి భక్తులు పరవశించిపోయారు. ఆలయ కమిటీ సహకారంతో విజయ భాస్కర్ రెడ్డి దంపతులు ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మంత్రి పొంగులేటికి సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపిన కొత్వాల



పాల్వంచ, జనవరి 13 - ప్రభాతవార్త:

తెలంగాణా రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ని రాష్ట్ర మార్క్ఫెడ్ డైరెక్టర్, డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావుతో పాటు కాంగ్రెస్ నాయకులు కలిసి సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు.సోమవారం ఖమ్మంలోని జిల్లా కలెక్టర్ కార్యాలయంలో పొంగులేటి కి బొకే ఇచ్చిన కొత్వాల భోగి, మకర సంక్రాంతి, కనుమ శుభాకాంక్షలు తెలిపి, ఆయన నిండు నూరేళ్ళు, ఆయురారోగ్యాలతో ఉండాలని భగవంతున్ని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొండం వెంకన్న, కాంగ్రెస్ నాయకులు వై. వెంకటేశ్వర్లు, ఉండేటి శాంతివర్ధన్, ఉండేటి ధనయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా భోగి పండుగ వేడుకలు

చండ్రుగొండ ప్రభాతవార్త



మండల వ్యాప్తంగా సంక్రాంతి సంబరాలు ఘనంగా ప్రారంభమ య్యాయి. భోగ భాగ్యాలు ఇచ్చే భోగి పండుగను సోమవారం మండలంలో తెల్లవారు జామున నాలుగు గంటలకే ప్రజలంతా ఆహ్లాదకరంగా నిర్వహించు కున్నారు. గ్రామీణ ప్రాంతాలు, పట్టణ ప్రాంతం అని తేడా లేకుండా ఏ వీధి చూసినా భోగి మంటలతో కళకళలాడుతూ కనిపించాయి. దేవాలయాలు, నివాసాల సమీపాలు భోగిమంటలతో కళకళలా డుతూ కనిపించాయి. భోగి మంటల వద్ద చిన్నారులు పెద్దలు అనే తేడా లేకుండా అందరు కలిసికట్టుగా భోగి పండుగను నిర్వహించుకున్నారు.

## భారత సంస్కృతి, సంప్రదాయాలు ప్రపంచానికే ఆదర్శం: కూనంనేని



**కొత్తగూడెం, జనవరి 13 - ప్రభాతవార్త:**

భారతీయ సంస్కృతి, సాంప్రదాయాలు ప్రపంచానికే ఆదర్శంగా నిలుస్తున్నాయని, భిన్నత్వంలో ఏకత్వం చాటుతున్న పండుగల ఉత్సవాలు ప్రజల మధ్య వ్యత్యాసాలను చేరిపేస్తున్నాయని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. సంక్రాంతి పండుగను పురస్కరించుకొని సోమవారం రామవరం ఏరియాలోని పంజాబ్ గడ్డలో ఉల్లాసంగా మహిళలకు సంక్రాంతి ముగ్గుల పోటీలు జరిగాయి. పోటీల ప్రారంభం సందర్భంగా కూనంనేని మాట్లాడుతూ... పాశ్యాత్య పోకడలకు దూరంగా ఉంటూ తెలుగు సంస్కృతిని సాంప్రదాయాలను కాపాడుకోవాల్సిన అవసరం నేటితరం యువతీ, యువకులకు ఉందన్నారు. నైపుణ్యతను ప్రదర్శించడానికి చక్కని వేదికగా ముగ్గుల పోటీలు నిలుస్తాయని, కుటుంబాల మధ్య స్నేహ బందం పెంపొందుతుందన్నారు. మహిళలు సమాజ పోకడలపై అవగాహన పెంచుకొని అందుకు అనుగుణంగా నడుచుకోవాలని, మహిళా రక్షణ చట్టాల అమలు, ప్రభుత్వ హామీల సాధనకోసం ఉద్యమాలవైపు అడుగులు వేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, జిల్లా నాయకులు కంచర్ల జమలయ్య, మునిగడప వెంకటేశ్వర్లు, బరిగెల సంపూర్ణ, పెయ్యాల రంగారావు, పాటి మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## లెజెండ్స్ క్రికెట్ కప్పు కొట్టిన సింగరేణి జట్టు




**కొత్తగూడెం, జనవరి 13 - ప్రభాతవార్త:**

సంక్రాంతి పండుగ సందర్భంగా స్థానిక కొత్తగూడెం ప్రకాశం స్టేడియం గ్రౌండ్‌లో గెట్ టూ గెదర్ లెజెండ్స్ క్రికెట్ పోటీలు నిర్వహించారు. జీవీ ఇన్ఫ్రా, శ్రీ వసిస్టా డెవలపర్స్, నికిత్ ఇన్ఫ్రా, త్రివిక్రమ్ మేనేజింగ్ డైరెక్టర్, చైర్పర్సన్ జీవీ, అరోరా మెడికల్ కాలేజీ నర్సింగ్ హరిబాబు, ఆదిత్య న్యూరో డాక్టర్ మురళీకృష్ణ న్యూరో, ఓం ట్రేడింగ్, భగవతి ఎలక్ట్రికల్స్, ఏజీఎస్ డెంటల్ స్మైల్ సంయుక్త ఆద్వర్యంలో ఈ పోటీలు జరిగాయి. ఈ పోటీల్లో సింగరేణి క్రికెట్ జట్టు కప్పు కొట్టింది. ఈ సందర్భంగా జరిగిన బహుమతి ప్రధానోత్సవంలో జీవీ ఇన్ఫ్రా డైరెక్టర్ గణాచారి వెంకటేశ్వర్లు, కొత్తగూడెం ఏరియా ఐఎన్‌టీయూసీ ఉపాధ్యక్షుడు ఎండీ రజాక్, బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్, సాయి ప్రియ జ్యువెలరీ రామారావులు పాల్గొన్నారు.,

## వేణుగోపాల స్వామి ఆలయంలో ఘనంగా రంగనాయకుల కళ్యాణం

### భారీ సంఖ్యలో పాల్గొన్న భక్తులు





**చంద్రుగొండ ప్రభాతవార్త**

రుక్మిణి సత్యభామ సమేత వేణుగోపాలస్వామి ఆలయంలో శ్రీ రంగనాయకుల గోదాదేవి కళ్యాణం కన్నులు పండుగగా ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రము లోని వేణుగోపాల స్వామి ఆలయంలో ధనుర్మాసోత్సవాల్లో భాగంగా సోమవారం మధ్యాహ్నం ఉపమాకలో గోదాదేవి, శ్రీరంగనాథుడి కల్యాణోత్సవాన్ని ఆలయ పురోహితులు ఘనంగా నిర్వహించారు. ముందుగా స్వామివారి మూలవిరాట్ కు ప్రత్యేక అభిషేకాలు, పూజాలు అనంతరం ఆలయ ప్రాంగణంలో గోదాదేవి, రంగనాథస్వామి వారి కల్యాణోత్సవాన్ని ఆలయ ప్రధానార్చకుడు బోడెం వెంకటేశ్వర శర్మ, అర్చకులు పొదిల భాస్కర్ శర్మ, బోడెం రామప్ప, వైభవంగా జరిపించారు. ఈ గోదాదేవి కళ్యాణం తిలకించడం వల్ల భక్తులకు ఎన్నో ఉపయోగాలు ఉన్నాయని ురోహితులు తెలిపారు. పెళ్లి కాలేదని బాధపడుతున్న వారు, వివాహంలో ఆటంకాలు ఎదుర్కొంటున్న వాళ్ళు భక్తిశ్రద్ధలతో శ్రీ గోదా రంగనాథుల కల్యాణం చూస్తే అవివాహితులకు కళ్యాణ ప్రాప్తి కలుగుతుందని, అలాగే భార్య భర్తల మధ్య అపార్థాలు ఉంటే తొలగిపోయి అన్యోన్య దాంపత్యం సిద్ధిస్తుందని అన్నారు. కల్యాణోత్సవం అనంతరం భక్తులందరికీ తీర్థప్రసాదాలతో పాటు అన్నదానం కార్యక్రమాన్ని నిర్వహించారు. అలాగే భోగి పండుగను పునస్కరించుకొని చిన్నారులపై భోగి పండ్లను పోసి ఆశీర్వదించారు.

## వైభోవంగా గోదా రంగానాయకుల కళ్యాణం



**నెల్లికుదురు,జనవరి 13, ప్రభాతవార్త**

మండల కేంద్రంలోని రంగనాయక ఆలయంలో ధనుర్మాసోత్సవాల్లో భాగంగా గోదా రంగనాయకుల స్వామి కళ్యాణాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా స్వామివారి ఉత్సవమూర్తులను అలంకరించిన వేధికపై ఆసీనులు చేసి,స్వామివారి కళ్యాణంలో మండల కేంద్రానికి చెందిన కొమురవెళ్ళి సత్యనారాయణ దంపతులు,గొట్టిముక్కుల వెంకట్‌రెడ్డిదంపతులు పూజలో పాల్గొనగా ఆలయ పూజారులు కోవెల రంగాచారీ,వెంకటాచారీలు వైభోవంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భక్తులు పులి వెంకన్న,మంచాల వెంకటేశ్వర్లు,రత్నపురం యాకయ్య, వరిపెల్లి మల్లయ్య,వేముల సంపత్,శ్రీనువాస్,ఉపేందర్,అరుణ్ కుమార్, కోల సోమయ్య,గొట్టిముక్కుల యాకయ్య పాల్గొన్నారు.

## శ్రీవెంకటేశ్వర స్వామి ఆలయంలో కమనీయంగా గోధారంగనాథుల తిరుకళ్యాణం

**గార్ల, జనవరి13 ప్రభాతవార్త:**

మండల కేంద్రంలోని శ్రీభూ,నీలా సమేత వెంకటేశ్వరస్వామి ఆలయంలో సోమవారం శ్రీగోదారంగనాథ స్వామి,అమ్మవారలకు అంగరంగ వైభవంగా తిరుకళ్యాణం జరిపించారు. ధనుర్మాస వ్రతమహోత్సవాలు ముగింపును పురష్కరించుకొని ప్రతియేటా ఆలయంలో స్వామివారికి అమ్మవారికి కనుల పండువగా తిరుకళ్యాణం జరిపించడం ఆనవాయితీ. ఆలయ అర్చకులు రామాయణం అచ్యుతాచార్యులు, విష్ణుస్వామి,లు స్వామి, అమ్మవారలకు సన్మాయి మేళతాళాల నడుమ వేదమంత్రోత్సరణలతో అభిషేకాలు జరిపించారు. సన్నాయి మేళతాళాల నడుమ, గోవిందా.. హరిగోవిందా భక్తుల నామస్మరణాల మధ్య వివిధ రకాల పూలు, గజపూలమాలతో వైభవంగా అలంకరించిన కళ్యాణమండపంలోకి వేంచేపుచేశారు.



ఈతిరుకళ్యాణ మహోత్సవ ఘట్టంలో పర్చూరి కుటుంబరావు కనకమ్మ, ఉప్పల హరీష్, సాయి అనుప్రియ, పింగళి విజయభాస్కర్ రెడ్డి, సౌజన్య, పింగళి విజయచంద్రారెడ్డి రత్న, పింగళి రవీంద్రారెడ్డి శ్రావ్య, సురపురెడ్డి వెంకటరెడ్డి మంజుల దంపతులు తిరుకళ్యాణ ఘట్టంలో పీటలమీద కూర్చోని స్వామి, అమ్మవారలకు పట్టువస్త్రాలు, పండ్లు, పూలు, పూలమాలలు, పసుపుకుంకుమ,లు సమర్పించగా అర్చకులు మంత్రోత్సరణాలతో అలంకరించారు. సన్నాయి, మేళతాళాలు మ్రోగించగా, అర్చకులు వేదమంత్రాలు వల్లిస్తూ స్వామివారికి, అమ్మవారలకు విక్షేసకపూజ, కంకణదారణ, కన్యాదానం చేసి జిలకర బెల్లం సమర్పించి కళ్యాణతంతు కనులార కమనీయంగా నిర్వహించారు. పుల్లఖండం రమేష్‌బాబు, వేమిశెట్టి శ్రీనివాస్ కవిత దంపతులు, టిటిడి ధర్మ ప్రచార మండలి సభ్యులు మాళోత్ రాములు నాయక్ మాణిక్యమ్మ దంపతులు, జక్కుల పాండు రంగారావు, పుల్లఖండం కవిత, సాయిశ్రావణి, సాయి మణికంఠ, కంఠం లక్ష్మీ, గాయత్రి, రేవతి, రమా, కళావతి, తదితరులు పాల్గొని కళ్యాణాన్ని తిలకించి తీర్థప్రసాదాలు స్వీకరించారు.




**పాల్వంచ, ములకలపల్లి, లక్ష్మిదేవిపల్లి, చంద్రుగొండ**

## 33వ వార్డులో ఘనంగా సంక్రాంతి ముగ్గుల పోటీలు





**కొత్తగూడెం, జనవరి 13 - ప్రభాతవార్త:**

సంక్రాంతి సంబరాలు భాగంగా సోమవారం 33వ వార్డులో ముగ్గుల పోటీలను నిర్వహించారు. విజేతలకు రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు కోనేరు సత్యనారాయణ దంపతులు పాల్గొని బహుమతులు అందించారు. 33 వ వార్డు కౌన్సిలర్ రావి మమతా, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ రావి రాంబాబు ఆధ్వర్యంలో నిర్వహించిన ముగ్గుల పోటీల్లో పాల్గొన్న అందరికీ కన్సోలేషన్ తో పాటు మొదటి బహుమతిగా బీరువా, రెండో బహుమతిగా కూలర్, మూడో బహుమతిగా డ్రెస్సింగ్ టేబుల్ లను కోనేరు సత్యనారాయణ పేతురు మీదుగా విజేతలకు మున్సిపల్ కౌన్సిలర్, మాజీ వైస్ చైర్మన్ రావి రాంబాబు అందజేశారు. ఈ ముగ్గుల పోటీలో భారీగా మహిళలు పాల్గొనడం జరిగింది.

## బిజెపి మండల అధ్యక్షుడిగా మాలోత్ గాంధీ

**లక్ష్మీదేవిపల్లి, జనవరి 13 - ప్రభాతవార్త:**



భారతీయ జనతా పార్టీ పలువురు నాయకులకు పదోన్నతులు కల్పిస్తూ నియామకాలు నియమించింది. తాజాగా లక్ష్మీదేవిపల్లి మండల భాజపా అధ్యక్షులుగా మాలోత్ గాంధీ నాయక్, జిల్లా కౌన్సిల్ సభ్యులు జల్లారపు శ్రీనివాసరావు ఎన్నికయ్యారు. వీరిని రాష్ట్ర పార్టీ నియమించినట్లు వారు తెలిపారు. మండలంలోని లాలుతండా ప్రాంతానికి చెందిన గాంధీ నాయక్ మండల అధ్యక్షునిగా ఎంపిక కావడం పట్ల సర్వత్ర హర్షం వ్యక్తం చేస్తున్నారు. కష్టపడి పని చేసే వాళ్లకు గుర్తింపు ఉంటుందని రుజువైందని వారు తెలిపారు. 2019వ సంవత్సరంలో నరేంద్ర మోడీ నాయకత్వానికి, మచ్చలేని పరిపాలనను చూసి ఆకర్షితులై పార్టీ లో చేరి నీతి, నిజాయితీగా కష్టపడి పార్టీ అభివృద్ధికి పనిచేయటం జరిగింది. 2019 మండల ప్రధాన కార్యదర్శిగా, అనంతరం 2024 లో మండల అధ్యక్షులు బాధ్యతలు తీసుకుని పార్టీని విజయపథంలో నడిపించటం జరిగింది. తర్వాత పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేసే దిశగా పార్టీ సభ్యత్వాలను అత్యదికంగా చేసి జిల్లాలో చేపట్టి తన సమర్ధతను నిరూపించుకోవటం జరిగింది. పార్టీ కోసం నిరంతరం నిస్వార్థంగా కష్టపడటాన్ని గుర్తించిన జిల్లా, రాష్ట్ర నాయకత్వం మండల అధ్యక్షులు గా నియమించి అవకాశం కల్పించారు. ఈ సందర్భంగా మాలోత్ గాంధీ నాయక్ మాట్లాడుతూ తనని భాజపా మండల అధ్యక్షులు గా నియమించినందుకు రాష్ట్ర నాయకత్వానికి, జిల్లా నాయకత్వానికి, సహకరించిన పెద్దలకు కృతజ్ఞతలు తెలియజేశారు. తనపై పార్టీ పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని, పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానని స్పష్టం చేశారు. మాలోతి గాంధీ నాయక్ మండల అధ్యక్షుడిగా ఎంపిక కావడం పట్ల పలువురు ఆయన అభినందనలు తెలిపారు.

## గోదారంగనాయకుల స్వామి కళ్యాణం

**నర్సింహులపేట,జనవరి 13, ప్రభాతవార్త**

భోగి పర్వధినాన్ని పురష్కరించుకుని మండల కేంద్రంలోని శ్రీయోగా నంద లక్ష్మి నరసింహా స్వామి ఆలయంలో ధనుర్మాస ఉత్సవాల్లో బాగంగా గోదా రంగనాయకుల స్వామి కళ్యాణాన్ని శ్రీయోగానంద సేవా సమితీ ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు.మండల కేంద్రానికి చెందిన మంచినీళ్ళ రవీందర్‌రెడ్డిరజిత దంపతులు,తాడబోయిన వెంకన్న స్వామి అమ్మవార్లకు పట్టు వస్త్రాలు సమర్పించారు.అనంతరం స్వామివారి ఉత్సవమూర్తులను అలంకరించి వేధికపై ఆసీనులను చేసి ఆలయ అర్చకులు శ్రీ కుమారాచార్యులు కళ్యాణోత్సవం జరిపించారు.ఈ కార్యక్రమం లో ఎరనాగి కిషోర్,బండి రమేష్, యాకుబ్‌రెడ్డి,దాసరోజు శేషుకుమార్,పట్నూరి ప్రేమ్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## ఏజెన్సీ ప్రాంత ప్రజలకు సంక్రాంతి కనుమ శుభాకాంక్షలు

### ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి బి. రాహుల్

భద్రాచలం ప్రభాతవార్త:



ఏజెన్సీ ఏరియాలలోని మండలాలు, గిరిజన గ్రామాలలో పనిచేయు చున్న ఉద్యోగులకు, ఉపాధ్యా యులకు, ఏజెన్సీ ఏరియా ఆదివాసి గిరిజన కుటుంబాలకు,విద్యార్థులకు, ఐటీడీఏ కార్యాలయంలోని యూనిట్ అధికారులకు, సిబ్బందికి, భద్రాచలం ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ మకర సంక్రాంతి, కనుమ పండుగ శుభాకాంక్షలు సోమవారం నాడు ఒక ప్రకటనలో తెలియజేశారు. అందరూ సుఖసంతోషాలు, భోగభాగ్యాలతో విలసిల్లాలని, పంటలు సమృద్ధిగా పండి రెట్టించిన ఉత్సాహంతో గిరిజన రైతులు పండుగలు జరుపుకోవడంతో, అద్భుతమైన, సంతోషమైన ప్రగతిని ఆరోగ్యాన్ని ఇవ్వాలని ఆకాంక్షించారు. మకర సంక్రాంతి మరియు కనుమ పండుగ మన సంస్కృతికి, సాంప్రదాయానికి, వారసత్వానికి ప్రతీకలని, సాంప్రదాయమైన సంక్రాంతి ఉత్సవాలు, అన్ని వర్గాల గిరిజన కుటుంబాల మధ్య బంధాన్ని పెంచుతాయని అన్నారు. ఇలాంటి శుభ సందర్భంలో ప్రేమ, వాత్సల్యం, స్నేహం, సహోదరత్వం వంటి ఆలోచనలు కలగాలని ఆకాంక్షిస్తూ, ప్రతి ఇంట భోగభాగ్యాలను నింపాలని ఇంటిల్లిపాది పండుగను ఎంతో ఆనందంగా సంతోషంగా జరుపుకోవాలని కోరుకుంటూ మరి ఒకసారి సంక్రాంతి, కనుమ పండుగ శుభాకాంక్షలు తెలుపుతున్నట్లు ఆయన అన్నారు.

## స్వయంభు శ్రీ అభయ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో గోదాదేవి శ్రీ రంగనాథ స్వామి వార్ల కళ్యాణ మహోత్సవం

ఖమ్మం కల్చరల్ జనవరి 13 ప్రభాత వార్త:



ఖమ్మం స్వయంభు శ్రీ అభయ వెంకటేశ్వర స్వామి దేవస్థానం సన్నిధిలో ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా మకర సంక్రాంతి ముందు వచ్చే భోగి పండగ రోజున గోదాదేవి శ్రీ రంగనాథ స్వామి వార్ల కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగింది . ఈ కళ్యాణ మహోత్సవాన్ని దేవస్థాన ప్రధాన అర్చకులు నరికినాధుని రామాచార్యులు సిద్దు అయ్యగారు నిర్వహించారు . దేవస్థాన అధ్యక్షులు బొల్లి కొమరయ్య , ప్రధాన కార్యదర్శి పురం తిరుపతయ్య , కోశాధికారి మల్సూర్ నాయక్ , పల్లెబోయిన చంద్రయ్య , దండా జ్యోతి రెడ్డి , అల్లిక అంజయ్య , మేకల వీరన్న , బెల్లి కొండలరావు , గుగులోతు మణికంఠ, అల్లిక వీరబాబు , పల్లపు సత్యం , అయితనబోయిన వెంకటేశ్వర్లు, అంకం రమేష్ , ఆకుల వెంకటేశ్వర్లు భక్తులు పాల్గొన్నారు.

## క్రీడలు దేహదారుఢ్యాన్ని అభివృద్ధి చేస్తాయి

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



దుమ్ముగూడెం మండలం అచ్యుతాపురం గ్రామంలో సోయం నవీన్ కుమార్ మెమోరియల్ చర్ల, దుమ్ముగూడెం రెండు మండలాల మండల స్థాయి వాలీబాల్ టోర్నమెంట్ సోమవారం ఘనంగా ప్రారంభమైంది. ఈ సందర్భంగా బాల్ సర్వీసు చేసిన ఏ.జే.ప్రభాకర్ రిబ్బన్ కట్ చేసి జెండా ఎగరవేశారు. ఫస్ట్ ప్రైజ్ దాత ఓపెనింగ్ కార్యక్రమంలో సీనియర్ రిటైర్డ్ ఎంప్లాయ్ మాజీ సర్పంచ్ గట్టుపల్లి నాగేశ్వరరావు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆదివాసి సంక్షేమ పరిషత్ రాష్ట్ర ఉపాధ్యక్షులు సోయం రామరాజు మాట్లాడుతూ ... ఇప్పుడున్న కాలుష్య కోరల్లో నుంచి బయటపడాలంటే ఆటలనేని చాలా అవసరమని అన్నారు. క్రీడలతోపాటు చదువును కూడా నిర్లక్ష్యం చేయకుండా ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఆకాంక్షించారు. ఏజెన్సీలో చదువుకోవాల్సింది పిల్లల్లో 50 శాతం మంది స్కూల్ డ్రాప్ అవుట్టై మద్యానికి, మత్తుకి బానిసై తల్లిదండ్రులకు భారమై ఏం చేయాలో తెలియని స్థితిలో కొట్టుమిట్టాడుతున్నారని, కావున యువత చెడు వ్యసనాల బాట పట్టకుండా మంచి మార్గంలో నడవాలని కోరారు. క్రీడల్లో రాణిస్తే దేహదారుఢ్యం మెరుగుపడుతుందని, పోలీసు శాఖలో ఉద్యోగాలు సైతం సాధించవచ్చునని తెలియజేశారు. పలువురు ప్రముఖులు హాజరయ్యారు.

# నవాబుపేటలో మారు మ్రోగనున్న శివ నామం

### ఆలయ అభివృద్ధి కోసం దాతల సహకారం

### చైర్మన్ ఆధ్వర్యంలో ముందుకొస్తున్న దాతలు

చిట్యాల, జనవరి 13 ప్రభాతవార్త:

శివుడి ఆజ్ఞ లేనిదే చీమైనా కదలదు.. అనే నానుడి మండలంలోని నవాబుపేట గ్రామంలో ప్రత్యక్ష సాక్షులుగా నిలిచాయి. ఆలయ అభివృద్ధి కోసం దాతలు పోటీపడి ముందుకు రావడం శివుడి ఆజ్ఞగా గ్రామస్తులు భావిస్తున్నారు. వివరాల్లోకి వెళితే మండలంలోని నవాబుపేట గ్రామంలో పురాతనంగా ఉన్న శివాలయ అభివృద్ధి కోసం మాజీ సర్పంచ్, ఆలయ కమిటీ చైర్మన్ కసిరెడ్డి సాయి సుధా రత్నాకర్ రెడ్డి, కమిటీ సభ్యులు ఉపక్రమించారు. ఆలయానికి పునరుద్ధరణ పనులు చేపట్టి గ్రామ ప్రజల సంక్షేమానికి శివుడు సర్వదా సహకరించాలని, వారి ఆశీస్సులు గ్రామం పై ఉండాలనే సంకల్పంతో ఆలయ నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. దాతల దాతృత్వం కోసం సోమవారం



ఆలయ కమిటీ సభ్యులతో కలిసి చైర్మన్ రత్నాకర్ రెడ్డి విజ్ఞప్తులు చేశారు. ఆలయ పూజారి రఘునందన శర్మ ఆధ్వర్యంలో దాతల వివరాలను సేకరించారు. శివుడి ఆశీస్సులు తమపై ఉండాలనే సంకల్పంతో దాతలు శివుడి ఆజ్ఞతో దారులు చూసుకుంటూ ముందు వరుసలో నిలిచారు. గ్రామానికి చెందిన పప్పు శ్రీనివాస్ రూ 63 వేలు ప్రకటించి ముందు వారసలో నిలిచారు. అలాగే పప్పు సాంబయ్య రూ 51 వేలు , గువ్వల స్వరూప రూ 30 వేలు, దేవుని సంపత్ రూ 30 వేలు, దానవేణి భద్రయ్య రూ 30 వేలు వీరితోపాటు గ్రామస్తులు అధిక సంఖ్యలో శివాలయ పునరుద్ధరణ పనుల కోసం తమవంతుగా సహకరిస్తామని ముందుకు రావడం విశేషం. గ్రామస్తులతో పాటు విదేశాలకు వెళ్లిన ఎన్నారైలు, వివిధ హోదాల్లో స్థిరపడ్డ శివుడి భక్తులు ముందుకు రావాలని చైర్మన్ కసిరెడ్డి రత్నాకర్ రెడ్డి, కమిటీ సభ్యులు మోతుకూరి నరేష్, సర్వశరత్, తీగల నాగరాజు, బొమ్మ శంకర్, అనగాని రాజయ్య, సాద రాజేష్, సాదా రమేష్, పర్లపల్లి ఓదేలు, కలికోట రాజ పోశయ్య, కోశాధికారి రాఘవరెడ్డి లు కోరారు. ఆర్థికంగా ఇబ్బంది పడుతూ దైవ కార్యము కోసం సహకరించరాదని, సంతోష వాతావరణంలో శివుడి ఆలయాన్ని పునరుద్ధరించుకునేందుకు గ్రామస్తులు ముందుకు రావాలని కోరారు.

## సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడి ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు

భూపాలపల్లి రూరల్, జనవరి 13, ప్రభాతవార్త:



భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు క్యాతరాజు సతీష్ ఆధ్వర్యంలో సోమవారం 25 వ వార్డు కారల్ మార్క్స్ కాలనీలో ముగ్గుల పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిపిఐ జిల్లా కార్యదర్శి కొరిమి. రాజకుమార్ ముఖ్యఅతిథిగా హాజరై విజేతలకు బహుమతులు అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాలలో రాణించాలని ముఖ్యంగా క్రీడల్లో చదువులో రాజకీయాల్లో వారి పాత్ర చాలా ముఖ్యమైనది మహిళలు వారిలో ఉన్న ప్రతిభను చాటి చెప్పినందుకు ఇటువంటి కార్యక్రమాలు దోహదపడతాయని అన్నారు. ఈ కార్యక్రమం నిర్వహించినందుకు సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు క్యతరాజు సతీష్ కు మరియు 25వ సిపిఐ వార్డు శాఖకు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం గెలుపొందిన విజయదలకు బహుమతులు అందజేశారు.. మాజీ కౌన్సిలర్ రేగుల రాకేష్ సిపిఐ పట్టణ కార్యదర్శి ప్రవీణ్, జిల్లా సమితి సభ్యులు చంద్రమౌళి, శ్రీకాంత్, జోసఫ్, డిహెచ్పిఎస్ జాతీయ సమితి సభ్యులు లావణ్య, వార్డు సహాయ కార్యదర్శి యాకోబు పాష, రజిత, నాగచందన, కాలనీ ప్రముఖులు తిరుపతి రెడ్డి, రాజు శ్రీధర్ స్వామి మహేష్ నిరంజన్ తిరుమల చారి తదితరులు పాల్గొన్నారు.

## కోటగుళ్లలో భూపాలపల్లి సిఐ, గణపురం ఎస్ఐ దంపతుల పూజలు

గణపురం జనవరి 13 ప్రభాతవార్త



మండల కేంద్రంలోని కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళ లో ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా పౌర్ణమి సోమవారం సందర్భంగా భూపాలపల్లి సిఐ దొమ్మాటి నరేష్ కుమార్ గౌడ్, గణపురం ఎస్ఐ రేఖ అశోక్, మమత దంపతులు స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం గణపతి నందీశ్వరుని పూజతో అర్చకులు జూలపల్లి నాగరాజు పూజా కార్యక్రమాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వహించిన రుద్రాభిషేకం లో సిఐ నరేష్ కుమార్ గౌడ్, ఎస్ ఐ రేఖ అశోక్ మమత దంపతులు పాల్గొన్నారు. అనంతరం అర్చకులు నాగరాజు కోట గుళ్ళు పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో వారిని శాలువాలు పూలమాలలతో ఘనంగా సన్మానించారు. సంక్రాంతి భోగి పర్వదినాన్ని పురస్కరించుకొని పెద్ద సంఖ్యలో భక్తులు ఆలయానికి తరలివచ్చి క్యూలైన్ లో స్వామివారిని దర్శించుకున్నారుపూజా కార్యక్రమాల అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలను ఆశీర్వచనాలను అందజేశారు.

## గాజర్ల రఘుపతి గౌడ్ జ్ఞాపకార్థం టీషర్ట్ ల బహుకరణ

గణపురం జనవరి 13 ప్రభాతవార్త



గణపురం మండల కేంద్రానికి చెందిన గాజర్ల రఘుపతి గౌడ్ జ్ఞాపకార్థం ఆయన కుమారుడు బిఆర్ఎస్ జిల్లా యూత్ నాయకుడు గాజర్ల చింటూ గౌడ్ సోమవారం క్రికెట్ క్రీడాకారులకు టీ షర్టులు బహుకరించారు. క్రికెట్ క్రీడాకారులకు టీ షర్ట్ లను పంపిణీ చేసిన సందర్భంగా చింటూ గౌడ్ ను ఘనంగా సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం లో క్రికెట్ టీం సభ్యులు నిమ్మ సురేందర్, తాళ్లపల్లి సాయి వర్ధన్, ఎండి ఇమ్రాన్, ఎండి వాజిత్, ఎండి .ముజ్జు,సోను, రోహన్, బబ్లు,తాళ్లపల్లి శివ, అఖిల్, వాంకుడోతు గణేష్, కార్తీక్, రావర్తి సాయిరాం, రాజు, హఫీజ్ పాల్గొన్నారు.

## కాసింపల్లి యూత్ ఆధ్వర్యంలో మెగా క్రికెట్ టోర్నమెంట్

భూపాలపల్లి రూరల్, జనవరి 13, ప్రభాతవార్త:

భూపాలపల్లి మున్సిపల్ పరిధిలోని కాసింపల్లి గ్రామంలో సంక్రాంతి పండుగను పురస్కరించుకొని క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా భూపాల్ పల్లి జంగెడు పి ఏ సి ఎస్ చైర్మన్ మేకల సంపత్ కుమార్ యాదవ్ మరియు భూపాలపల్లి మున్సిపల్ మాజీ చైర్పర్సన్ బండారి సంపూర్ణ రవి పాల్గొని క్రీడాకారులకు బహుమతులు ప్రధాన ఉత్సవం చేయడం జరిగింది, మేకల సంపత్ కుమార్ మాట్లాడుతూ యువత క్రీడల్లో రాణించాలని మనస్ఫూర్తిగా కోరుతూ తన వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలా అందిస్తానని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఇంచార్జి గా సీనియర్ క్రికెట్ క్రీడాకారులు పోలవేని అశోక్ యాదవ్ పర్యవేక్షణలో క్రీడలు నిర్వహించడం జరిగింది. మొదటి బహుమతిగా సంఘం శ్రీను టీం ద్వితీయ బహుమతి కోడూరు మహేందర్ టీం గెలుపు పొందడం జరిగింది. బిఆర్ఎస్ యూత్ ప్రధాన కార్యదర్శి పోలవేణి మహేందర్ యాదవ్ , ఉపాధ్యక్షులు సామల హరీష్ ,మామిడి కుమార్ పొనగోటి రమేష్ క్రీడాకారులు కేక్కర్ల రాజు గౌడ్ ,సతీష్, క్రిష్ణ, అనిల్, చల్లూరి మహేష్, జాడి రాజు,రమేష్, రవితేజ , భిక్షపతి, సాయి, అనిల్, క్రీడాకారులు అధిక సంఖ్యలో పాల్గొని సంక్రాంతి సంబరాలను దిగ్విజయంగా విజయవంతం చేయడం జరిగిందని యూత్ నాయకులు తెలిపారు.






## సీఎం రేవంత్ చిత్రపటానికి బూసిరెడ్డి ఆధ్వర్యంలో క్షీరాభిషేకం

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :



తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చిత్రపటానికి సోమవారం అంతర్జాతీయ గాంధీపథకం అధ్యక్షుడు డా.బూసిరెడ్డి శంకర్‌రెడ్డి ఆధ్వర్యంలో క్షీరాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా బూసిరెడ్డి మాట్లాడుతూ ... మాట తప్పని మడిమ తిప్పని నాయకుడుముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని కొనియాడారు. ఇచ్చిన అన్ని వాగ్దానాలు అమలు చేసి తీరుతాడని ఆశాభావం వ్యక్తం చేశారు. అందులో భాగంగానే రైతుల కోసం రైతు భరోసా కార్యక్రమాన్ని రైతులకు ఇష్టమైన సంక్రాంతి పండుగ తర్వాత జనవరి 26 నుంచి అమలు చేయనున్నారని పేర్కొన్నారు.రైతులకు ఇష్టమైన సంక్రాంతి పండుగను పురస్కరించుకొని రైతు భరోసా ప్రకటించిన ముఖ్యమంత్రికు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా గాంధీపథం నాయకులు చింతలచెర్వు గెర్షోమ్, గంజి సంపత్, గొర్రెముచ్చు వెంకటరమణ, గుండే రామారావు, భద్రాచలం రివర్సైడ్ రోటరీ క్లబ్ నాయకులు డా.మడిపెద్ది రమేష్, ధన కొండ రాఘవయ్యలు పాల్గొన్నారు.

## వైభవంగా శ్రీకృష్ణ గోదా తిరుకళ్యాణ మహోత్సవం

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



దుమ్ముగూడెం మండలం లక్ష్మీనగరం గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీదాసాంజనేయ స్వామి వారి దేవాలయంలో ధనుర్మాస వ్రత మహోత్సవంలో భాగంగా సోమవారం చివరి రోజు కావడంతో శ్రీకృష్ణ గోదా తిరుకళ్యాణ మహోత్సవం అత్యంత వైభవోపేతంగా సాగింది. ఈ కార్యక్రమంలో భక్తులు, గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొని శ్రీస్వామి వారి తిరుకళ్యాణ మహోత్సవాన్ని కన్నులారా వీక్షించి తరించారు. కళ్యాణంలో పీటలపై తాళ్ళూరి సత్యనారాయణ, ఝాన్సీ రాణి దంపతులు, పిలక నారేందర్‌రెడ్డి, శ్యామల దంపతులు కూర్చొని కళ్యాణాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు శిరపు వీరరాఘవరెడ్డి, గుడ్ల శ్రీనివాస్‌రెడ్డి, శ్రీరపు అప్పలరెడ్డి, పంపన శివ, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## నేత్రపర్వంగా శ్రీగోదారంగనాథ కళ్యాణం

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

పర్ణశాల దేవాలయంలో ధనుర్మాస వ్రత మహోత్సవంలో భాగంగా చివరి రోజు శ్రీ గోదా రంగనాథ కళ్యాణం సోమవారం నేత్రపర్వంగా సాగింది. ముందుగా విశ్వక్సేన పూజ,పుణ్యాహవాచనం, యాత్రధారణ, కంకణ ధారణ,యజ్ఞోపవీత ధారణ, శ్రీ గోదా రంగనాథ ప్రవరులు, మహా సంకల్పం,మంగళాష్టకాలు, మధుపర్కాలు, జీలకర బెల్లం, మాంగల్య పూజ, మాంగల్య ధారణ, మహా ఆశీర్వచనం, మంగళ హారతి తదితర పూజా క్రతువును నిర్వహించారు. కళ్యాణ పీటలపై మూడు జంటలు కూర్చొన్నారు. అలాగే విశేష ప్రసాదంగా కదంబ ప్రసాదమును స్వామివారికి నివేదన చేసి భక్తులందరికి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఇన్చార్జి అనిల్ కుమార్, ఆలయ అర్చకులు పాల్గొన్నారు. సోమవారం సెలవు దినం కారణంగా భక్తులు అధిక సంఖ్యలో స్వామి వారిని దర్శించారు. కాగా నేడు శ్రీస్వామి వారి జన్మనక్షత్రమైన పునర్వసు నక్షత్రం సందర్భంగా స్వామి వారికి మాస కళ్యాణోత్సవం నిర్వహించబడునని, సంక్రాంతి సందర్భముగా సాయంత్రం రథోత్సవం నిర్వహించనున్నట్లు ఆలయ అధికారులు తెలియజేశారు.

## 17వ యూసుఫ్ ట్రోఫీలు ఆవిష్కరణ

బూర్గంపహాడ్ ,జనవరి 13,ప్రభాతవార్త:




బూర్గంపహాడ్ మండల కేంద్రంలో గత 17 సంవత్సరాలుగా మిత్రుని జ్ఞాపకార్థంగా నిర్వహిస్తున్నటువంటి యూసుఫ్ మెమోరియల్ క్రికెట్ టోర్నమెంట్ ట్రోఫీలను ట్రోఫీ స్పాన్సర్ దేగల రాజు యాదవ్ సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒక మిత్రుని జ్ఞాపకార్థంగా 17 సంవత్సరాలు క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించడం అతిశయోక్తి కాదన్నారు ఒక సామాన్య వ్యక్తి పేరు మీద 17 సంవత్సరాలు ఒక ప్రైవేటు టోర్నమెంట్ నిర్వహించడం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ చరిత్రలోనే ఇది మొదటి టోర్నమెంట్ అని చెప్పుకోవచ్చు అన్నారు. రాబోవు భవిష్యత్తులో కూడా ఈ టోర్నమెంట్ నిర్వహించాలన్నారు. ప్రతి సంవత్సరం ట్రోఫీలు నేనే ఇస్తా అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్గనైజింగ్ కమిటీ సలహాదారులు ఎండీ. సోహెల్ పాషా, గోనెల సర్వేశ్వరరావు, బొల్లు రవి కుమార్, ఆర్గనైజింగ్ కమిటీ సభ్యులు భజన ప్రసాద్, అబ్దుల్ సలీం, సారథి, కిషోర్, సత్తిపండు యువత క్రికెట్ క్రీడాకారులు క్రికెట్ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## గుర్తు తెలియని మృతదేహం లభ్యం

భద్రాచలం. క్రైం ప్రభాతవార్త..

భద్రాచలం పట్టణంలోని ఏరియా ఆసుపత్రి వద్ద గుర్తు తెలియని



మృతదేహం లభ్యమైన సంఘటన సోమవారం చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే... ఏరియా ఆసుపత్రికు వెళ్లే దారిలో స్థానిక అపోలో మెడికల్ షాప్ వద్ద విగతజీవిగా ఒక వ్యక్తి పడి ఉన్నాడు. స్థానికులు పోలీసులకు సమాచారం అందించడంతో సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు ఇక్కడ వికటజీవిగా పడి ఉన్న వ్యక్తిని పరిశీలించి అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించుకొని మృతదేహాన్ని ఏరియా ఆసుపత్రికి తరలించి మార్చురిలో భద్రపరిచారు. ఈ మేరకు పట్టణ ఎస్ఐ రామకృష్ణ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. విచారణలో మృతుడు గత రెండు,మూడు నెలలుగా ఏరియా ఆసుపత్రి వద్ద, సమీప ప్రాంతాల్లో భిక్షాటన చేసి జీవనం గడిపిస్తున్నాడని, అతను టీబీ వ్యాధితో బాధపడుతూ ప్రభుత్వ ఆసుపత్రిలోనే మందులు తీసుకుంటూ వాడుతుంటాడని వెల్లడయింది. దీంతో ఆసుపత్రిలోని రికార్డులను పరిశీలించగా మృతుడు పేరు టి. శంకర్ (55) గా గుర్తించడం జరిగిందన్నారు. అతని చిరునామా వివరాలు రికార్డుల్లో పొందుపరచడానికి మృతుడు నిరాకరించేవాడని తెలియజేశారు. కావున కుటుంబ సభ్యులు మృతదేహం కొరకు స్థానిక పోలీస్ స్టేషను సంప్రదించాలని ఎస్ ఐ రామకృష్ణ కోరారు

## గణనీయంగా పెరిగిన వైకుంఠ ఏకాదశి టికెట్ల ఆదాయం

### కార్యనిర్వహణాధికారి రమాదేవి.

భద్రాచలం కల్చరల్ ప్రభాతవార్త:



భద్రాచలం శ్రీ సీతారామ చంద్రస్వామి వారి ఆలయంలో నిర్వహించిన అధ్యయనోత్సవాల్లో అతి ముఖ్యమైన ఏకాదశి ఉత్తర ద్వార దర్శన సెక్టార్ టిక్కెట్ల విక్రయములు ఆదాయం గణనీయంగా పెరిగినట్లు కార్య నిర్వాహన అధికారి ఎల్ రమాదేవి సోమవారం ఒక ప్రకటనలో తెలియజేశారు. వివిధ సెక్టార్లలో రూ: 2000 నుండి 250వరకు రేట్లు నిర్ణయిస్తూ 1496 టిక్కెట్ల కేటాయించగా అందులో అత్యధిక రేట్లు ఉన్నటువంటి టిక్కెట్లు అన్నియు విక్రయించబడినవి మొత్తముగా 1199 టిక్కెట్లు విక్రయించగా అందులో అతి తక్కువ రేటు కలిగిన రూ 500, 250 రూపాయల కు సంబంధించిన టిక్కెట్లు 297 టిక్కెట్లు మిగిలినవి. 2023 24 సంవత్సరం వైకుంఠ ఏకాదశికి సెక్టార్ టిక్కెట్ల ద్వారా రూ: 28 లక్షల 79 వేల 750 ఆదాయం రాగా 2024 25 సంవత్సరము గాను ఆదాయం ఘనంగా పెరిగి రూ 34 లక్షల 77,750 ఆదాయం వచ్చినట్లు ఆలయాధికారులు తెలియజేశారు అదేవిధంగా భక్తులకు స్వాములవారి దర్శనము విషయములో గాని తీర్థప్రసాదాలు విషయంలో గానీ ఎటువంటి ఇబ్బందులు కలపకుండా సకల ఏర్పాట్లు చేసినట్లు తెలియజేశారు ఇంతటి గణనీయమైన మహోత్తర కార్యక్రమాన్ని దిగ్విజయంగా నిర్వహించుటకు సహకరించిన ఆలయ సిబ్బంది అందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు

## సంక్రాంతి పండుగను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలి

### ఎస్పై రాజేష్ భోగి, సంక్రాంతి, కనుమ శుభాకాంక్షలు

బూర్గంపహాడ్ ,జనవరి 13,ప్రభాతవార్త:



మండల ప్రజలు సంక్రాంతి పండుగను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని ఎస్పై రాజేష్ అన్నారు. ప్రజలందరికీ భోగి సంక్రాంతి కనుమ శుభాకాంక్షలు తెలిపారు. ఊరు వెళ్లేవారు ముందుగా పోలీసులకు సమాచారం అందించాలని అన్నారు. అపరిచిత వ్యక్తులు, అనుమానిత వ్యక్తులు గ్రామాల్లో తిరుగుతున్నట్లయితే 100కు డయల్ చేసి సమాచారం ఇవ్వాలని సూచించారు . గాలిపటాలు ఎగురవేసే సమయంలో జాగ్రత్తలు పాటిస్తూ పండగను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని కోరారు. మండల ప్రజలందరికీ భోగి, సంక్రాంతి, కనుమ శుభాకాంక్షలు తెలిపారు.

## రామయ్య సేవలో ఏపీ టపాల శాఖ ఎంజీ

భద్రాచలం కల్చరల్ ప్రభాతవార్త:



భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి వారిని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందిన తపాలా శాఖ ఎంజి సుధీర్ బాబు కుటుంబ సమేతంగా ఆ సోమవారం దర్శించుకున్నారు. వీరికి ఆలయ అధికారులు అర్చకులు వేదమంతాలతో స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించారు అంతరాలయ దర్శనం అనంతరం లక్ష్మీతాయారు అమ్మవారి ఆలయంలో యాదవ్ ఆశీర్వచనం పలికి ప్రసాద్ తీర్థప్రసాదాలు అందజేశారు. సందర్భముగా తపల శాఖ జీఎం సుధీర్ బాబు మాట్లాడుతూ ఈరోజు శ్రీ సీతారామస్వామి వారి సన్నిధిలో కుటుంబ సమేతంగా దర్శించుకోవడం చాలా సంతోషకరంగా ఉందని రామాలయ అధికారులు అర్చకులేక పనితీరు చాలా బాగుందని అన్నారు. పేరుతోపాటు స్థానిక పోస్టల్ శాఖ అధికారులు పాల్గొన్నారు

## వైభవపేతంగా తాత గుడిలో రాపత్తు ఉత్సవం.

భద్రాచలం కల్చర ప్రభాతవార్త:



శ్రీ భద్రాచల సీతారామచంద్ర స్వామి వారి అధ్యయనోత్సవాల్లో భాగంగా ముక్కోటి ఏకాదశి ఉత్తర ద్వార దర్శనం అనంతరం నిర్వహించే రాపతోత్సవాల్లో భాగంగా నేడు సోమవారం స్థానిక తాతపూడి సెంటర్ నందు గల గోవిందరాజు స్వామి ఆలయంలో అత్యంత వైభవో పెట్టాంగా నిర్వహించారు. స్వామివారి ఆలయ సన్నిధానము నుండి మేళ తేలాలతో నృత్యాలతో ఊరేగింపుగా పల్లకిపై సీతా లక్ష్మణ సమేతంగా ఊరేగింపుగా రంగనాథ స్వామి అలంకరణలో గోవిందరాజులు స్వామి ఆలయానికి చేరుకొని కు, గోపాలకృష్ణ పూర్వీకుల పేరుమీద ప్రతి సంవత్సరం నిర్వహించే రాపతోత్సవం ఎంత భక్తిశ్రద్ధలతో వైభవోత్సగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక భక్తులు పాల్గొని తీర్థ ప్రసాదాలు సేకరించి తరించారు.

## పొంగులేటిని మర్యాదపూర్వకంగా కలిసిన మండల నాయకులు

బూర్గంపహాడ్ ,జనవరి 13,ప్రభాతవార్త:

రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని మండల నాయకులు ఆదివారం మర్యాదపూర్వకంగా కలిశారు. భోగి ,సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ పిఎసిఎస్ చైర్మన్ పోతిరెడ్డి వెంకటేశ్వర్ రెడ్డి మాజీ ఉపసర్పంచ్ పోతిరెడ్డి వెంకటేశ్వర్ రెడ్డి నాయకులు వెంకటేశ్వర్ రెడ్డి తదితరులు ఉన్నారు.

# పెట్రోల్ బంకును ప్రారంభించిన డిప్యూటీ సీఎం మలు



**బోనకల్, ప్రభాతవార్త :**

మండల పరిధిలోనే బ్రాహ్మణపల్లి గ్రామ సమీపంలో గల నూతనంగా ఏర్పాటు చేసిన నయారా పెట్రోల్ బంకును తెలంగాణ డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క సోమవారం ప్రారంభించారు. మధిర మండలం వెంకటాపురం గ్రామానికి చెందిన పరుచూరి హరినాథ్ బ్రాహ్మణపల్లి గ్రామ సమీపంలో నయారా నూతన పెట్రోల్ బంకును ఏర్పాటు చేశారు. ఈ బంకును సంక్రాంతి పండుగ సందర్భంగా డిప్యూటీ సీఎం ప్రారంభోత్సవం చేశారు. మొదటి పంపును డిప్యూటీ సీఎం ప్రారంభించారు. రెండవ పంపును తెలుగుదేశం రాష్ట్ర ఉపాధ్యక్షుడు వాసిరెడ్డి రామనాథం ప్రారంభించారు. బంకు కార్యాలయాన్ని కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా బంకు యజమాని పరుచూరి హరినాథ్ పెట్రోల్ బంక్ ప్రాముఖ్యతను మల్లు భట్టి విక్రమార్కకు వివరించారు. ఈ సందర్భంగా మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. బోనకల్ మండలంలో ప్రజలకు, రైతులకు అందుబాటులో ఉండే విధంగా మధిర రూటులో పెట్రోల్ బంకు ఏర్పాటు చేయటం అభినందనీయమన్నారు. మధిర రూటులో గల బోనకల్ మండల పరిధిలో గల గ్రామాల రైతులకు, ప్రజలకు మండల కేంద్రానికి వెళ్లకుండా వాళ్లకి దగ్గరలోనే పెట్రోల్ బంకు ఏర్పాటు చేయటం వలన ఇబ్బందులు తొలగిపోయాయన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కేంద్ర సహకార బ్యాంకు అధ్యక్షుడు దొండపాటి వెంకటేశ్వరరావు, మధిర వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ చావా రామకృష్ణ, టిపిసిసి సభ్యులు పైడిపల్లి కిషోర్ కుమార్ ,కాంగ్రెస్ మధిర, బోనకల్ మండల అధ్యక్షులు సూరంశెట్టి కిషోర్, కుమార్, గాలి దుర్గారావు, కలకోట సొసైటీ అధ్యక్షులు కర్నాటి రామకోటేశ్వరరావు, మండల కాంగ్రెస్ నాయకులు చేబ్రోలు వెంకటేశ్వర్లు, భుక్య బద్రు నాయక్, మారుపల్లి ప్రేమ్ కుమార్, ఎర్రం శెట్టి సుబ్బారావు, గూడ నరసయ్య శాస్త్రి, వివిధ గ్రామాలకు చెందిన కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## యువత సరైన మార్గంలో నడిచి

# ఉన్నత శిఖరాలను అధిరోహించాలి

**ఎర్రుపాలెం, జనవరి 13, ప్రభాతవార్త:**

యువతీయువకులు సరైన మార్గంలో నడిచి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని పలువురు వక్తలు పేర్కొన్నారు. మండల పరిధిలోని బంజర గ్రామంలో జాతీయ యువజన వారోత్సవాల్లో భాగంగా కిండ్లీ రూరల్ వెల్ఫేర్ సొసైటీ



ఆధ్వర్యంలో యువతకు వక్తృత్వ, ముగ్గుల




పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామి వివేకానందుని చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ వివేకానందుని జన్మదినోత్సవాన్ని జాతీయ యువజన దినోత్సవంగా పేర్కొనటం గొప్పవిషయమన్నారు. నేటి యువత చిన్న కారణాలకే పెద్ద నిర్ణయాలు తీసుకొని వారి జీవితాలను నాశనం చేసుకుంటున్నారన్నారు. యువత చెడు అలవాట్లకు లోనుకాకుండా ఉన్నత శిఖరాల వైపు వెళ్లేందుకు జ్ఞానాన్ని సంపాదించుకోవాలని సూచించారు. అనంతరం ముగ్గుల పోటీల విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షురాలు వి. అనూష, సభ్యులు



సత్యనారాయణ కనకవెల్లి, పుల్లారెడ్డి, బెజ్జం రమేష్, నాగరాజు, కృష్ణారెడ్డి, గ్రామస్థులు పాల్గొన్నారు.

# హడలెత్తిస్తున్న చైనా మాంజా...

**- వరుస సంఘటనలతో ఆందోళన చెందుతున్న జిల్లా ప్రజలు**

**- చైనా మాంజా నిషేదం లేనట్లేనా..**

**- జోరుగా విక్రయాలు చేస్తున్న వ్యాపారస్తులు**

**- చైనా మాంజాతో బాలుడికి తీవ్ర గాయాలు**

**కొత్తగూడెం క్రైం, - ప్రభాతవార్త:**

పతంగుల సరదా... ఇప్పుడు అందరినీ భయపెట్టిస్తోంది. చైనా మాంజా అంటే పరిగెత్తుకుంటూ వెళ్లి కొనుగోలు చేసే వారంతా ఇప్పుడు కొనాలంటే భయాందోళన చెందుతున్నారు... వరుస సంఘటనలు జరుగుతుండటంతో జిల్లా ప్రజలు భయాందోళన చెందుతున్నారు. సంక్రాంతి పండుగ సందర్భంగా పతంగుల సందడి మరీ ఎక్కువగా ఉంటుంది. ఇదే అదునుగా చేసుకొని వ్యాపారస్తులు నిషేదిత చైనా మాంజాను జోరుగా విక్రయిస్తున్నారు. గుట్టు చప్పుడు కాకుండా విక్రయిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. వరుస సంఘటనలు జరుగుతున్నా కానీ అధికారులు ఎందుకు చర్యలు



తీసుకోవడం లేదంటూ ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఈ జనవరి నెలలో వరుసగా మూడు సంఘటనలు చోటు చేసుకోవడంతో జిల్లా ప్రజలు చైనా మాంజా అంటే మరింత భయపడాల్సిన పరిస్థితి నెలకొంది. అసలు చైనా మాంజా కొనుగోలు చేయాలంటే జంకుతున్నారు.

**- చైనా మాంజాతో బాలుడికి తీవ్ర గాయాలు**

మున్సిపాలిటీ పరిధిలోని చిట్టిరామవరం తండాకు చెందిన ఏడవ తరగతి విద్యార్థి బదావత్ తమన్ తన సోదరుడితో రామవరం వెళ్లి తిరిగి



చిట్టిరామవరం తండాకు వస్తున్నాడు. ఈ క్రమంలో చిట్టిరామవరం తండా వద్దకు రాగానే మాంజా దారం కాలుకు తగలడంతో తమన్ కాలులోకి మూడంగుళాల లోతు కోసుకుపోయింది. దీంతో ఒక్కసారిగా తమన్ లబోదిబోమన్నాడు. ఇది చూసిన వారంతా షాక్ అయ్యారు. వెంటనే కుటుంబ సభ్యులు తమన్‌ను కొత్తగూడెంలోని ప్రభుత్వ ఆస్పత్రికి తరలించి చికిత్స చేయిస్తున్నారు. వరుస సంఘటనలు జరుగుతున్నా కానీ అధికారులు ఎందుకు చైనా మాంజా విక్రయాలపై చర్యలు తీసుకోవడం లేదంటూ ప్రజలు ప్రశ్నిస్తున్నారు.

## బైకు అదుపుతప్పి యువకుడి మృతి

**టేకులపల్లి, ప్రభాతవార్త :**

టేకులపల్లి మండలం మొట్టగూడెం గ్రామానికి చెందిన ఓ యువకుడు టేకులపల్లి మండలంలో మృతి చెందిన సంఘటన సోమవారం చోటుచేసుకుంది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం.... టేకులపల్లి మండల కేంద్రానికి వస్తుండగా బోడు పోలీస్ స్టేషన్ పరిధిలోని కారేపల్లి తండ గ్రామ సమీపంలో బైకు అదుపుతప్పడంతో టేకులపల్లి మండలంలోని మోట్లగూడెం గ్రామానికి చెందిన ఈసం రోహిత్ యువకుడు మృతి చెందాడు. బోడు పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని దర్యాప్తు చేస్తున్నారు




మధిర, బోనకల్, చింతకాని, ఎర్రుపాలెం, ముదిగొండ

## సొంత ఖర్చులతో రహదారిపై కంప తొలగింపు



**మధిర జనవరి 13 ప్రభాతవార్త**

మధిర మున్సిపాలిటీ పరిధిలోని పట్టణ శివారు నుండి మడుపల్లి గ్రామ శివారు వరకు అన రహదారికి ఇరువైపులా కంపచెట్లను తొలగించే పనులను గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు శీలంనర్సిరెడ్డి ఆధ్వర్యంలో సోమవారం చేపట్టారు. కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి వేమిరెడ్డి శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో ఈ పనులను సొంత ఖర్చులతో చేపట్టారు. జెసిబి తో ఈ పనులను ప్రారంభించిన వేమిరెడ్డి మాట్లాడుతూ ఆర్ అండ్ బి రహదారికి ఇరువైపులా ఉన్న కంపచెట్లతో ఈ రహదారిపై ప్రయాణించే వాహనదారులకు ప్రజలకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని అన్నారు. నర్సిరెడ్డి స్వ ఖర్చులతో రహదారి మరమ్మత్తులను చేపట్టేందుకు ముందుకు రావడం అభినందనీయమన్నారు. రహదారికిఇరువైపుల ఉన్న ముళ్ళ చెట్లను చెట్లతో పాటు తాత్కాలికంగా రహదారి మరమ్మతులను కూడా చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మడుపల్లి గ్రామ పెద్దలు నాయకులు పాల్గొన్నారు.

## స్థానిక ఎన్నికల్లో సత్తా చాటాలి.

### బీజేపి మండల అధ్యక్షురాలు తాళ్లూరి మోనిక



**బోనకల్, ప్రభాతవార్త:**

త్వరలో జరగనున్న స్థానిక ఎన్నికల్లో బిజెపి సత్తా చాటాలని ఆ పార్టీ మండల అధ్యక్షురాలు తాళ్లూరి మోనిక అన్నారు. మండల కేంద్రంలో రాష్ట్ర నాయకులు బోళ్ళ బిక్షపతి అధ్యక్షతన సోమవారం జరిగిన పార్టీ సన్నాహక సమావేశంలో ఆమె మాట్లాడుతూ స్థానిక ఎన్నికల సమరానికి గ్రామస్థాయిలో ఉన్న బూత్ కమిటీ సభ్యులు కార్యకర్తలు సన్నద్ధంగా ఉండాలని కోరారు. పార్టీ మండల అధ్యక్షురాలుగా మహిళకు స్థానం కల్పిస్తూ తనను మండల అధ్యక్షురాలుగా నియమించిన జిల్లా అధ్యక్షులు గల్లా సత్యనారాయణ, తనకు సహకరించిన జిల్లా, మండల నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. అందరి సహాయ సహకారాలతో పార్టీ బలోపేతానికి మరింత కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు తాళ్లూరు సురేష్ , ఓబీసీ మోర్చా జిల్లా కార్యదర్శి జంపాల రవి, పార్టీ సీనియర్ నాయకులు మందపల్లి పాపారావు, రంగయ్య శాస్త్రి, బీజేవైఎం మండల అధ్యక్షులు కాలసాని పరశురాం, డివి రామారావు, బోయినపల్లి కృష్ణ, దారెల్లి కిషోర్, డి సురేష్, కిషోర్ పాల్గొన్నారు.

## కోడి పందాల స్థావరాలపై దాడి..

**టేకులపల్లి, ప్రభాతవార్త:**

మండలంలోని మోట్ల గూడెం గ్రామ సమీపంలో కొందరు కోడి పందాలు నిర్వహిస్తున్న స్థావరాలపై సోమవారం దాడులు చేశారు. బోడు పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం. మోట్ల గూడెం గ్రామ శివారులో కోడి పందాలు నిర్వహిస్తున్న స్థావరాలపై దాడులు చేశారు. ఈ క్రమంలో 59వేల నగదు, ఎనిమిది మంది, 18 కోళ్లు, 8 ఫోన్లో స్వాధీనం, చేశారు. కోడిపందాలు నిర్వహిస్తున్న వారిపై స్టేషన్లో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై శ్రీకాంత్ తెలిపారు.




## ముగ్గులపోటీలు

మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 13 :



మణుగూరు పట్టణం కుంకుడుచెట్లగుంపు గ్రామ యూత్ ఆధ్వర్యంలో మంగళవారం సంక్రాంతి పండుగ సందర్భంగా మహిళలకు ముగ్గులపోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో గెలుపొందిన ప్రథమ విజేతకు ఆదివాసీ సంక్షేమ పరిషత్ సంఘం ఆధ్వర్యంలో బహుమతి అందజేశారు. ద్వితీయ, తృతీయ బహుమతులు పొందిన విజేతలకు గ్రామ యూత్ ఆధ్వర్యంలో బహుమతులు అందజేయడంతో పాటు పోటీల్లో పాల్గొన్న ప్రతి మహిళకు బహుమతులు అందజేసినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో సోలం మల్లయ్య, పాయం వెంకన్న, గనెబోయిన బోడయ్య, ముత్తయ్య, నాగేశ్వరరావు, రవికుమార్, సోలం హరిశంకర్, రమేష్, సంపత్, తరుణ్, శేఖర్, లావణ్య, నాగమణి, విజయ, సుజాత, విజయకుమారి తదితరులు పాల్గొన్నారు.

## మణుగూరులో పోలీసుల తనిఖీలు

మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 13 :



మణుగూరు పట్టణంలో పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో మంగళవారం విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు. మణుగూరు పట్టణంలోకి వచ్చివెళ్లే వాహనాలను నిలిపి ధృవపత్రాలు పరిశీలించారు. ప్రతిఒక్కరు ఖచ్చితంగా హెల్మెట్ ధరించాలని, ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని మణుగూరు సీఐ ఎస్.సతీష్‌కుమార్ వాహనదారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీస్‌సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి మాల ఉద్యోగుల సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ

మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 13:

సింగరేణి సంస్థ మణుగూరుఏరియా మాల ఉద్యోగుల సంఘం 2025న్యూఇయర్ క్యాలెండర్‌ను సోమవారం స్థానిక జీఎం కార్యాలయంలో ఏరియా జీఎం దుర్గం రామచందర్ చేతులమీదుగా ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మాల ఉద్యోగులందరూ సింగరేణి సంస్థ అభివృద్ధికి తోడ్పాటును అందజేయాలని, బొగ్గు ఉత్పత్తి కోసం పాటుపడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఎస్వోటూ జీఎం డి.శ్యాంసుందర్, డిజీఎం(ఐఈడీ) కె.వెంకట్రావు, డీజీఎం(పర్సనల్) ఎస్.రమేష్, ఏఎస్‌వో డి. వెంకట రామారావు, సీఎంవోఏఐ ఏరియా వైస్ ప్రెసిడెంట్ జి.కళ్యాణ్‌రామ్, క్రాంతి, బి.రాజలింగు, వి.జాన్, ఎం.సంజీవరావు, బి.వెంకటరత్న,నాగరాజు,ప్రవీణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# నేడు సంక్రాంతి

**-ఇళ్ల ముందు సంక్రాంతి రంగవల్లులు**

**-ఆనందోత్సాహాలతో భోగి మంటలు**

మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 13 :

మండలంలోని ప్రజలు మంగళవారం సంక్రాంతి పండుగ ఘనంగా జరుపుకోనున్నారు. ఇప్పటికే మండలంలోని అన్ని గ్రామాల్లో సంక్రాంతి శోభ నెలకొంది. ఆయా గ్రామాల పండుగ హడావుడితో మూడు రోజులుగా సందడిగా మారాయి. ఆడపడుచుల, అల్లుళ్ళ రాకతో ఇళ్లు కళకళలాడుతూన్నయి. ఇప్పటికే ఇతర ప్రాంతాల్లో ఉద్యోగాలు చేసేవారు, బంధువులు గ్రామాల్లోకి చేరుకున్నారు. వివిధ ప్రాంతాల నుంచి పిల్లలు, పెద్దలు మైదానానికి చేరుకు పతంగులు ఎగురవేశారు. అన్ని ఇళ్లల్లో అరిసెలు, సకినాలు, జంతికలు, చక్రాలు అన్ని రకాల పిండివంటలు తయారు చేసే



పనిలో మహిళలు బిజీ బిజీగా ఉన్నారు. ఇళ్ల ముందు అందమైన ముగ్గులు వేసేందుకు అన్ని రకాల రంగులు సిద్దం చేసుకుంటున్నారు. మండలంలోని ప్రజలు సోమవారం భోగి పండగ ఘనంగా జరుపుకున్నారు. అందమైన ముగ్గులు వేసి రంగులు నింపారు. పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మణుగూరులోని తన ఇంటివద్ద భోగి వేడుకలు ఘనంగా నిర్వహించారు. కుటుంబసమేతంగా భోగి కార్యక్రమంలో పాల్గొని ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. పినపాక నియోజకవర్గ ప్రజలందరి జీవితాల్లో నూతన వెలుగులు నింపాలని, అందరూ సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండేలా జీవించాలని ఆయన కోరుకున్నారు.

## సంస్కృతి సాంప్రదాయాలను కాపాడుకోవాలి

**సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి. అయోధ్య**

మణుగూరు ,ప్రభాతవార్త , జనవరి 13:



ప్రతి ఒక్కరు సంస్క ృతి సాంప్రదాయాలను కాపాడుకునేందుకు పాటుపడాలని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బొల్లోజు అయోధ్య అన్నారు. ఆయన సోమవారం మణుగూరు మండలం రామానుజవరం గ్రామం సర్దార్ భగత్ సింగ్ మైదానంలో నిర్వహించిన ముగ్గుల పోటీల్లో ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు .సంక్రాంతి పండుగ సందర్భంగా మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించడం అభినందనీయమని అన్నారు .అనంతరం ఈ పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బాడిస సతీష్, మాజీ ఎంపీపీ ఎడా రమేష్, మాజీ ఎంపిటిసి సభ్యులు కామిశెట్టి రామారావు,పాయం లక్ష్మయ్య ,సాధిని సహదేవ్, నోముల రవి ,మేకపోతు నరసింహారావు ,శ్రీను సీతయ్య ,నరసయ్య సాంబ, ముత్తయ్య, భాస్కర్ ,రాజేష్ , సరిత, వనిత ,నిర్మల ,విజయలక్ష్మి, లహరి, ఇంద్రజ తదితరులు పాల్గొన్నారు.

## డోర్నకల్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిని సన్మానించిన గొల్లపల్లి

అశ్వాపురం, జనవరి 13, ప్రభాతవార్త.



మహబూబాద్ జిల్లా డోర్నకల్ నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు శాగంటి సందీప్ ను సోమవారం చిన్న గూడూరు విసంపల్లి గ్రామంలో , అశ్వాపురం మండల కాంగ్రెస్ పార్టీ యూత్ ఉపాధ్యక్షుడు గొల్లపల్లి నరేష్ కుమార్ మర్యాదపూర్వకంగా కలిసి, శుభాకాంక్షలు తెలియజేసి, శాలువాతో ఘనంగా సన్మానించారు. అధ్యక్షుడునియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా గెలిచిన శాగంటి సందీప్ ని వారి స్వగృహం నందు మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా శాలువాతో సన్మానించారు.ఈ సందర్భంగా డోర్నకల్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ మాట్లాడుతూ,నా మీద ఉ న్న నమ్మకాన్ని వమ్ము చేయనని, యువత మత్తుకు బానిసలుగా మారకుండ, క్రీడలను ప్రోత్స హించడంలో నా వంతు పాత్ర పోషిస్తానని, యువతకు ఉద్యోగావకాశాలపై దృష్టి సారిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ నాయకులు కనకం నివాస్,మహంకాళి సాయి,కాంచనపల్లి చైతన్య,కంచనపల్లి వినయ్ ,అరుణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

## దిశ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు

అశ్వాపురం, జనవరి 13, ప్రభాతవార్త.



సంక్రాంతి పండుగ అంటేనే గ్రామాల్లో మహిళలు అందమైన రంగవల్లుల పోటీలలో పాల్గొని వీధులలో ముగ్గులు వేసి సంతోషంగా గడుపుతారని ఐటీసీ పి ఎస్ పి డి బిఆర్ టి యు అధ్యక్షుడు సానుకొమ్ము శంకర్ రెడ్డి అన్నారు. సోమవారం మండల పరిధిలోని చింతిర్యాల క్రాస్ రోడ్డు గ్రామంలో దిశ ప్రొటెక్షన్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో మహిళలకు నిర్వహించిన ముగ్గుల పోటీలలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. దిశ ఆధ్వర్యంలో ఈ పోటీలను నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు. దిశ కమిటీ సభ్యులతో స్నేహ సంబంధాలు ఉన్నాయని, గతంలో అనేక మార్లు ఈ పోటీలలో పాల్గొని విజేతలను ఎంపిక చేయడం జరిగిందన్నారు. ఇప్పుడు కూడా తనను ఆహ్వానించి ముగ్గుల పోటీల్లో పాల్గొన్న విజేతలను ఎంపిక చేయడం ఆనందంగా ఉందన్నారు. దిశ ప్రొటెక్షన్ ఆధ్వర్యంలో మరిన్ని సేవా కార్యక్రమాలతో పాటు, మహిళలకు ఉపయోగపడే మరిన్ని కార్యక్రమాలు చేపట్టాలని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. అనంతరం గెలుపొందిన విజేతలకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఐటిసి పి ఎస్ పిడి బి ఆర్ టి యు కార్యదర్శి షేక్ అజీమ్, కోమటిరెడ్డి రాజశేఖర్ రెడ్డి, గద్దల నాగేశ్వరరావు, గద్దల రామకృష్ణ, దిశ కమిటీ నాయకులు మద్దెల అన్నపూర్ణ, తోటమల్ల నిర్మల, కాలువ వనజాక్షి పాల్గొన్నారు.

## ఘనంగా సంక్రాంతి సంబరాలు

పినపాక ప్రభాత వార్త, జనవరి 13.



సంక్రాంతి పండుగ సందర్భంగా మండల వ్యాప్తంగా ప్రజలు సోమవారం భోగి వేడుకలను ఘనంగా నిర్వహించారు. తెల్లవారుజామునే భోగి మంటలు వేసుకొని ఇప్పటివరకు గడిచిన తమ జీవితంలో చెడు తొలగిపోవాలని, భవిష్యత్తు అంతా మంచి జరగాలని కోరుకుంటూ భోగి వేడుకలను జరుపుకున్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలకు,విద్యార్థులకు విద్యాబుద్ధులు కలగాలని వారి భవిష్యత్తు మంచిగా ఉండాలని భోగి పండ్లను తలపై పోసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పండుగ వాతావరణంతో ప్రధాన వ్యాపార సముదాయాలు వినియోగదారులతో కిటకిటలాడయి. కుటుంబ సభ్యులంతా కలిసి సరదాగా గడుపుకున్నారు. మహిళలు ఇంటి ముంగిట ముగ్గులతో, పిండివంటలతో రోజంతా ఖాళీ లేకుండా గడిపారు. సంక్రాంతి పండుగ సందర్భంగా దూరపు బంధువులందరూ ఒకచోట చేరి గ్రామాల్లో పచ్చని వాతావరణం లో సరదాగా గడిపారు. సంక్రాంతి సెలవులో నేపద్యంలో పిల్లలు, యువత ఉత్సా హంగా గాలిపటాలను ఎగరేస్తూ సరదాగా గడిపారు.

## బిజెపి మండల అధ్యక్షునిగా శంభు నాయక్





**టేకులపల్లి, ప్రభాతవార్త:**
టేకులపల్లి బిజెపి పార్టీ మండల అధ్యక్షునిగా శంభు నాయక్ ను ఎన్నుకున్నట్లు బిజెపి సెల్ టీచర్ జిల్లా కన్వీనర్ విహతి రామ్ నాయక్, మండల మాజీ అధ్యక్షులు ధరావత్ బాలాజీ నాయకులు తెలిపారు. సోమవారం ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. శంభు నాయక్ ను బిజెపి రాష్ట్ర అధ్యక్షులు గంగారపు కిషన్ రెడ్డి, మాజీ జిల్లా అధ్యక్షులు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి, మనోహర్ బాబు, జిల్లా అధ్యక్షులు రంగా కిరణ్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సామెతల్లో మూడోసారి అధికారుల వచ్చిన తర్వాత పేద ప్రజలకు అనేక సంక్షేమ పథకాలు అమలు చేయడం జరిగిందని జిపిఎన్ఎల్ ఎం మిత్ర ఆవాస్ యోజన జ్యోతి తదితర సంక్షేమ పథకాలు అమలు చేశారని తెలిపారు. రానున్న ఉపాధ్యాయ ఎమ్మెల్సీ నల్గొండ వరంగల్ ఖమ్మం అభ్యర్థి పులి సర్వత్ తమ రెడ్డి మొదటి ప్రధానితో ఓటు వేసి గెలిపించాలని కోరారు. మండల అధ్యక్షుడిగా శంభు నాయక్ ఎన్నుకోవడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా శంభు నాయక్ మాట్లాడుతూ శక్తి వంచన లేకుండా పార్టీ అభివృద్ధికి కార్యకర్తలను రాబోయే స్థానిక ఎలక్షన్లో బిజెపి పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యవర్గ సభ్యులు గొగ్గిల వెంకటేశ్వర్లు, ఓబిసి మూర్చ జమాల్, సురేష్, నరేష్, అప్పారావు, నవీన్, బాల, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

## పంట కాలువ.. మన బాధ్యత..

**- రైతులంతా ఏకమయ్యారు... జక్కంపూడి సహకరించారు...**



**తల్లాడ, జనవరి 13, ప్రభాతవార్త**
వ్యవసాయాన్నే నమ్ముకున్న రైతులు ఏకమయ్యారు. తమ శ్రమలో ఈ సమస్య అంత పెద్దది కాదనుకున్నారు. ఈ ఏడాది పండిన పంటకు బోనస్కూడా వచ్చింది. మన పంట కాలువ మన బాధ్యతగా భావించిన రైతులు తాము సహకరిస్తామని చెప్పగా రైతుబాంధవుడు దివంగత జక్కంపూడి కృష్ణమూర్తి తనయుడు చైన్ జేసిబి ఏర్పాటు చేయడంతో అడవిలా ఉన్న కాలువ అందంగా తయారుచేయడం కోసం నడుం బిగించారు. కాలువలో గుర్రపు డెక్క, పిచ్చి చెట్లతో అధ్వాన్నంగా ఉండగా తెలగారం మైనర్ కాలువ గత ఐదు సంవత్సరాల నుండి పట్టించుకున్న నాధుడే కరువవడంతో విషయాన్ని వ్యవసాయశాఖా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దృష్టికి కొందరు తీసుకెళ్ళగా వారి ఆదేశాలతో జక్కంపూడి తనయుడు కిషోర్ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. సిరిపురం మేజర్ నుండి తెలగారం మైనర్ పరిధిలోని బిల్లుపాడు, అంజనాపురం, తెలగారం, గాంధీనగర్ తండా గ్రామాలకు చెందిన రైతుల భూములు దాదాపు వెయ్యి ఎకరాలు సాగుచేస్తారు. కాలువలో డెక్క పేరుకుపోయి నీళ్ళు వచ్చే పరిస్థితి లేకపోవడంతో రైతులు కొంత ఆర్థిక సహకారం అందించగా కిషోర్ తన తండ్రి స్మారకార్థం చైన్ మెషిన్ను మూడు రోజుల పాటు సమకూర్చేందుకు ముందుకు రావడంతో పాటు సంక్రాంతి పండుగను పురస్కరించుకుని పని ప్రారంభించగా మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కాపా సుధాకర్, మారెళ్ళ మల్లిఖార్జునరావులు హాజరైనారు. తెలగారం మైనర్ పనులు ప్రారంభించారనే వార్త తెలియగానే బిల్లుపాడు, అన్నారుగూడెం రైతులు హాజరు కాగా, వారి ముఖాల్లో చిరునవ్వు కనిపించింది. ఈ సందర్భంగా కిషోర్, సుధాకర్, మల్లిఖార్జునరావులు మాట్లాడుతూ సమిష్టి నిర్ణయంతో కాలువ పనులు జరుగుతుండటంతో రైతుల్లో ఆనందం వెల్లివిరుస్తుందని, రైతులు తలచుకుంటే ఏదైనా చేయగలరనే విషయాన్ని ప్రజలు గ్రహించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎల్లంకి వెంకటయ్య, షేక్ జమాల్, తూము మల్లిఖార్జునరావు, జక్కంపూడి రమేష్, మీరా ఖాన్ పాల్గొన్నారు.



## ఇఫ్టుల విలీనంతో ఉద్యమాలు మరింత బలోపేతం

**ఇల్లెందు అర్బన్, ప్రభాతవార్త :**




బలమైన విప్లవ కార్మికో ద్యమ నిర్మాణం,విస్తరణకై జనవరి 18న కొత్తగూడెం లో నిర్వహించే ఇఫ్టు ల విలీనా సభను జయప్రదం చేయాలని కోరుతూ ముద్రించిన ప్రచార వాల్ పోస్టర్లను సోమవారం ఇల్లందు సి హెచ్ పి రైల్వే గేట్ దగ్గర కోల్ ట్రాన్స్పోర్ట్ కార్మికులతో పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తెలంగాణ ప్రగతిశీల ఆటో మోటార్ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు తోడేటి నాగేశ్వరరావు,తెలంగాణ మోటర్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లీదీ. రాసుద్దిన్, ఐ ఎఫ్ టి యు జిల్లా ప్రధాన కార్యదర్శి కొక్కు సారంగపాణి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం 44 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్ లుగా కుదించి కార్మిక హక్కులను కాల రాస్తుందని విమర్శించారు. ప్రభుత్వరంగ పరిశ్రమల పరిరక్షణకై ఉద్యమించాలని, ప్రైవేటీకరణ,కార్పొ రేటికరణ విధానాలను ప్రతిఘటించాలని కార్మికులకు పిలుపునిచ్చారు.జనవరి 18న కొత్తగూడెం క్లబ్లో నిర్వహించే ఐఎఫ్టియు ల విలీన సభ,ర్యాలీకి కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. మోటర్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు డి.మోహన్ రావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో నాయకులు మోరే వెంకటేశ్వర్లు, పి.రమేష్,విజయ్, చిరంజీవి, చారి,ఆకాష్,బాలు తదితరులు పాల్గొంటున్నారు.

## ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు : కోరం

**ఇల్లందు అర్బన్, ప్రభాతవార్త :**



ఇల్లందు నియోజకవర్గ ప్రజలందరికీ ఇల్లందు నియోజకవర్గ శాసనసభ్యులు కోరం కనకయ్య సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రజలందరూ ఆనందంతో కుటుంబ సమేతంగా సంక్రాంతి పండగ ప్రతి ఒక్కరి జీవితాల్లో నూతన కాంతులు తీసుకురావాలని కోరారు, ఈ సంక్రాంతి పండగ ప్రజల జీవితంలో నిత్యం ఆనందోత్సవాలు నింపాలని కోరారు.

## 19న జరిగే మున్సిపల్ రాష్ట్ర మహాసభలపై తరలిరండి




**ఇల్లెందు అర్బన్, ప్రభాతవార్త :**
ఇల్లందు, ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా, టియుసిఐ(అనుబంధ) సంఘం తెలంగాణ ప్రగతిశీల మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర రెండో మహాసభ మహబూబాబాద్ లో జరుగుతుందని మహా సభను జయప్రదం చేయాలని జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ యాకుబ్ షావలి కోరారు . సోమవారం మున్సిపల్ కార్యాలయం మస్టర్ అడ్డ వద్ద జరిగిన సమావేశంలో మాట్లాడుతూ గత ప్రభుత్వం పిఆర్ సి కమిటీ నివేదిక ప్రకారం మున్సిపల్ కార్మికులకు 26 వేల రూపాయలు ఇవ్వాల్సి ఉండగా కేవలం 15,600 రూపాయలు ఇచ్చి చేతులు దులుపుకున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు హామీ ఇచ్చిందన్నారు. వెంటనే హామీలు అమలు చేయాలన్నారు. మహాసభలో మున్సిపల్ కార్మికుల జీతాల మీద చర్చించి భవిష్యత్ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు అమలు కోసం ఉద్యమ కార్యాచరణ రూపొందించేందుకు మున్సిపల్ కార్మికులు మహాసభకు తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏరియా కార్యదర్శి మల్లెల వెంకటేశ్వర్లు. నాయిని కృష్ణ, విక్రమ్ వెంకన్న కుమార్, శ్రీధర్ భారతి భూలక్ష్మి ఉమా మంగమ్మా భాగ్యమ్మ కృష్ణవేణి రాజేశ్వరి అనిల్ రాములు నాగరాజు తదితరులు పాల్గొన్నారు.




## ఇల్లెందు, గుండాల, టేకులపల్లి

## ఎస్సీ సెల్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు

**ఇల్లెందు అర్బన్, ప్రభాతవార్త**



సంక్రాంతి పండుగను పురస్కరించుకొని ఇల్లందు పట్టణంలోని 16 వార్డులో ఎస్సీ సెల్ టౌన్ ప్రెసిడెంట్ లింగంపల్లి శీను ఆధ్వర్యంలో ఘనంగా ముగ్గుల పోటీ నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా టిపిసిసి మాజీ ఎక్స్ నెంబర్ ఎస్కే జానీ హాజరై, ముగ్గుల పోటీలో గెలుపొందిన వారికి ప్రథమ, ద్వితీయ, తృతీయ, బహుమతులు అందజేశారు. ఈ యొక్క కార్యక్రమంలో 16 వార్డు సభ్యులు మాట్ల శ్రీను, రాచపల్లి శ్రీను, ఎల్ నరేందర్, వీధుల ముత్తయ్య , గారు పాల్గొన్నారు

## లక్కీ డిపి విజేతకు మడత స్కూటీ అందజేత.




**ఇల్లెందు అర్బన్, ప్రభాతవార్త :**
ఇల్లందు యూత్ వారి ఆధ్వర్యంలో నూతన సంవత్సరం2025 మరియు సంక్రాంతి పండుగను ఉద్దేశించి శ్రీ వెంకటేశ్వర లక్కీ డీప్ కార్యక్రమం నిర్వహించారు . ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మున్సిపల్ మాజీ చైర్పర్సన్ మడత వెంకట్ గౌడ్ ముఖ్య విచ్చేసి మొదటి బహుమతి స్కూటీని గెలిచిన విజేతకు అందజేసి శుభాకాంక్షలు అందజేశారు. ఈ సందర్భంగా వెంకట్ గౌడ్ మాట్లాడుతూ నేటి యువత దుర అలవాట్లకు దూరంగా ఉంటూ ఆరోగ్యాన్ని పెంపొందించుకోవాలని. సంక్రాంతి లాంటి పండుగలకు ఇటువంటి ఎన్నో కార్యక్రమాలు చేపట్టాలని యువత గంజాయి మరియు మద్యం లాంటి చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని యువతకు చక్కటి సందేశాన్ని ఇస్తూ యువత వ్యాయామ క్రీడల పట్ల శ్రద్ధ వహించాలని అన్నారు. మనకు ఉన్నటువంటి ఫారెస్ట్ ప్లే గ్రౌండ్ను తిరిగి మళ్లీ క్రీడా మైదానంగా మార్చుటకు తన వంతు కృషిచేసి ఆ యొక్క గ్రౌండ్ అభివృద్ధికి పాటుపడతానని పేద క్రీడాకారులకు అండగా ఉంటానని హామీ ఇచ్చారు. అంతేకాకుండా వచ్చే సంవత్సరం దసరా వేడుకల కొరకు ఫారెస్ట్ ప్లే గ్రౌండ్ తిరిగి సాధిస్తానని హామీ ఇచ్చారు. అంతేకాక ముందు ముందు నిరుద్యోగ యువత ఉపాధి కొరకు తన వంతు కృషి చేస్తానని అన్నారు.

## సృజనాత్మకతను వెలికి తీసేందుకు ముగ్గుల పోటీలు

**మిర్యాలగూడ, జనవరి 13 ప్రభాతవార్త**
మిర్యాలగూడ మండలం యాద్గార్పల్లిలోని గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద సోమవారం సంక్రాంతి ముగ్గుల పోటీలు నిర్వహించారు. విజేతలకు మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్అర్) సతీమణి బత్తుల మాధవి చేతులమీదుగా బహుమతులనుఅందజేశారు. ఈ సందర్భంగా అమె మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించినప్పుడే గ్రామాలు, పట్టణాలు అభివృద్ధి చెందుతాయన్నారు. మహిళల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీసేందుకు ఈ ముగ్గుల పోటీలు ఎంతో దోహదపడుతాయన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు గాయ ఉపేందర్రెడ్డి, మాజీ ఎంపిటిసి గాయం రజితఉపేందర్రెడ్డి,మాజీ ఎంపిటిసి అప్పనబోయిన వెంకటమ్మ, మాజీ సర్పంచ్ జొన్నలగడ్డ శ్రీనివాస్రెడ్డి పాల్గొన్నారు.

## ఆర్యవైశ్య సంఘం, వాసవిక్లబ్‌ల ఆధ్వర్యంలో ముగ్గల పోటీలు



*దమ్మపేట, జనవరి 13 ప్రభాతవార్త:*

భోగి, సంక్రాంతి పండుగలను పురష్కరించుకొని స్థానిక గాంధీ బొమ్మ సెంటర్‌లో ఆర్యవైశ్య సంఘం, వాసవిక్లబ్ గ్రేటర్ ఆధ్వర్యంలో సోమవారం ముగ్గుల పోటీలను నిర్వహించారు. కాగా ఈ ముగ్గుల పోటీల్లో పలువురు మహిళలు పాల్గొని ఆకర్షణీయమైన ముగ్గులను వేశారు. కాగా ప్రథమ



బహుమతి రూ.5,116లను మాజీ జెడ్పీటిసి పైడి వెంకటేశ్వరరావు, ద్వితియ బహుమతి రూ.3,116మాజీ ఉపసర్పంచ్ దారా యుగంధర్, తృతీయ బహుమతి రూ.2,116లను మాజీ వైస్ ఎంపిపి దారా మల్లిఖార్జునరావులు స్పాన్సర్ చేయగా ప్రథమ బహుమతి ప్రభావతి, ద్వితియ బహుమతి ధన్విక, తృతీయ బహుమతి నవ్యలు



దక్కించుకున్నారు. ఇదిలా ఉండగా 15 మందికి కన్సులేషన్ బహుమతులను మాడ లక్ష్మినారాయణ, జంగాల సర్వేశ్వరరావులు అందజేశ్శారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు పసుమర్తి రామభద్రం, దారా ప్రసాద్, వాసవిక్లబ్ అధ్యక్షులు మండవల్లి సురేష్, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## అంజనాపురంలో బహుమతులు ప్రదానం

*తల్లాడ, జనవరి 13, ప్రభాతవార్త*



సంక్రాంతి పండుగ అంటే ముగ్గులో మిళితమైన ఆట అని అంజనాపురం ఎంపిటిసి కొమ్మినేని విద్యాసాగర్, మాజీ సర్పంచ్ కొమ్మినేని విద్యాసాగర్, ఉప సర్పంచ్ పులి కృష్ణయ్య అన్నారు. సంక్రాంతిని పురస్కరించుకుని సోమవారం గురిజాల రామారావు, బండారుపల్లి రామారావు, కేతినేని చలమయ్య ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించగా బహుమతి ప్రధానోత్సవ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ గెలుపోటములను మహిళలు హుందాగా స్వీకరించాలని కోరారు. మొదటి బహుమతి కొమ్మినేని బ్రదర్స్, రెండవ బహుమతి గురిజాల వెంకటయ్య స్పాన్సర్స్ చేయగా, న్యాయ నిర్ణేతగా శీలం ఫకీరమ్మ వ్యవహరించగా, కార్యక్రమంలో సిపిఎం మధిర డివిజన్ కార్యదర్శి శీలం సత్యనారాయణరెడ్డి, సాయిన్ని ప్రకాశరావు, కేతినేని వీరయ్య పాల్గొన్నారు.

## ఆరు గ్యారెంటీల హామీలను భోగిమంటల్లో వేసి బిఆర్ఎస్ నిరసన



*అశ్వారావుపేట రూరల్, జనవరి 13 ప్రభాతవార్త:*

తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీల హామీలకు సంబంధించిన ప్రతులను బిఆర్ఎస్ నాయకులు భోగిమంటల్లో వేసి నిరసన తెలిపారు. సోమవారం జరిగిన ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ అమలు కాని హామీలు ఇచ్చిన అదికారంలోకి వచ్చాక అన్ని హామీలకు పంగనామం పెడుతూ రాష్ట్రంలో రాక్షస పాలన నడుపుతున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి సిగ్గు రావాలని అన్నారు. అందుకే అమలు కానీ హామీల పత్రాలను భోగిమంటల్లో వేసి నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు యుఎస్ ప్రకాషరావు, మోటూరి మోహన్, సత్యవరపు సంపూర్ణ తదితరులు పాల్గొన్నారు.

## దమ్మపేటలో భోగి వేడుకలు



*దమ్మపేట, జనవరి 13 ప్రభాతవార్త*

మండల కేంద్రం దమ్మపేటతో పాటు మండల వ్యాప్తంగా పలు గ్రామాల్లో సోమవారం భోగి వేడుకలు ఘనంగా జరిపారు. తెల్లవారుఝామున 4గంటల సమయం నుండే పలు వీధుల్లో, ఇళ్ళ వద్ద భోగి పర్వదినాన్ని పురష్కరించుకొని భోగిమంటలు వేశారు. యువత ప్రధాన సెంటర్‌లో భోగి మంటలు వేసి ఉత్సాహంగా గడిపారు. సాంప్రదాయాలను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతీ ఒక్కరిపై ఉందని పర్వదినాలు ప్రతీ ఇంటికి పండుగ దినం కావాలని అన్నారు. గృహాల వద్ద ఏర్పాటు చేసిన భోగి మంటల వద్ద నీటిని వేడిచేసుకొని తలస్నానాలు ఆచరించి నూతన వస్త్రాలను ధరించారు. అనంతరం తమ ఇష్టదైవాలకు ప్రత్యేక పూజలు జరిపారు. దీంతో మండల వ్యాప్తంగా బంధువులతో, సంక్రాంతి ముగ్గులతో పండుగ వాతావరణం కొట్టొచ్చినట్లు కనబడింది.

### పండుగ పూట కుటుంబ సభ్యులతో ఆనందంగా గడపండి

### - బెట్టింగ్‌లు, కోడిపందాలకు దూరంగా ఉండండి

*తల్లాడ, జనవరి 13, ప్రభాతవార్త*



సంక్రాంతి పండుగను కుటుంబ సభ్యులతో ఆనందంగా గడుపుకోవాలని, నిబంధనలకు విరుద్ధంగా కోడి పందాల్లో పాల్గొని జీవితాలను చిన్నాభిన్నం చేసుకోవద్దని తల్లాడ ఎస్సై బి. కొండలరావు కోరారు. సోమవారం సంక్రాంతి పండుగను పురస్కరించుకుని ఎస్సై ఒక ప్రకటన విడుదల చేశారు. పండుగను పండుగలా భావించి కుటుంబ సభ్యులతో సరదాగా గడుపుకోవాలని, చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని, అత్యాశతో కొందరు పందాలకు అలవాటు పడి కుటుంబాలను చిన్నాభిన్నం చేసుకోవద్దని విజ్ఞప్తి చేశారు. అలాగే యువత మద్యం సేవించి వాహనాలు నడపవద్దని కోరారు. మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠినచర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## శతాధిక వృద్ధురాలు మృతి

*తల్లాడ, జనవరి 13, ప్రభాతవార్త*

మండల పరిధిలోని వెంగన్నపేటకు చెందిన శతాధిక వృద్ధురాలు తొండపు శాంతమ్మ (105) సోమవారం మృతిచెందారు. గత కొంత కాలం నుండి అనారోగ్యంతో బాధపడుతూ తుదిశ్వాస విడిచారు. ఆమెకు ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నారు.






## ఆనందోత్సాహాలతో భోగి వేడుకలు



*అశ్వారావుపేట రూరల్, జనవరి 13 ప్రభాతవార్త*

సంక్రాంతి పండుగ నేపథ్యంలో అశ్వారావుపేట మండలంలో సందడి నెలకొంది. సాంస్కృతి సాంప్రదాయాలు ఉట్టిపడేలా ఇళ్ళ ముందు రంగవల్లులు కనువిందు చేస్తున్నాయి. ఈ క్రమంలో సోమవారం భోగి వేడుకలలో నేపథ్యంలో గృహ సముదాయాలు, ప్రధాన కూడలిల వద్ద భోగి మంటలు వేసి ఆనందోత్సాహాల మధ్య వేడుకలను జరుపుకున్నారు. అశ్వారావుపేట మండల వ్యాప్తంగా సంక్రాంతి సంబరాలు అంబరాన్ని అంటుతున్నాయి. భోగిని పురష్కరించుకొని పలుచోట్ల తెల్లవారుజామున భోగి మంటలు వేసి సంక్రాంతికి స్వాగతం పలికారు. కుటుంబ సమేతంగా భోగిమంటల వద్ద పూజలు జరిపారు. ఇంటి ఆవరణలో రంగు రంగులతో కూడిన ముగ్గులతో మహిళలు పండుగకు స్వాగతం పలికారు. అదే విధంగా సుదూర ప్రాంతాల నుండి బంధువుల రాకతో గృహాల వద్ద సందడి నెలకొంది.

## వృద్ధులు, వితంతువులకు దుస్తులు పంపిణీ



*అశ్వారావుపేట రూరల్, జనవరి 13 ప్రభాతవార్త:*

మండల పరిధిలోని దిబ్బగూడెం పంచాయతీ దురదపాడు గ్రామంలో వృద్ధులు, వితంతువులకు బిర్రం వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో దుస్తులు పంపిణీ చేశారు. భోగి పర్వదినాన్ని పురష్కరించుకొని బిర్రం తన కుటుంబ సభ్యులతో దురదపాడు గ్రామంలో పండుగను గ్రామస్థులతో కలిసి జరుపుకున్నారు. ఈ క్రమంలో వృద్ధులు, వితంతువులకు దుస్తులను బిర్రం మనవడు జతిన్, మనుమరాలు హేమశ్రీ చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి పండా రాజు, కుంజ అర్జున్, రాజులు, పండా ముత్యాలు, కాకా చంద్రం, మడకం వెంకటేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

## ఎపిలో కోడిపందాలు తిలకించిన ఎమ్మెల్యే జారె

*అశ్వారావుపేట రూరల్, జనవరి 13 ప్రభాతవార్త:*



సంక్రాంతి పండుగ పురష్కరించుకొని అశ్వారావుపేట మండల సరిహద్దు ప్రాంతంలో ఏర్పాటు చేసిన కోడిపందాలను నిర్వాహకుల ఆహ్వానం మేరకు ఎమ్మెల్యే జారె ఆదినారాయణ పాల్గొన్నారు. ఎపిలోని జీలుగుమిల్లి మండలం కామయ్యపాలెం గ్రామంలో జరిగిన వేడుకలో నియోజకవర్గ నాయకులు జూపల్లి రమేష్‌తో కలిసి పాల్గొన్న ఎమ్మెల్యే జారె కోడిపందాలను ప్రారంభించి కొద్దిసేపు తిలకించారు. ఈ క్రమంలో ప్రజలకు ఎమ్మెల్యే జారె పండుగ శుభాకాంక్షలు తెలిపారు.




కారేపల్లి, వైరా, కొణిజర్ల, ఏన్కూరు

# రహదారి మధ్యలో విద్యుత్ స్తంభం

### విద్యుత్ శాఖ నిర్లక్ష్యానికి నిదర్శనం
### వాహనదారులకు తీవ్ర ఇబ్బందులు
### పట్టించుకోని విద్యుత్ శా ఖ

*కారేపల్లి జనవరి 13 ప్రభాతవార్త*

రహదారి మార్గం నిర్మాణంలో ఉన్న క్రమంలో రహదారికి విద్యుత్ స్తంభం అడ్డుగా ఉందని తక్షణమే తొలగించాలని స్థానిక కుటుంబాలు విద్యుత్ శాఖ పంచాయతీకి మొరపెట్టుకున్న ఎవరూ పట్టించుకోకపోవడంతో నేడు సీసీ నిర్మాణం పూర్తయి రహదారి మధ్యలోనే విద్యుత్ స్తంభాలు ఉండడంతో వాహనదారులకు పాదచారులకు ఇబ్బందిగా మారిన వైనం ఇది. దీనికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి సింగరేణి మండలం మాదారం గ్రామంలో మూడవ వార్డు యందు మైనింగ్ కి వెళ్లి ప్రధాన రహదారి మార్గం ప్రక్కన రహదారి గలదు రహదారి మార్గం ఇరుకుగా ఉండడంతో గతంలో



విద్యుత్ స్తంభం ఏర్పాటు చేయవద్దని స్థానిక కుటుంబాలు నిరాకరించాయి ఎవరు విద్యుత్ స్తంభం ఏర్పాటు చేయాలని కోరకపోయినా ఇటీవల విద్యుత్ శాఖ సిబ్బంది విద్యుత్ స్తంభం ఏర్పాటు చేసి వెళ్లిపోయారు కాగా డి ఎం ఎఫ్ టి నిధుల కింద సిసి రహదారి మార్గం ఐదు లక్షల వ్యయంతో మంజూర కావడంతో సంబంధిత కాంట్రాక్టర్ రహదారికి సంబంధించి రోడ్డు వేశారు రోడ్డు వెడల్పు తక్కువగా ఉండటంతో ప్రస్తుతం రహదారి మార్గం మధ్యలో విద్యుత్ స్తంభం ఉండిపోయింది ఈ స్తంభాన్ని ప్రక్కకు మార్చాలని గతంలో విద్యుత్ శాఖ ఏఈ పనిచేసిన విజయ్ ను సంప్రదించగా ఇంతవరకు విద్యుత్ స్తంభాన్ని తొలగించలేదు ఈ విషయంలో గ్రామపంచాయతీ కూడా పట్టించుకోకపోవడంతో ఈ మార్గంలో ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని స్థానికులు ఆందోళన చెందుతున్నారు గ్రామపంచాయతీకి వచ్చే ఆదాయమే అంతంత మాత్రం కావడంతో డిడి చెల్లించే పరిస్థితిలో గ్రామపంచాయతీ లేదు వాస్తవానికి విద్యుత్ శాఖ సీసీ ఏర్పాటు చేయకముందే విద్యుత్ స్తంభాన్ని తొలగిస్తే ప్రజలకు ఇబ్బంది లేకుండా ఉంటుంది ఈ విషయమై విద్యుత్ అధికారులు జోక్యం చేసుకొని సీసీ రహదారి ఇబ్బందిగా మారిన రెండు విద్యుత్ స్తంభాలు తొలగించే విధంగా చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు

# ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో ఘనంగా ముగ్గుల పోటీలు..

*కొణిజర్ల జనవరి 13 ప్రభాత వార్త :*

మండల పరిధిలో గల పల్లిపాడు గ్రామంలో ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలను సోమవారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి, బహుమతి ప్రధానోత్సవానికి ముఖ్యఅతిథిగా మిస్సెస్ ఇండియా ఎమ్.ఏఫరహా హాజరు కాగా, ఇట్టి పోటీలు పల్లిపాడు ఫ్రెండ్స్ యూత్ అధ్యక్షుడు తాటిపల్లి సుధీర్ అధ్యక్షన జరుగగా గ్రామాల్లోని పలువురు మహిళలు ఉత్సాహంగా పాల్గొని ముగ్గులు వేసి వైభవంగా అలంకచినారు, అలరించినారు. ఈ ముగ్గుల పోటీల్లో విజేతలుగా ఎంపిక చేయబడిన వారికి 2021 మిస్సెస్ ఇండియా ఎంఏ ఫర్హా చేతుల మీదుగా బహుమతులు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళలు ఎందులో కూడా తక్కువ కాదని దానికి లైవ్ ఎగ్జాంపుల్ నేనేనని దీనిని స్ఫూర్తిగా తీసుకొని మహిళలందరూ కూడా పెళ్లి అయినా కాకపోయినా ప్రతి దాంట్లో కూడా మీకున్నటువంటి టాలెంట్ ని ప్రూవ్ చేసుకొని ఆ రంగంలో ముందుకు వెళితే ఎందులోనైనా విజయం సాధించవచ్చునని మహిళలు విజయం



సాధించడానికి ఏమైనా సహాయ సహకారాలు కావాలంటే తన వంతుగా సహకరిస్తానని అదేవిధంగా ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో మహిళల కోసం ఎన్నో ప్రోగ్రామ్స్ ని ఏర్పాటు చేయడం జరుగుతుందని, వాటితో పాటు ప్రత్యేకంగా మహిళ కోసం గేమ్స్ కూడా కండక్ట్ చేయవలసిందిగా మహమ్మద్ ఫర్హా ఫ్రెండ్స్ యూత్ అధ్యక్షుడు సుధీర్ ను కోరడం జరిగింది. ఈ సంక్రాంతి ముగ్గుల పోటీలో మహిళలు ప్రతి ఒక్కరు కూడా చాలా అందంగా ముగ్గులు వేశారని ప్రతి ఒక్కరి ముగ్గులు కూడా చాలా స్ఫూర్తిదాయకంగా ఉన్నాయని ఓడిపోయిన వారు ఏ విధంగా బాధపడవద్దని గెలిచిన వాళ్లకి అభినందనలు తెలియజేశారు. ఇట్టి ముగ్గుల పోటీలో శీలం వరలక్ష్మి కి మొదటి బహుమతి, మేడా శ్రీలత గారికి ద్వితీయ బహుమతి,



బాణిశెట్టీ లావణ్య కి తృతీయ బహుమతి రాగా కన్సోలేషన్ బహుమతులు వరుసగా అల్లిక స్ఫూర్తి, గుర్రం స్రవంతి, ఆకుల ఉమాంజలి, మాచర్ల లలిత, కొండ శిరీష, పిన్నం గీత, రాయల గాయత్రి, గండికోట వరలక్ష్మి, కమ్మగంటి శ్రీలత, దంతాల త్రివేణి కి రావడం జరిగింది. ఈ కార్యక్రమంలో జడ్జెస్ గా బొంతు సమత , నర్వనేని ఆదిలక్ష్మి, విజేత, ఫ్రెండ్స్ యూత్ సభ్యులు మేడా మోహన్ రావు, మేడా నరసింహ రావు, గుత్తా కృష్ణయ్య, పాటి కార్తీక్, గుర్రం అప్పారావు, మేడా మోహన్ కృష్ణ, మేడా వెంకటేష్, మేడా, నరేష్, మేడా యశ్వంత్, ఉపగ్న, దామా సంయోజిత, గ్రామ మహిళలు పాల్గొన్నారు.

# ప్రసన్నాంజనేయ స్వామి దేవస్థానంలో ఘనంగా ముగ్గుల పోటీ లు



*కారేపల్లి జనవరి 13 ప్రభాతవార్త*

సంక్రాంతి పండుగ సందర్భంగా భాగ్యనగర్ తండా గ్రామపంచాయ్రయతీ పరిధిలోగల సామ్యతండ గ్రామంలో సోమవారం ముగ్గుల పోటీలు నిర్వహించారు శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దేవస్థానం నందు ఆలయ చైర్మన్ ధరావత్ కళ్యాణ్ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ముగ్గుల పోటీ లకు గ్రామానికి చెందిన మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు ప్రధానంగా పండగ సంస్కృతులను, ఆచార వ్యవహారాలను, ముగ్గుల రూపంలో తీర్చిదిద్దుతూ చక్కని సందేశాలను ఇచ్చారు. అనంతరం కారేపల్లి ప్రెస్ క్లబ్ వారిచే ముగ్గుల పోటీలో గెలుపొందిన వారిని ఎంపిక చేయడం జరిగింది. ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను ఆలయ కమిటీ ఏర్పాటు చేయగా, ముగ్గులలో మహిళా మణులు చూపించిన వారి నైపుణ్యాలను గుర్తిస్తూ కారేపల్లి ప్రెస్ క్లబ్ తరఫున మరో మూడు బహుమతులను ప్రకటించారు. వారి ప్రకటనతో ఆలయ కమిటీ సభ్యులు కారేపల్లి ప్రెస్ క్లబ్ కు ప్రత్యేక కృతజ్ఞతలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, యువకులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశా

## ఘనంగా సంక్రాంతి భోగి ఉత్సవాలు

*కారేపల్లి జనవరి 13 ప్రభాతవార్త*

సింగరేణి మండలంలోని అనేక గ్రామాల్లో సోమవారం అచ్చమైన సంక్రాంతి సంబరాలతో కళకళలాడుతున్నాయి. పంటల దిగుబడి ఆశాజనకంగా ఉండటంతో అన్ని వర్గాల ప్రజల్లో కొంగొత్త సంఖ్రక్రాంతిఖి కనిపిస్తోంది. ఉద్యోగ, వ్యాపారాల కోసం పట్టణాలు, నగరాలకు వెళ్లి స్థిరపడిన వారంతా అయినవారి మధ్య పండుగ జరుపుకోవడం కోసం స్వగ్రామాలకు తరలిరావడంతో గ్రామాల్లో సందడి నెలకొంది....ఇంటి ముంగిటా సప్తవర్ణశోభితమైన రంగవల్లులు భోగి పండుగకు స్వాగతం పలికాయి. కొక్కొరోకో అంటూ... తొలి కోడి కూయగానే గ్రామాల్లో నువ్వు ముందా.. నేను ముందా.. అని పోటీ పడిన చందంగా భోగి మంటలు వెలిగించారు. చలి వాతావరణంలో భోగి మంటల వద్ద ఆనందంగా గడిపారు. సూర్యోదయానికి ముందే మహిళలు ఇళ్ల ముందు కల్లాపు చల్లి ముత్యాల ముగ్గులు వేసి రంగులద్దారు. రంగవల్లుల మధ్యలో గోవు పేడతో చేసిన గొబ్బెమ్మలను ఉంచి పుష్పాలతో అలంకరించారు.. ధనుర్మాసం కావడంతో ఉదయమే నుదుట నామాలు ధరించిన హరిదాసుల సంకీర్తనలు వీనుల విందు గొలుపుతున్నాయి. పట్టణాలు, నగరాల నుంచి కుటుంబ సమేతంగా వచ్చిన వారితో పల్లెల్లో కార్ల సందడి నెలకొంది. గ్రామాల్లో యువకులు గాలిపటాలు ఎగరేస్తూ ఆనందోత్సాహాలతో ఉన్నారు.

## అనుమానాస్పద స్థితిలో మహిళ మృతి

*గరిడేపల్లి, జనవరి 13, ప్రభాతవార్త*

ఎల్బీనగర్ గ్రామంలో ఆదివారం రాత్రి అనుమానస్పద స్థితిలో ఒక మహిళ మృతి చెందింది. నేరేడుచర్ల పట్టణంలోని శివాజీ నగర్ కు చెందిన నందిపాటి శోభ గత రెండు నెలలుగా గరిడేపల్లి మండలం ఎల్బి నగర్ గ్రామంలో నివాసం ఉంటుంది. 2011 సంవత్సరంలో సూర్యాపేటకు చెందిన రాజు అనే వ్యక్తితో వివాహం జరిగింది. కొంతకాలంగా భర్త రాజుకు దూరంగా ఉంటున్న శోభ ఎల్బీనగర్ లో కూలి పని చేసుకుంటూ నివాసం ఉంటుంది. శోభ తన ఉన్న ఇంటిలో అనుమానస్పద స్థితిలో చనిపోయి ఉన్న విషయాన్ని గమనించి స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు.

## ఘనంగా శ్రీగోదా రంగనాయకుల తిరు కళ్యాణ మహోత్సవం



*వైరా, జనవరి13,ప్రభాతవార్త:*

శ్రీకోదండ రామాలయంలో ఆదివారం బోగి పండుగ, ధనుర్మాస వ్రత సమాప్తి శ్రీగోదా రంగనాయకుల తిరు కళ్యాణ మహోత్సవం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఉదయం పదిన్నర గంటలకు అమ్మవారిని పెళ్లి కుమార్తె అలంకరించి మహిళా భక్తులతో పసుపు కొమ్ములు పట్టి పసుపు తయారు చేశారు. ఉదయం 8గంటలకు ఎదుర్కోలు 10.30గంటలకు స్వామి వారి తిరు కళ్యాణ మహోత్సవం పాంచరాత్ర ఆగమ విధానంగా అత్యంత వైభవంగా నిర్వహించారు. మహిళా భక్తులు ఆలయానికి వచ్చి శ్రీగోదా రంగానాథుల కళ్యాణ జరపడం ఆనవాయితీగా వస్తున్న ఆచారం తిరుప్పావైని అనుసంధించి ఆఖరున కళ్యాణంతో ముగించి శ్రీగోదారంగణాద్రి కృపకు పాత్రులు అయ్యారు.

## ఐక్యత విఘాత శక్తుల పట్ల అప్రమత్తం ఉండాలి

*౨కారేపల్లి జనవరి 13 ప్రభాతవార్త:*

ఐక్యతకు విఘాతం కల్గించే శక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఐద్వా



జిల్లా అధ్యక్షురాలు మెరుగ్ను రమణ, మండల కార్యదర్శి కొండెబోయిన ఉమావతి, సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు మెరుగ్ను సత్యనాయణ, కొండబోయిన నాగేశ్వరరావు అన్నారు. సంక్రాంతి సందర్భంగా సోమవారం కారేపల్లి మండలం మాణిక్యారంలో ఐద్వా ఆధ్వర్యంలో అమరజీవి రేపాకుల లాలయ్య స్మారకార్థం ముగ్గులు, పాటలు, నృత్య పోటీలను నిర్వహించారు. లాలయ్య చిత్రపటానికి నాయకులు నివాళ్ల ఆర్పించి, ముగ్గుల పోటీలను ప్రారంభించారు. సంక్రాంతి పండుగ పల్లెలో ఐక్యతకు చిహ్నంగా నిలుస్తుందన్నారు. కులమత తారతమ్య భేదాలు లేకుండా కలిసి కట్టుగా సంబురాలు జరుపుకోవటం అభినందించదగిన విషయమని కొనియాడారు. ఇదే ఐక్యతను గ్రామస్తులు కొనసాగించాలని ఆకాంక్షించారు. ఈకార్యక్రమంలో గ్రామపెద్దలు మేకల వీరయ్య, రేపాకుల వీరభద్రం, పోతర్ల నాగేశ్వరరావు, వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

# పందెం రాయుళ్లను కట్టడి చేసిన పోలీసులు

**తొలి రోజు ప్రయత్నం విజయవంతం**

**ఆంధ్రకి భారీగా తరలిన వెళ్లిన పందెం రాయుళ్లు**

*సత్తుపల్లి జనవరి 12 (ప్రభాత వార్త)*

సత్తుపల్లి పోలీసులు గత కొన్ని రోజులుగా కోడి పందాలు పేకాట కొనసాగించకుండా అడ్డుకట్ట వేయాలని ప్రయత్నాలు సంక్రాంతి ముందు రోజు భోగి పండుగ నాడు సరిహద్దు ఆంధ్రాలోని పందెం బిర్రులకు పెద్ద ఎత్తున పందెం రాయుళ్లు ఇక్కడ నుండి వెళ్ళటంతో తొలి రోజు పోలీసులు ప్రయత్నం విజయవంతం అయింది. ఏడాదిలో వచ్చే పండుగలలో అతిపెద్ద పండుగ సంక్రాంతి పండుగ ఈ పండుగ మూడు రోజులపాటు పిల్లజల్లలతో పాటు పాడిపంటలతో కళకళలాడుతూ సంతోషంగా ఇళ్లలో సాంప్రదాయంగా జరుపుకుంటారు. ఈ పండగ మూడు రోజులు కోడిపందాలు పేకాట లాంటివి నిర్వహించడానికి నిర్వాకులు వేసుకున్న ఎత్తులను పోలీసులు ఈసారి సిత్తు చేయడంతో చేసేదిలేక పందెం రాయుళ్లు ఆంధ్ర ప్రాంతంలో నడుపుతున్న బిర్రులకు తరలి వెళ్లారు. గత కొన్ని రోజుల నుండి ఖమ్మం సిపి సునీల్ దత్తు ఆదేశాలు మేరకు కల్లూరు ఏసిపి ఏ రఘు ఆధ్వర్యంలో సిఐటి కిరణ్ తన సిబ్బందితో సత్తుపల్లి మండలంలోని విస్తృతంగా తనిఖీలు నిర్వహించడంతోపాటు గత మూడు ఏళ్ల క్రితం కోడిపందాలు నిర్వాహకులు కోడి కత్తులు కట్టిన వారిని కత్తులు తయారు చేసే వారిని స్టేషన్కు పిలిపించి దాదాపు 200 మందికి పైగా పాత



నిందితులకు కౌన్సిలింగ్ ఇవ్వటం ప్రభావం మూలంగా కొంతమేర ఈ పందాలు కట్టడికి దోహద పడినట్లు అయింది . ఆంధ్రాకి తరలిన పందెం రాయుళ్లు : సత్తుపల్లి నియోజకవర్గ ఆంధ్ర రాష్ట్రానికి సరిహద్దు ప్రాంతం కావడం మూలంగా ఈ ప్రాంతంలో పోలీసులు తీసుకున్న చర్యలకు పందెం రాయుళ్లు ఆంధ్ర ప్రాంతంలో నిర్వహిస్తున్న పందెం బిర్రు లకు తరలి వెళ్లారు. సంక్రాంతి మూడు రోజులు పల్లెల్లో కోడిపందాలు పేకాటలతో సరదాగా గడుపుదామన్న పందెంరాయుళ్ళ నోళ్ళల్లో పోలీసులు చర్యలకు ఎలక్కాయ పడినట్లు అయింది. ఏలూరు ఎన్టీఆర్ జిల్లాల సరిహద్దులు కావడంతో చింతంపల్లి సీతానగరం రాఘవాపురం జనార్దన వరం కాకర్ల తదితర గ్రామాల్లో అనుమతులతో నిర్వాహకులు ఏర్పాటు చేయటంతో ఈప్రాంతం నుండి పెద్ద ఎత్తున పై ప్రదేశాలకు పందెం రాయుళ్లు తరలి వెళ్లారు. భోగి పండుగ తొలిరోజు సోమవారం ఆంధ్రాలో అనుమతులతో బిర్రులు పెట్టి నిర్వాహకులు నిర్వహిస్తున్న కోడిపందాలు వీటితోపాటు పేకాటల తో చిర్ర గుండు పట్టాలు



వీరందరికీ అందుబాటులో బిర్యానీలు మద్యం లాంటి వస్తువులను కూడా నిర్వాహకులు ఏర్పాటు చేశారు. ఇన్ని ఏర్పాట్లు పక్కా అనుమతులతో కొనసాగుతూ ఉండటంతో సత్తుపల్లి నియోజకవర్గ సరిహద్దులు గ్రామాలకు చెందిన పందెం రాయుళ్లు పెద్ద ఎత్తున పండగ తొలి రోజున తరలి వెళ్ళటం జరిగింది. ఈ పందాల్లో సైతం లక్షల్లో చేతులు మారినట్లు పందెం రాయుళ్లు పేర్కొంటున్నారు. పోలీసులు ముందస్తు ప్రణాళికల వల్ల ఆంధ్ర బిర్రులకు వెళ్లడంతో పండగ తొలి రోజు భోగినాడు పందాలను కట్టడి చేయటం జరిగినట్లయింది. ఆంధ్ర సరిహద్దు ప్రాంతంలో స్థానిక పోలీసులు టాస్కోఫ్సర్స్ సిబ్బంది కోడిపుంజులతో వెళ్లే వారిని నిలువుదలచేయటానికి ప్రయత్నించినప్పటికీ పోలీసులు కళ్ళు కప్పి ఆంధ్రలోకి వెళ్లి పందాలులో పెద్ద ఎత్తున పాల్గొన్నారు. పైపందెం బిర్రులలో తెలంగాణ ప్రాంతానికి చెందిన కార్లు మోటారు సైకిళ్ళు పెద్ద ఎత్తున పార్కింగ్లో ఉండటం గమనార్హం.

# శరవేగంగా సీహెచ్‌సీ పనులు

*- ఇప్పటికే 80 శాతం భవన నిర్మాణం పూర్తి*

*- త్వరలోనే అందుబాటులోకి వైద్య సేవలు*

*- పెరగనున్న వైద్య సిబ్బంది- ప్రజలకు తప్పనున్న ఇబ్బందులు*

*కల్లూరు, జనవరి 13, (ప్రభాతవార్త)*

కల్లూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం రెండేళ్ల క్రితం అప్‌గ్రేడ్ అయింది. ప్రభుత్వ ఆసుపత్రి



భవనం శిథిలావస్థకు చేరడంతో దాని స్థానంలో నూతన భవనం మంజూరు అయింది. ఈ సీహెచ్‌సీ పరిధిలో కల్లూరు, పేరువంచ, బత్తులపల్లి, పుల్లయ్య బంజర్ గ్రామాల్లో పల్లె దవఖానాలు ఉన్నాయి. బీఆర్ఎస్ ప్రభుత్వంలో మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య ప్రత్యేక చొరవ తీసుకొని కల్లూరులో కమ్యూనిటీ హెల్త్ సెంటర్ మంజూరుకు రూ. 10.50 కోట్ల నిధులు మంజూరు చేయించారు. భవన నిర్మాణానికి జనవరి 2022న నాటి ఆరోగ్యశాఖా మంత్రి హరీష్‌రావుతో శంకుస్థాపన చేయించారు. ప్రస్తుత ఆసుపత్రి భవనం 1977లో నాటి ముఖ్యమంత్రి జలగం వెంగళరావు ప్రారంభించారు.

అందుబాటులోకి వైద్య సేవలు...

ప్రస్తుతం ఉన్న ఈ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఐదుగురు వైద్యులు అందుబాటులో ఉండాల్సి ఉండగా ముగ్గురు మాత్రమే వైద్య సేవలు అందిస్తున్నారు. కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ప్రారంభమైతే 50 పడకలతో సంపూర్ణంగా అన్ని వైద్య సేవలు అందుబాటులోకి రానున్నాయి. కల్లూరు మండలం చుట్టూ పక్కల ప్రాంతాల వారు ఈ వైద్య సేవలను వినియోగించుకునే వీలు ఉంది. ప్రత్యేక విభాగాలలో జనరల్ సర్జన్, పిడియాట్రిక్ (చిన్న పిల్లల వైద్యులు), గైనకాలజిస్ట్, అనస్థీనియా (మత్తు డాక్టర్), ఈఎన్‌టీ, ఆర్థోపెటిక్, జనరల్ ఎండీ, ఎంబీబీఎస్ వైద్యులు అందుబాటులోకి రానున్నారు. దీనికి తోడు ఎక్స్‌రే ప్లాంట్‌ను రేడియాలజిస్ట్, ల్యాబ్ టెక్నీషియన్లు, అంబులెన్స్ తదితర మెరుగైన అత్యాధునిక సౌకర్యాలు అందుబాటులోకి వస్తాయి. మరో నాలుగు నెలల్లో కమ్యూనిటీ హెల్త్ సెంటర్ మరో నాలుగు నెలల్లో కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ప్రారంభం కానుంది. ఇప్పటికే 80 శాతం భవన నిర్మాణం పూర్తయింది. కమ్యూనిటీ హెల్త్ భవన నిర్మాణం పూర్తి అయింది. కమ్యూనిటీ హెల్త్ సెంటర్ కోసం కల్లూరు మండల ప్రజలు ఎదురుచూస్తున్నారు.

**అన్ని విభాగాల్లో వైద్య సేవలు...**

**- డాక్టర్ నవ్యకాంత్, మెడికల్ ఆఫీసర్.**



కల్లూరులో కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ప్రారంభమైతే అన్ని ప్రత్యేక విభాగాల్లో వైద్య సేవలు అందుబాటులోకి వస్తాయి. వైద్యులు, సిబ్బంది సంఖ్య పెరుగుతుంది. ప్రజలకు మెరుగైన సౌకర్యాలు అందుబాటులోకి వస్తాయి. ప్రస్తుతం ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో 6 పడకలు మాత్రమే అందుబాటులో ఉన్నాయి.

***సౌలభ్యంగా ఉంటుంది....***

***ఏనుగు సత్యంబాబు, లింగాల కాంగ్రెస్ సీనియర్ నాయకులు***



కల్లూరు మండల కేంద్రంలో సీహెచ్‌సీ ప్రారంభమైతే ప్రజలకు వైద్య సేవలకు సౌలభ్యంగా ఉంటుంది. ప్రస్తుతం వైద్య సేవలకై ఖమ్మం, తిరువూరు, విజయవాడ, హైదరాబాద్ లాంటి సుదూర ప్రాంతాలకు వెళ్ళాల్సి వస్తుంది. నూతన ఆసుపత్రిలో అన్ని సేవలు అందుబాటులో ఉండే విధంగా చర్యలు చేపట్టాలి.

## తల్లాడలో భోగి పండుగ వేడుకలు

*తల్లాడ, జనవరి 13, (ప్రభాతవార్త)*

తల్లాడ మేజర్ గ్రామపంచాయితీ అభివృద్ధి కమిటి మాజీ చైర్మన్ దగ్గుల శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో భోగి పండుగను ఘనంగా నిర్వహించారు. సోమవారం తెల్లవారుఝామున కుటుంబ సమేతంగా భోగి మంటలు వేసి



ఆనందంగా గడిపారు. కులమతాలకతీతంగా అందరూ కలిసి వేడుకలను జరుపుకున్నారు. యువకులు, మహిళలు భోగి మంటల వేడుకల సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో మొక్కా కృష్ణార్జున్ రావు, నాగేశ్వ పోలేపల్లి రరావు, గుడిపల్లి సత్యం, మొక్క సత్యనారాయణ, పెరిక రాము, అయ్యప్ప, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.




**సత్తుపల్లి, పెనుబల్లి, కల్లూరు, తల్లాడ, వేంసూర్**

## ఘనంగా గోదారంగనాధులు కళ్యాణం



*సత్తుపల్లి జనవరి 12 (ప్రభాత వార్త)*

సత్తుపల్లి పట్టణంలో లోని ప్రధాన రహదారి పక్కన ఏం చేసి ఉన్న గీతా జ్ఞాన మందిరంలో సోమవారం గోదార రంగనాధుల కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. స్వామివారికి 108 ప్రదక్షిణలతో నివేదించిన భక్తుల విశేష పూజలు నిర్వహించారు. కార్యక్రమానికి రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ రాగా వారిని ఆలయ ట్రస్ట్ చైర్మన్ కొత్తూరు రాజేశ్వరరావు మరియు పసుమర్తి గోపాల్ రావు తదితరులు సాదరంగా స్వాగతం పలకగా మందిరంలో డాక్టర్ మాట ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆయనను ఆలయ కమిటీ ఆధ్వర్యంలో శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఆయన వెంట సొసైటీ ఉపాధ్యక్షుడు గాదె చెన్నారావు కౌన్సిలర్ దూదిపాల రాంబాబు తదితరులు ఉన్నారు.

## గంగారంలో ఓబన్న జయంతి వేడుకలు



*సత్తుపల్లి జనవరి 12 (ప్రభాత వార్త)*

సత్తుపల్లి మండలం గంగారం గ్రామంలో వడ్డెర జాతి ఆశాజ్యోతి ఓబన్న జయంతి వేడుకలు ఆ సంఘ నాయకులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గంగారం గ్రామంలో వడ్డెర సంఘం నాయకులు బండారు మారేజ్ భక్తుల నారాయణ దండుగల యేసు బత్తుల కోటయ్య దేవుళ్ళ శీను ల ఆధ్వర్యంలో 100 మోటార్ సైకిల్స్ పైగా గ్రామంలో ర్యాలీ నిర్వహించి ఓబన్న ఆశయ సాధన కోసం కృషి చేస్తామని ఈ సందర్భంగా వడ్డెర సోదరులు ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమం లోఉప్పు తల గోపయ్య బండారి జగదీ ష్ ఈ శ్ల నరసింహా దేవల రాజు బండారు రవి తిరుపతి రామాంజనేయులు తిరుమల కొండ అంజి ఈ శ్ల వీరస్వామి తిరుపతి బుజ్జి దేవుళ్ళ భాస్కరరావు తదితర వడ్డెర సోదరులు పాల్గొన్నారు.

## క్రైస్తవ సంఘం ఆధ్వర్యంలో మహా అన్నదానం

*కల్లూరు, జనవరి 13, (ప్రభాతవార్త)*



కల్లూరు మండల పరిధిలోని చిన్నకోరుకొండి గ్రామంలో లూర్దుమాత గ్రోటో ప్రతిష్ఠ వార్షిక ఉత్సవాల సందర్భంగా గ్రామ క్రైస్తవ సంఘం ఆధ్వర్యంలో సోమవారం మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆంధ్రా తెలంగాణ రాష్ట్రాలకు చెందిన మత గురువులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మత గురువులు జయరాజు, జోజిబాబు, నరేష్, లూర్దు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి.

# ఘనంగా శ్రీగోదాదేవి కళ్యాణోత్సవం వేడుకలు

*నేలకొండపల్లి, జనవరి 13 ప్రభాతవార్త:*

ధనురాస మ్రసంను పురస్కరించుకుని నేలకొండ పల్లి లోని శ్రీవెంకటేశ్వరస్వామి దేవాలయం, శ్రీవేణుగోపాలస్వామి దేవాలయంల నందు సోమవారంశ్రీగోదాదేవి కళ్యాణోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. గత డిసెంబర్ 16వ తేదీ నుంచి ఈ నెల 14వ తేదీ వరకు ఆయా దేవాలయాలలో ధనుర్మాస విశేష ఉత్సవాలను దేవాదాయశాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు. ఈ ధనుర్మాస ఉత్సవాలలో భాగంగా ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 1గంట వరకు శ్రీవెంకటేశ్వరస్వామి దేవాలయం, శ్రీవేణుగోపాలస్వామి దేవాలయంల నందు శ్రీగోదాదేవి కళ్యాణోత్సవంను వేదపండితులు కన్నుల పండుగగా నిర్వహించారు. ఈ కణ్యాణోత్సవం జరిపేందుకు పలువురు ప్రముఖులు పీటల మీద కూర్చుని అమ్మవారి కళ్యాణోత్సవంనుజరిపించారు. ఈ సందర్భంగా



భక్తులకు తీర్ధ ప్రసాదాలు అందచేసారు. భక్తులకు అన్నదానం ఏర్పాటు చేసారు. ఈ కార్యక్రమంలో దేవాదాయశాఖ కార్యనిర్వాహణాధికారి కాముని శ్రీకాంత్, జూనియర్ అసిస్టెంట్ చిలకమర్రి లక్ష్మికళ్యాణి, శ్రీవెంకటేశ్వరస్వామి దేవాలయం అర్చకులు తూపురాణి మధుసూధనాచార్యులు, శ్రీవేణుగోపాలసా ్వమి దేవాలయం అర్చకులు ముడుంబై రామానుజాచార్యులు, శ్రీవెంకటేశ్వరస్వామి దేవాలయం సిబ్బంది చింతేటి కృష్ణమూర్తి, పగిళ్ళ శ్రీను, తోట సత్యం, భక్తులు వంగవీటి నాగేశ్వరరావు, కనమర్లపూడి



రమేష్, మామిడి వెంకన్న, జివికే ప్రసాదు, తూములూరి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు. అలాగే, మండ్రాజుపల్లి గ్రామం నందు గల శ్రీసీతరామచంద్రస్వామి దేవాలయం నందు శ్రీగోదాదేవి కళ్యాణోత్సవంను అర్చకులు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీసీతరామచంద్రస్వామి దేవాలయం చైర్మన్ బొర్ర కృష్ణారావు, సభ్యులు తుమ్మ ఉపేందర్, నెల్లూరి రంగనాయకమ్మ, గుండు వెంకన్న, పలువురు భక్తులు పాల్గొన్నారు.

# బౌద్ధస్థూపం అభివృద్ధి కోసం ప్రభుత్వం కృషి చేయాలి

## -బౌద్ధ బిక్షు సద్దారక్కిత

*నేలకొండపల్లి, జనవరి 13 ప్రభాతవార్త:*

బౌద్ధస్థూపం అభివృద్ధి పట్ల ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధతో కృషి చేయాలని బౌద్ధ భిక్షు సద్దారక్కిత వెల్లడించారు. బౌద్ధస్థూపం అభివృద్ధి పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించడం తగదని ఆయన చెప్పారు. బుద్ధ పుష్య పౌర్ణమిని పురస్కరించుకుని సోమవారం నేలకొండపల్లి లోని బౌద్ధస్థూపం వద్ద బౌద్ధ బిక్షు సద్దారక్కిత ఆధ్వర్యంలో వందనం, ప్రవచనం, ధ్యాన సాధన కార్యక్రమాలు నిర్వహించారు. ధమ్మ దీక్షా కార్యక్రమం జరిపారు. ఈ సందర్భంగా బౌద్ధ బిక్షు సద్దారక్కిత మాట్లాడుతూ నేలకొండపల్లి



లోని బౌద్ధస్థూపం ప్రస్తుత పరిస్దితి పట్ల ఆయన ఆవేదన చెందారు. ఇక్కడి ప్రాచీన బౌద్ధస్థూపం అభివృద్ధి పట్ల ప్రభుత్వం ఏమాత్రం శ్రద్ధ చూపడం లేదన్నారు. బౌద్ధస్థూపం అభివృద్ధి కోసం బౌద్ధ సంఘాలు, బౌద్ధ బిక్షువులు ప్రభుత్వానికి అనేక సార్లు విజ్ఞప్తి చేసినా ఏమాత్రం పట్టించుకోవడం లేదని ఆయన అన్నారు. ఇక్కడి బౌద్ధస్థూపం వద్ద కనీస మౌలిక వసతులు లేవన్నారు. పర్యాటకుకోసం త్రాగునీటి సౌకర్యం లేకపోవడం బాధాకరమని ఆయన చెప్పారు. బౌద్ధ గొప్పదనాన్ని గుర్తించి, ఇప్పటికైనా ప్రభుత్వం ఇక్కడి బౌద్ధస్థూపం అభివృద్ధి కోసం కృషి చేయాల్సిన అవసరం ఎంతో ఉందని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో బౌద్ధ ఉపాసకులు పెద్దపాక వెంకట్, పగిడికత్తుల ఈదయ్య, దుడ్డెల రవికుమార్, కట్టెకోల వెంకటేశ్వరరావు, పత్తిపాటి వెంకట్, మాదాసి వెంకన్న, నాగరాజు, డాక్టర్ నవీన్, బొడ్డు బాబూరావు, బౌద్2 అభిమానులు పాల్గొన్నారు.

# 20లక్షల ఇండ్లు ఇందిరమ్మ ప్రభుత్వ ధ్యేయం

## ఇందిరమ్మ మోడల్ హౌస్ ప్రారంభం

### దుబ్బతండాలో ఇందిరమ్మ ఇండ్ల భవనాల ప్రారంభం

*కూసుమంచి, జనవరి 13 (ప్రభాతవార్త)*

అర్హులైన పేదలకు రాబోయే నాలుగు సంవత్సరాలలో 20లక్షల ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి ఇస్తామని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి



పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. సోమవారం ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాంరెడ్డి, స్థానికి సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పీ శ్రీజలతో కలిసి కూసుమంచి మండలకేంద్రంలో పర్యటించారు. ఈ సందర్భంగా రూ.5లక్షలతో నిర్మించిన ఇందిరమ్మ మోడల్ ఇంటిని ప్రారంభించారు. అనంతరం దుబ్బతండాలో 146.16లక్షలతో నిర్మించిన గృహసముదాయాలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా కూసుమంచిలో ఏర్పాటు చేసిన సభలో మాట్లాడుతూ ప్రపంచంలో తెలుగు మాట్లాడే ప్రతిఒక్కరికీ ముందుగా సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. పేదోడి చిరకాల స్వప్నం గతపదేళ్ల కాలంలో అలానే నిలిచిపోయిందని 2004నుంచి 2024 వరకు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో తెలంగాణ ప్రాంత పరిధిలో 25లక్షల60వేల ఇందిరమ్మ ఇండ్లను నిర్మించామని, ప్రజలు మార్పుకావాలని కాంక్షించి 2023 ఎన్నికల సమయంలో ఇందిరమ్మ రాజ్యానికి పట్టంకట్టారని తెలిపారు. ఇందిరమ్మ రాజ్యం అంటేనే ఇందిరమ్మ ఇండ్లు, పేదవాని చిరకాల ఆకాంక్షను నెరవేర్చే దిశగా కృషిచేస్తున్నామని అన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగాలేకపోయినా క్రమశిక్షణ పాటిస్తూ పేద ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు మొదటి సంవత్సరంలో నాలుగు లక్షల 50వేల ఇండ్లను నిర్మించాలని సంకల్పంతో ఉన్నామన్నారు. ఇందిరమ్మ ఇంటి కింద సొంత స్థలం ఉన్నవారికి 5 లక్షలరూపాయల ఆర్థిక సాయం 4విడుతలలో అందుతుందని, ఫౌండేషన్ వేసిన తరువాత లక్షరూపాయలు, కిటికీల దశలో లక్ష పాతిక వేలరూపాయలు, స్లాబ్ దశకు చేరిన తరువాత లక్ష 75వేలు, ఇంటి నిర్మాణం పూర్తయిన తరువాత మరో లక్ష సాయం అందుతుందని తెలిపారు. అనంతరం ఎంపీ రఘురాంరెడ్డి మాట్లాడుతూ రాష్ట్రప్రజలకు ముందుగా సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. మంత్రి పట్టుదలతో ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని ప్రవేశపెట్టారని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజలందరికీ ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేస్తున్నామని తెలిపారు. అనంతరం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పీ శ్రీజ మాట్లాడుతూ పేదలకు సౌకర్యవంతంగా ఉండే విధంగా 400చదరపు అడుగుల స్థలంలో 5లక్షలతో ఇంటిని నిర్మించడం జరిగిందని, ప్రతి మండలంలో నమూనా ఇంటిని నిర్మిస్తున్నామని తెలిఎపారు. ఈ సందర్భంగా ఇంటిని ప్రారంభించిన అనంతరం 20రోజుల వ్యవధిలో ఇంటిని నిర్మించిన పంచాయతీ రాజ్ అధికారులను అదనపు కలెక్టర్ అభినందించారు. అ కార్యక్రమంలో ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, నియోజకవర్గ ప్రత్యేక అధికారి నరేష్, హౌజింగ్ పీడీ బీ శ్రీనివాసరావు, పీఆర్ ఈఈ వెంకట్‌రెడ్డి, డీపీవో ఆశాలత, ఇంచార్జ తహసీల్దార్ కరుణశ్రీ, ప్రజాప్రతినిదులు, తదితరులు పాల్గొన్నారు.




నేలకొండపల్లి, ఖమ్మం రూరల్, కూసుమంచి, తిరుమలాయపాలెం

## ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి



*నేలకొండపల్లి, జనవరి 13 ప్రభాతవార్త:*

రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలను దివ్యాంగులు సద్వినియోగం చేసుకోవాలని నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ వెన్నపూసల సీతారాములు వెల్లడించారు. దివ్యాంగులు ఆత్మవిశ్వాసంతో ధైర్యంగా వ్యాపార రంగంలో రాణించాలని ఆయన చెప్పారు. ఇటీవల ఎనేబుల్ ఇండియా ఎస్ఆర్జీఎస్, బిటిడిజేఏసి ఆధ్వర్యంలో 70మంది దివ్యాంగులకు వ్యాపార నైపుణ్యం పై శిక్షణ నిచ్చారు. ఇందులో శిక్షణ పొందిన సుర్దేపల్లి గ్రామంకు చెందిన దివ్యాంగురాలు రాధ, సదాశివపురం గ్రామంకు చెందిన దివ్యాంగుడు వెంకటేశ్వర్లు, పైనంపల్లి గ్రామంకు చెందిన దివ్యాంగురాలు సావిత్రికి కిరాణ, ఫ్యాన్సీ వ్యాపారాలు నిర్వహించుకునేందుకు ఒక్కొక్కరి రూ.10వేలు మంజూరైనాయి. దీంతో సోమవారం సుర్దేపల్లి గ్రామం నందు దివ్యాంగురాలు రాధ ఏర్పాటు చేసుకున్న కిరాణ,ఫ్యాన్సీ దుకాణంను ఏఎంసి చైర్మన్ వెన్నపూసల సీతారాములు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డాల్డా చైర్మన్ కొర్లకుంట నాగేశ్వరరావు, బిటిడిజేఏసి చైర్మన్ పివి చలమయ్య, ఎస్ఆర్‌డిఎస్ డైరక్టర్ గడ్డం రాంబాబు, సుర్దేపల్లి గ్రామ కాంగ్రేస్ నాయకులు కడియాల శ్రీనివాసరావు, గరిడేపల్లి రామారావు, దివ్యాంగుల గ్రామశాఖ బాధ్యులు గడిపూడి భాస్కరరావు, కే.బ్రహ్మాం, నాగరాజు, గోపి, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి క్యాంపు కార్యాలయంలో సంక్రాంతి వేడుకలు



*కూసుమంచి, జనవరి 13 (ప్రభాతవార్త) :*

కూసుమంచి మండలకేంద్రంలోని మంత్రిక్యాంపు కార్యాలయంలో సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకుని సోమవారం భోగి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, మాధురి దంపతులు, ఎంపీ రామసహాయం రఘురాంరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వేకువజామునే భోగి మంటలతో కార్యక్రమాలు ప్రారంభించారు. హరిదాసుల కీర్తనలతో, గంగిరెద్దుల ఆటపాటలతో సందడిగా గడిపారు. ఈ సందర్భంగా హరిదాసులకు దానధర్మాలు చేసి, గంగిరెద్దుల ఆటపాటలు తిలకించారు. ఈ కార్యక్రమంలో నాయకులు, అధికారులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# సంబరాల సంక్రాంతి

**-ఇంటి ముంగిళ్లలో డూడూ బసవన్నల కోలహలం**

**వాకిళ్లలో రంగవల్లులు, గొబ్బెమ్మలు**






ఖమ్మంకల్చరల్, జనవరి 13 ప్రభాతవార్త: తెలుగు లోగిళ్ళలో సంక్రాంతి శోభ ఉట్టి పడుతుంది. ప్రతి ఇళ్లాల్లో ఇంటిముందు రంగురంగుల ముగ్గులతో వాకిలిని అలంకరించి ఇంటికి కొత్తకళను తీసుకొచ్చారు. ప్రతి ఏటా జనవరి రెండో వారంలో వచ్చే సంక్రాంతి పండుగను మంగళవారం జిల్లా ప్రజలు ఘనంగా జరుపుకోనున్నారు. ముచ్చటగా మూడురోజులు జరుపుకునే పెద్ద పండుగా అని కూడా పేర్కొంటారు. నగరంలోని ప్రజలు సోమవారం తెల్లవారుజామునే పాత సామాన్లు వేసి భోగి మంటలతో చలిని నుంచి కాపాడుకునే ప్రయత్నం చేశారు. బంధువులు రాకతో పండుగ మరింత రెట్టింపైంది. ముగు ్గలు పిండివంటలు కొత్త బట్టలు, పతాంగుల, గంగిరెద్దులు, గొబ్బెమ్మలు సంక్రాంతి రామయ్య కూనిరాగాలతో కళకళలాడుతుంది. ఇక పిల్లలకు సెలవులు రావడంతో వారి ఆనందానికి హద్దేలేదు.ఆధునీక క్యాలెండర్ ప్రకారం ఏడాదిలో మొట్టమొదటి పండుగ సంక్రాంతి. ప్రతి ఏటా జనవరి15 న వచ్చే ఈ పండుగను దేశమంతటా వేడుకగా సంబరంగా సార్వజనీనంగా జరుపుకోవడం దాదాపు 3వేల ఏళ్ళ నుంచి వస్తుంది. సూర్యుడు మకరరాశిలో ప్రవేశించిన తన ఉత్తర దిశ ప్రయాణాన్ని కొనసాగించడం ఈ సంక్రాంతితోనే ప్రారంభం అవుతుంది. ఈ రోజు నుంచి స్వర్గ ద్వారాలు తెరిచి ఉంటాయని పురాణాలలో పేర్కొన్నారు. సూర్యుడు ధనస్సు రాశి నుండి మకరరాశిలోకి ప్రవేశించే శుభసందర్భమే ఈ మకర సంక్రాంతి అంటారు.

తమిళనాడులో ఈ పండడను పొంగల్ అని పిలుస్తారు. పెద్దలను స్మరిస్తూ దానాధర్మాలు చేయడం , ఆరోగ్యసిద్ధికి సూర్యుడిని ఆరాధించడం సంక్రాంతి రోజు క్రమం తప్పకుండా చేసే నులు, నూతన వస్త్రాలు ధరించి పూజలు ,చేయడం పండుగ ఆరాధనలో పాల్గొనడం ప్రజలు విశేషం గా భావిస్తారు. కొత్త పంటలు చేతికొచ్చి రైతులు సంతోషంగా ఈ పండుగను చేసుకుంటారు. కాబట్టి సంక్రాంతి పూర్తి పల్లె పండుగని చెప్తారు. రథల ముగు ్గను ఇంట్లోకి చూపిస్తూ మగువలు వేసే ముగ్గ సంక్రాంతికే హైలెట్‌గా నిలుస్తుంది. గొబ్బెమ్మల మధ్య బంతిపూలు, చిక్కుడు, వంకాయలు, టమాట, దోసకాయ తదితర కూరగాయలు పెట్టి అగరోత్తులతో పూజిస్తారు. గంగిరెద్దుల ఆటలు , హరిదాసు కీర్తనలు, జంగం దేవరల శుభాశీస్సులు పండుగకు నిండుదన్నాన్ని తీసుకొచ్చాయి. సంక్రాంతి రోజు పాలు పొంగించి దానితో మిఠాయి తయారు చేస్తారు. దాదాపు అందరి ఇండ్లలో అరిసెలు,సకినాలు,జంతికలు, సేమ్యా పాయసం మొదలైన వంటకాలు చేసి ఈ పండుగను అస్వాదిస్తారు. ఇది హిందువులకు అత ్యంత పుణ్యప్రదమైన ఉత్తరాయణ పుణ్యకాలం వాతావరణ పరంగా చూస్తే చలికాలం నుంచి వేసవికాలానికి కాలం మార్పు చెందడం ఈ సంక్రాంతి నుంచి మొదలవుతుంది. ఉదయకాలం పెరుగుతూ రాత్రికాలం క్రమంగా తగ్గే కాలం

ఇది. సంక్రాంతి ఆచార సంప్రదాయాలు శాస్త్రీయ విజ్ఞానం, పర్యావరణం వినోదం వేడుకలు సర్వప్రాణహితం. వగైరాలన్ని కలగలిసిన అపూర్వ అద్భుత పర్వదినం. కుటుంబాలు, స్నేహితులు సమాజంలో వర్గాల మధ్య అప్యాయతలు, అనుబంధాలు పెంచడానికి ఈ పండుగ ఎంతగానో దోహదం చేస్తుంది. నగరంలో సంక్రాంతి సంబరాలు అంబరాన్నింటే విధంగా వీధులలో ముగ్గులు వేసి గొబ్బెమ్మలు, రేగిపండ్లు, నవధాన్యాలు, పూలు, పసుపు, కుంకుమను అలంకరిస్తారు. ఆనందోత్స వాలతో సంబరాల సంక్రాంతి జరుపుకుంటారు. జీవన రేఖలను తీర్చిదిద్ది అందమైన రంగులను అద్దే సంక్రాంతి పండుగ మానవవాళి మొత్తానికి శుభతరంగా సంక్రమణలను పంచాలని ఆశిద్దాం. సంక్రాంతి మరుసటి రోజు కనుమ పండుగను నిర్వహిస్తారు.

### రేపు కనుమ పండుగ

సంక్రాంతి మూడు రోజులు పండగలో చివరి రోజు కనుమ , ఇది పూర్తిగా రైతుల పంటగ,



ఎద్దులను శుభ్రంగా కడిగి, కొమ్ములను రకరకాల రంగులతో అలంకరించి నాగలి కట్టి పొలంకు తీసుకవెళతారు. పశువుల మెడలో కొత్త గంటలు కడతారు. పశువులంటే మన సంపదలో భాగం. గోవులను కడిగి శుభ్రం చేయడమే కాదు వాటిని పూజించటం, పులగం తినిపించటం వంటివి చేస్తారు. నాగలి-కొర్రులకు కూడా పూజలు చేస్తారు. కొన్ని ప్రాంతాల్లో పొలాల్లో బలి చల్లే ఆచారం కూడా ఉంది. పంటుల బాగా పండాలనే ఆలోచనలో ఈ పనిచేస్తారు. దీన్నే పొలిచల్లడమంటారు. దానధర్మాలకు పల్లె పెట్టింది పేరు. ఇంటి ముందుకు వచ్చిన వారికి లేదనకుండా ఎంతో కొంత దానం చేసి పంపే ఆనవాయితీ సల్లెల్లో ఇప్పటికీ ఉంది. ఈ సందర్భంగా ఎడ్లపోటీలు, కోడిపందాలు, పొట్టేళ్ళ పోటీలు నిర్వహిస్తారు

# వైభవంగా శ్రీనివాస తిరు కళ్యాణ మహోత్సవం

**పులకించిన భక్తజనం**

**భక్తులకు అన్నప్రసాద వితరణ**



ఖమ్మం కల్చరల్ జనవరి 13 ప్రభాతవార్త: ఖమ్మం శ్రీసాయి గణేష్ నగర్ పరిధిలో వెలసిన స్వయంభు శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో సోమవారం నాడు ఎంతో విశేషంగా గోదా రంగనాథ శ్రీదేవి భూదేవి సహిత శ్రీనివాస తిరు కళ్యాణ మహోత్సవం ఎంతో రంగ రంగ వైభవంగా జరిగింది ఎంతో విశేషంగా భక్తులు అధిక సంఖ్యలో విచ్చేశారు నయననందకరంగా, కనులకు విందుగా సాగిన శ్రీనివాసుడి కళ్యాణాన్ని ఆనందకరంగా భక్తులు వీక్షించారు. తీర్థప్రసాదాలు స్వీకరించి తరించారు అదేవిధంగా దాదాపు500 మందికి అన్న ప్రసాద వితరణ జరిగింది ధర్మకర్తలు తోట సంజీవరెడ్డి, దంపతులు తోట పెద్ద వెంక రెడ్డి దంపతులు స్వామివార్లకు అమ్మవార్లకు పట్టు వస్త్రాలుముత్యాలు,తలంబ్రాలు మధుపర్కాలు అందించారు .భక్త బృందం కూడా కల్యాణోత్స వంలో అత్యద్భుతంగా పాల్గొన్నారు జై శ్రీమన్నారాయణ జై జై శ్రీమన్నారాయణ అంటూ భక్తి పారవశ్యంలో మునిగిపోయారు. కార్యక్రమంలో ఆలయ నిర్మాణ దాతలు తోట సంజీవరెడ్డి రామేశ్వరమ్మ, తోట పెద్ద వెంకటరెడ్డి రుద్రమ్మ, వారి కుమారులు రాజశేఖర్ రెడ్డి అనిత, ,జనార్ధన్ రెడ్డి, స్వరూప, వారి కుటుంబ సభ్యులు, ఆలయ అర్చకులు ఉత్పల కిరణ్ కుమార్ ఆచార్యులు, సుదర్శన్, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ ధర్మకర్తలు తోట పెద్ద వెంకటరెడ్డి, సంజీవరెడ్డి లు మాట్లాడుతూ గత నెల రోజులపాటుగా నిర్విఘ్న నంగా సాగిన తిరుప్పావై, గోదాదేవి మహోత్స వాలను ఎంతో వైభవంగా నిర్వహించామన్నారు, ఈ ఏడాది నిర్వహించిన కళ్యాణ ఉత్స వాల్లో అధిక సంఖ్యలో పాల్గొ నీ భక్తులు తరించారన్నారు.

# రాహుల్ నోట భద్రాద్రి ప్రశస్తి

**కవిత రూపంలో జిల్లా ఖ్యాతి వర్ణన**

**ఏరు ఉత్సవాల్లో ఆకట్టుకున్న ఐఏఎస్ కవితా సంకలనం**



భద్రాచలం ప్రభాతవార్త: సకల యువస్థలపై విజ్ఞానం కలిగిన విజ్ఞానవంతులే ఐఏఎస్ లు అవుతారన్నది అక్షర సత్యం. ఈ ఐఏఎస్ ఉన్నత ఆఫీసరే కాదు... స్వయంగా కవిగా కూడా అనేక కవితలకు ప్రాణం పోశారు.. తెలుగులో ఎంచక్కా కవితలు సంధిస్తూ వీక్షితులను ఆకట్టుకుంటున్నారు. ఆయనే భద్రాచలం ఐటీడీఏ ప్రాజెక్ట్ ఆఫీసర్ బి. రాహుల్. భద్రాచలం ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారిగా బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి ఓవైపు గిరిజన ప్రగతికి పెద్దపీట వేస్తూ, మరోవైపు సంస్క ృతి సాంప్రదాయాలను కాపాడుతూ తనదైన శైలిలో ప్రత్యేక మార్క్ చూపిస్తున్నారు ఈ ఐఏఎస్ అధికారి. గిరి బిడ్డల తెలుగు ప్రజ్ఞకు పదును పెడుతుండటంతో పాటు, గిరిజన ఆచార సంప్రదాయాలు ఉట్టిపడేలా గిరిజన మ్యూజియమును అంద చందంగా తీర్చిదిద్దటంలో కీలక భూమిక పోషించారు. అంతేకాదు ఇటీవల భద్రాచలంలో జరిగిన ముక్కోటి ఏరు ఉత్స వాల సమయంలో ఖభద్రాద్రి ప్రశస్తిఖ కవిత రూపంలో వివరించిన తీరు విశేషంగా ఆకట్టుకుంది. ఈ కవితలో జిల్లాకు సంబంధించిన అనేక ముఖ్యమైన చారిత్రక ప్రదేశాల గురించి గొప్పగా పేర్కొనడం జరిగింది. జిల్లాకు వాటితో ఉన్న అనుబంధం గురించి అద్భుత వర్ణన చేయడం జరిగింది. తన తల్లిదండ్రులు స్వయంగా టీచర్లు కావటం, తన సహచరి కూడా బోధనావృత్తిలో ఉండటం, స్వయంగా పిఓ రాహుల్ కు కూడా తెలుగుపై ప్రత్యేక పట్టు ఉండటం గమనార్హం. భద్రాచలం ఐటిడిఏ పిఓ గా బాధ్యతలు స్వీకరించిన రాహుల్... అన్ని రంగాల్లో తనదైన శైలిలో ముద్ర వేస్తూ... గిరి ప్రగతికి పాటుపడుతున్నారు... ఇటీవల ఐటీడీఏ పీవో రచించిన ..భద్రాద్రి ప్రశస్తి..కవి త నల్ల బంగారం సిరులు పురుడు పోసిన గడ్డలో (సింగరేణి బొగ్గు గనులు) మాగాణపు మాణిక్యాల నిధుల కొనలో (సారవంతమైన పొలాలు) అడవి తల్లి హరిణి కూనల బుడిబుడి అడుగులలో (జింక పిల్లలు) కిన్నెరసాని ఏటి దీపుల ఆహ్లాద పడవ ప్రయాణాలలో కనకగిరుల ప్రకృతి రమణీయతలు కాంచు కాలినడకల మార్గాలలో పర్ణశాల యందు పరిడవిల్లు తున్న పారవశ్యపు పవిత్ర కుటీరలలో అరుదైన అటవీ ఉత్పత్తులు అడుగడుగునా అందేటి అంగళ్ళతో (ఇప్ప, కరక్కాయ, అడవి తేనె) భారజాల లోహ కాగితపు పరిశ్రమల వెలుగు జిలుగులతో (జెన్కో, ఐ టి సి, నవభారత్) మట్టి గోడల వెదురు గుంజల తాటాకు తడికల నివాసాలతో అత్యంత వినయం ఆభరణంగా, అసమాన ధైర్యమే ఆయుదంగా గల మా ఆదివాసీల అడ్డయైభద్రాద్రి కొత్తగూడెం జిల్లా గోదారి ఏటి ఒడ్డున తేప్పోత్స వ ఏరు పండుగకు స్వాగతం, ఓ సీతారామ, నీ దశదిన దశావతార సాక్షాత్కారాలు, మా భక్తకోటికి వరమాలికలై నీ చెంత పుణ్య స్నానాలే, నానా పాపాలకు విముక్తి మార్గములై నీ సన్నిధిలో నిలవడమే, మా జన్మజన్మల పుణ్యఫలములై నీ యెడల విశ్వాసమే, కష్టాల కడలిలో మాకు దారి చూపే దిక్సూచియై విధుల వెంట నీ వేగిరమైన నడక, మా ఇంటి ముంగిట మాకో ధన్యమైన వేడుక త్రయంబక తనూజ ప్రవాహపు పదనిసలే, సహస్రనామ స్తోత్రములుగా నీ హంస వాహన విహరింపే, మాకు ముల్లోక ప్రదర్శన భాగ్యంగా నీ ఉత్తర ద్వార దర్శన మహాభాగ్యమే, మాకు దేవదేవతల ఆశీర్వచనంగా ఓ దశరథ పుత్ర కోశలేంద్ర జానకి వల్లభ, పురుషోత్తమ, రఘునందన, రాఘవ, రామచంద్ర ప్రభూ, నీ అంగరంగ వైభవమైన ముక్కోటి అధ్యయనోత్స వ శుభ ఘడియల వేళ, ఈ ఆబాల గోపాలాన్ని అనుగ్రహించవయ్యా !!!

బి. రాహుల్ ఐఏఎస్
ప్రాజెక్ట్ అధికారి
ఐటీడీఏ భద్రాచలం

